నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

1

వరంగల్-ములుగు

మంగళవారం అక్టోబర్ 1, 2024

సామాజిక వేత్త 'చిట్యాల'కు డాక్టరేట్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

జనగామ జిల్లా చిల్పూర్ మండలం వంగాలపల్లికి చెందిన సామాజిక వేత్త చిట్యాల దయాకర్‌కు స్ఫూర్తి సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏషియన్ ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ఈ నెల 29న హైద్రాబాద్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటో రియంలో జరిగిన ఒక కార్య క్రమంలో దయాకర్‌కు డాక్టరేట్‌ను అందచేశారు. ఈ డాక్టరేట్‌ను స్ఫూర్తి సోషల్ సర్వీస్ సొసైటీ ముఖ్య సలహదారుడు గూడూరు చెన్నా



రెడ్డి, ఆకుల రమేష్, కన్నడ సినీ నటుడు పర్వీన్ నాగస్వామి చేతుల మీదుగా అందుకున్నారు. 1988 నుండి 1994 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దయాకర్ యువజన సంఘాలు, రైతు సంఘాలు, మహిళా సంఘాల ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు. వీరి ద్వారా గ్రామీణాభివృద్ధికి కృషి చేశారు. 1995 నుండి ఉమ్మడి వరంగల్ జిల్లాతోపాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలలో మహిళా సాధికారత కోసం పనిచేశారు. మహిళలు ఆర్థిక స్వావలంబన నిమిత్తం పొదుపు సంఘాలను ఏర్పాటు చేయడం, కుటుంబ నియంత్రణ, దీపం పథకం, ఎయిడ్స్, పల్స్ పోలియో, శ్రమదానాలు, వాటర్‌షెడ్ కార్యాక్రమాలతో పాటు వ్యవసాయాభివృద్ధి, ఎస్సీ, ఎస్టీ కమ్యూనిటీల అభివృద్ధికి విశేష కృషి చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సాంఘిక సేవా సంస్థ జిల్లా కోఆర్డినేటర్‌గా, రాష్ట్ర కోఆర్డినేటర్‌గా సేవలందించారు. వీరి సేవలకుగాను స్ఫూర్తి సోషల్ సర్వీస్ సొసైటీ చిట్యాల దయాకర్‌కు డాక్టరేట్‌ను ప్రధానం చేసి ఘనంగా సన్మానించింది.

ఆహార కల్తీని నివారించాలి

డాక్టర్ పల్లెపాడు దామోదర్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఆహార పదార్థాలలో కల్తీని నివారించడానికి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కన్స్యూమర్ వెల్ఫేర్ కౌన్సిల్ (ఎఐసిడబ్ల్యుసి) జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు, కన్స్యూమర్ కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) జాతీయ సీనియర్ కార్యదర్శి డాక్టర్ పల్లెపాడు దామోదర్ కోరారు. సోమవారం హన్మకొండలోని రాంనగర్‌లోని జిల్లా వినియోగ దారుల కార్యాల యంలో ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన మాట్లాడారు. ఆహార పదార్థాలలో కల్తీలు చేయడం రోజురోజుకు పెరిగిపోతుందన్నారు. ప్రభుత్వ అనుమతులు లేని వస్తువులు అమ్మడానికి



ప్రయత్నం చేస్తున్నారన్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించ కుండా, ఉత్పత్తి తేదీ, ఉత్పత్తిదారుల సమాచారం కూడా లేకుండా ఆహార పదార్థాల కొరకు ఉపయోగించే ముడి సరుకులను అమ్ముతున్నారని, వాటి ద్వారా వినియోగదారులకు ఆరోగ్య సమస్యలు వస్తున్నాయన్నారు. ఈ ఆహార పదార్థాలు తినడం వలన వినియోగదారులకు వచ్చే చిన్న చిన్న రోగాలు కూడా గుర్తించడం డాక్టర్లకు కష్టమవుతుందని, పరీక్షలు, స్కానింగ్‌లు చేస్తే తప్పా వ్యాధులు నిర్ధారణ చేసే పరిస్థితి లేదన్నారు. భారత ప్రభుత్వం విడుదల చేసిన నివేదిక ప్రకారం ఆహార భద్రత ప్రమాణాల పర్యవేక్షణలో తెలంగాణ రాష్ట్రం 29 రాష్ట్రాలలో 23వ స్థానంలో వుండడం బాధాకరమన్నారు.తెలంగాణ ప్రభుత్వం వెంటనే ఆహార భద్రతా ప్రమాణాల విషయంలో సరైన చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర, జిల్లాస్థాయి సలహా కమిటీలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆహార పదార్థాల శాంపిల్స్ తరుచుగా సేకరించి కల్తీ చేసిన వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయిలో ధరల నియంత్రణకు కమిటీలను వెంటనే ఏర్పాటు చేయాలన్నారు.

సీనియర్ సిటీజన్ల అనుభావాలు..

సమాజానికి ఉపయోగం

నవతెలంగాణ-నర్సంపేట

సీనియర్ సిటీజన్ల అనుభావాలు సమాజానికి ఎంతగానో ఉపయోగపడుతాయని సీఐ డీ.రాంమూర్తి అన్నారు. సోమవారం సీనియర్ సిటిజన్ అసోసియేషన్, తెలంగాణ విశ్రాంత ఉద్యోగుల సంఘం సంయుక్తంగా నిర్వహించించిన అంతర్జాతీయ వయో వృద్దుల వారోత్సవం అధ్యక్షులు నల్లా మనో హర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వ హించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వయో వృద్దులు తమ అనుభ వాలను ఈ సమాజానికి పంచి పెట్టాలన్నారు. భవిష్యత్ తరాలకు మార్గదర్శ కులుగా నిల్వాల న్నారు.



వృద్యాప్యంలో కొందరు కుటుంబ సభ్యుల నుంచి సహాయ నిరాకరణ ఎదురైతూ ఇబ్బందులు ఎదు ర్కొంటున్న దయనీమైన పరిస్థితులు చోటుచేసుకోవడం బాధకరమన్నారు. వయో వృద్దులు వేధింపులకు గురికాకుండా సమస్యను పరిష్కారించడానికి సాయం అందజేస్తామన్నారు. ముందుగా వయో వృద్దులు తమ ఆస్తులు అనుభవించి తదనంతరం సంతతికి అప్పగించాలని సూచించారు. ఒంటరిగా ఇబ్బందులు ఎదుర్కోవొద్దని చట్ట పరిధిలో పోలీసులు శాఖ తగిన సాయం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ సీనియర్‌లు గోక చంద్రయ్య, నాడెం సారయ్య, కీసరీ నారాయణ రెడ్డి, మాదాసి కట్టయ్య బోయినపెల్లి అండాలమ్మ, అమినాభి, లకు సన్మానం చేశారు. సంఘం గౌరవ అధ్యక్షులు ఎర్ర జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజున శాలువతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ దిలీప్, సీనియర్, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కోడెం ఈశ్వరమూర్తి, గండి లింగయ్య, కే.భద్రయ్య, ఎం.ఐలుమల్లు, మోహన్‌రావు, గోదాదేవి, శీలం సత్యనారాయణ, కే.వీరస్వామి, భూపాల్‌రెడ్డి, సుధాకర్, సమ్మారావు సాంబయ్య సరోజన, సక్కు బాయ్, సత్తయ్య పాల్గొన్నారు.

నల్లబెల్లిలో నలుగురికి డీఎస్సీలో ర్యాంకు

పోటీతత్వంతో ర్యాంకు సాధించిన భార్యాభర్తలు

నవతెలంగాణ-నల్లబెల్లి

భార్య భర్తలకి డీఎస్సీ 2024లో మంచి ర్యాంకు సాధించడంతో కుటుంబంలో సంతోష వాతావరణ నెలకొంది. మండల కేంద్రంలోని కొండే వినయ్-నాగలక్ష్మి భార్యాభరలు ఒకరి కంటే ఒకరు పోటీ తత్వంతో చదివి జిల్లా ఏడో ర్యాంకు కొండే వినయ్, జిల్లా 54వ ర్యాంకు నాగలక్ష్మి సాధించారు. మండల కేంద్రంలోని మూటికే రాజు-రజిత దంపతుల



కుమార్తె మూటికే ప్రవళిక జిల్లా రెండో ర్యాంకు సాధించడంతో కుటుంబంలో సంతోషాలు చిగురించాయి. మండల కేంద్రానికి చెందిన రాయరాకుల రాజేష్ 14వ ర్యాంకు సాధించాడు. నల్లబెల్లి మండల కేంద్రంలో నలుగురికి మంచి ర్యాంకు రావడంతో వారికి ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు.

చర్చి నిర్మాణానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-కాశిబుగ్గ

లేబర్ కాలనీలోని అతి పురాతనమైన బాప్టిస్ట్ చర్చిని ఇటీవల నూతనంగా నిర్మించగా సోమవారం నుండి చర్చి ప్రారంభ ఉత్సవాలు మొదల య్యాయి. చర్చి ప్రారంభ ఉత్స వాలకు మంత్రి కొండా సురేఖ-కొండా మురళీధర్ రావు ఆదేశాల మేరకు సోమ వారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల నవీన్‌రాజ్, మహ్మద్ అయుబ్ హాజరయ్యారు. చర్చి పాస్టర్లు బాబ్జి, సాల్మన్, కమిటీ సభ్యుల కోరిక మేరకు కొండా



దంపతులు పంపించిన రూ.5లక్షల నగదును నవీన్‌రాజ్, అయుబ్‌లు చర్చికమిటీ ప్రతినిధులకు అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 1893లో నిర్మించిన అతి పురాతనమైన చర్చి స్థానంలో గతంలో మంత్రి కొండ సురేఖ తూర్పు ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో రూ. కోటి రూపాయలు మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పుడు మంత్రి హెూదాలో మరోసారి ప్రారంభోత్సవానికి వస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో తూర్పు కార్పొరేటర్లు కవిత, బాబు, పుర్కన్, కుమార్, సురేష్, అనిల్, సువర్ణ, పద్మ, చందన పాల్గొన్నారు.

తాగునీటి సరఫరా నిలిపివేత

నవతెలంగాణ-పర్వతగిరి

పర్వతగిరి మండల కేంద్రంలో నేడు మిషన్ భగీరథ తాగునీటి సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఎంపీడీఓ శంకర్‌నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. జఫర్‌గడ్ వద్ద ప్రధాన పైప్‌లైన్ మరమ్మతుల పనులలో భాగంగా మిషన్ భగీరథ మంచి నీటి సరఫరా నిలిపివేస్తున్నారు. నీటి సరఫరా పునరుద్ధరణ మళ్లీ బుధవారం నుంచి సరఫరా జరుగుతుందని, అందరూ సహకరించాలని ఎంపీడీఓ తెలిపారు.

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలి

- ఎమ్మెల్యే నాగరాజుకు ఎన్టీఆర్‌నగర్ కమిటీ విజ్ఞప్తి

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్‌లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు ఎన్టీఆర్ నగర్ కాంగ్రెస్ కమిటీ తరపున విజ్ఞప్తి చేసారు. ఈమేరకు సోమవారం ఎన్టీఆర్ నగర్ కాంగ్రెస్ కమిటీ గ్రామ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నాగరాజును కలిసి వినతిపత్రం



సమర్పించారు. ఎన్టీఆర్ నగర్ లోని సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు అదేవిధంగా స్మశాన వాటిక, కమిటీ హాల్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే నాగరాజును కోరగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు శాఖ అధ్యక్షుడు రాజేందర్ తెలిపారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ నగర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పిట్ట నగేష్ ఉపాధ్యక్షుడు ఆర్మూర్ కుమార్, నాయకులు ఓర్సు అంజయ్య, కొమ్ము వినయ్, మహిళా అధ్యక్షురాలు ఎస్.కె శైజాది యూత్ అధ్యక్షుడు కస్తూరి భరత్, శోభ, కాసర్ల రఘు, యాంసాని సందీప్, ఆవుల అజయ్, వెంకట్రాజం, రమ్య, ప్రమీల, సరోజన, రజిత, తదితరులు పాల్గొన్నారు.

సిబ్బంది కొరత.. తాగునీటికి వెతలు..!

నవతెలంగాణ-వరంగల్

గ్రేటర్ వరంగల్ పరిధి ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించాలని ప్రభుత్వం ప్రత్యేక దష్టి సారిస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో సిబ్బంది కొరత ఉంది. గ్రేటర్ పరిధిలో మొత్తం వాటర్ ట్యాంకులు 125ఉండగా అందులో విలీన గ్రామాలలో సుమారు 46వాటర్ ట్యాంకులు ఉన్నాయి. హనుమకొండలో సుమారు 40వాటర్ ట్యాంకులు, వరంగల్‌లో 39వాటర్ ట్యాంకులు ఉన్నాయి. ఒక్కొక్క లైన్మెన్‌కు రెండు వాటర్ ట్యాంకులను కేటాయించారు. ఒక వాటర్ లైన్మెన్ రాత్రంతా ట్యాంకుల్లో నీరు నింపి తెల్లవారుజామున సుమారు 5గంటల నుండి ఇంటింటికి నీటి సరఫరా అందిస్తూ ఏదైనా ఒక ఇంటిలో నీటి సరఫరా అందకపోతే క్షేత్రస్థాయిలో వెళ్లి చూసి వారికి తాగునీరు అందేలా చూస్తున్నారు.

ఇది ఇలా ఉంటే వర్షాకాలంలో ఉరుములు మెరుపుల, ఈదురు గాలులు వీస్తున్నప్పుడు విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు ఏర్పడితే రాత్రంతా వాటర్ ట్యాంకులలో నీరు నింపడం కష్టంగా మారుతుందని



వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రేటర్ పరిధిలో ఏర్పడిన లీకేజీ లను అరికట్టడంలో తీవ్రమైన జాప్యం ఏర్పడ్డుతుండడం వల్ల సరిపడినంత నీటి సరఫరా ప్రజలకు అధించడంలో అంతరాయం ఏర్పాడుతు న్నదనే చర్చ సాగుతుంది. కొన్ని ఏండ్ల నుంచి వాటర్ లైనమెన్‌లను రిక్రూట్‌మెంట్‌కు నోచుకోక పోవడం వల్ల ఉన్న వాళ్లతోనే సరిపెట్టడం పరిపాటిగా మిగిలింది. వాటర్ ట్యాంకుల్లో విద్యుత్ మోటర్లు పాత పడటంతో పలుమార్లు మరమత్తులకు గురియవతున్నాయి. అదనంగా విద్యుత్ మోటర్ ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. ఒకటే విద్యుత్ మోటర్ ఉండడంతో కరాబ్ అయితే దాన్ని రిపేర్ చేయడం ఆలస్యం అవుతుంది.అందువల్ల తాగు నీరు సరఫరా చేయడంలో కొంత మేరకు అంతరాయం కలుగుతున్నది. కనీసం అదనంగా మరొక విద్యుత్ మోటర్ ఏర్పాటు చెయ్యలేని దుస్థితి నెలకొని ఉంది.ఇలా అయితే రానున్న చలికా లంలో ,వేసవికాలములోనే ఎక్కువ నీళ్ల అవసరం పడుతాయి.ఇదే తంతు కొనసాగితే అన్ని ఇండ్లకు తాగు నీరు సరఫరా చేయడం కొంత ఇబ్బందులు ఏర్పడక తప్పదు అనుకున్నవారు లేకపోలేదు.

వాటర్ ట్యాంక్ ఫిల్ చేసేవారు లేక పోవడంతో సరైన సమయానికి వాటర్ సరఫరా చెయ్యడం లైన్‌మెన్‌లా పైన పని భారం పడుతుందని గుస గుసలు వినవసున్నాయి. ఇప్పటికైనా కొత్తగా తీసు కుంటున్న 252మందిలో కొంత మందిని వాటర్ విభాగంలోకి తీసుకోవాలని పలువురు చర్చించు కుంటున్నారు. మేయర్, కమిషనర్ ప్రత్యేక సమావేశంలో చర్చిస్తారో లేదో వేచి చూడాల్సిందే..!

మహిళలంటే గౌరవం..పెద్దన్నలా సేవ చేస్తా

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

నవతెలంగాణ-సంగెం

మహిళలంటే తనకు అపార గౌరవమని, నా అక్కా చెల్లెళ్లకు పెద్దన్నలా సేవ చేస్తానని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం మహిళా ప్రగతి భవనంలో నిర్వహించిన శాంతి మండల సమాఖ్య 18వ వార్షిక మహాసభలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు ఎల్లవేళలా అండగా ఉండి వారి అభివద్ధి కోసం కషి చేస్తానని తెలిపారు.1994కి పూర్వం మహిళలు వంటింటికే పరిమితమై బయటకు రావాలంటే భయపడే వారని, డ్వాక్రా సంఘాలు ఏర్పడ్డ తర్వాత నేడు కుటుంబ ఆర్థిక పరిస్థితితో పాటు దేశ ఆర్థిక పరిస్థితిని మార్చేస్థాయికి ఎదిగారని అన్నారు. మహిళలు ఆర్థికంగా బలపేతం కావడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తుందని, మహిళల ఆర్థిక అభివద్ధికి ప్రభుత్వం కషి చేస్తుందన్నారు. వార్షిక ప్రణాళిక ఆమోదంలో భాగంగా సంస్థ గత నిర్మాణం, బ్యాంకు లింకేజీ, శ్రీనిధి, మహిళా శక్తి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ



బాధ్యతలు నిర్వహిస్తున్నారన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య గౌరవాధ్యక్షురాలు కర్నే కళ్యాణి, కార్యదర్శి రాజమణి, తహసిల్దార్ రాజకుమార్, ఎంపీడీఓ రవీందర్, ఆంధ్రా బ్యాంక్ మేనేజర్ అనిల్‌కుమార్, ఏపీఎం కిషన్, మాజీ ఎంపీపీ కందగట్ల కళావతి, సీసీలు సురేష్, కుమారస్వామి, రాజయ్య, ఏలియా, కష్ణమూర్తి, సిబ్బంది సుజాత, కష్ణవేణి, మంజుల, వీఓఏలు, తదితర మహిళలు పాల్గొన్నారు.

30 రోజుల్లో తాగునీరు అందించాలని ఆగ్రహం

గ్రామాలలో ఇప్పటికీ తాగునీటి సరవరా పూర్తిస్థాయిలో జరగడంలేదని ఎన్నిసార్లు చెప్పినా అధికారులు అశ్రద్ధతో ఉన్నారని అధికారులపై ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల రోజులు గడువు ఇస్తున్నా ఈ లోపల గ్రామాలలో తాగునీటి సరఫరా పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని, లేకుంటే అధికారులు మండలాన్ని వదిలి పెట్టి వెళ్లాల్సిందేనని హెచ్చరించారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామీణ మంచినీటి సరఫరా సహాయకుల శిక్షణ కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. తాగునీటి సరఫరా సహాయకులు అవగాహనతో ప్రజలకు సేవలందించాలని కోరారు. పైపులైన్‌ల నిర్వహణ, వాటర్ నీటి నాణ్యత పరీక్షలు, క్లోరినేషన్ ప్రక్రియపై నాలుగు రోజుల శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ వేదవతి, ఎంపీడీవో రవీందర్, తహసిల్దార్ రాజకుమార్, మిషన్ భగీరథ డి ఈ శ్రీనివాస్, ఏ ఈ, పలు శాఖల అధికారులు, వివిధ గ్రామాల నీటి సరఫరా సహాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మనిషి జీవితంలో విద్యతోనే వెలుగు

-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నవతెలంగాణ-ఖానాపురం

విద్యార్థులు కష్టపడి విద్యను అభ్యసించడం ద్వారా వారి జీవితంలో విద్య వెలుగునిస్తుందని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఈ సంద ర్భంగా వారు గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ సుబ్బా రావు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లా డుతూ.. విద్యార్థులు విద్యను అనేది జీవితంలో ఉన్నత గమ్యాలకు చేరవేసే గొప్ప మార్గ మని అన్నారు. పట్టుదలతో విద్యను అవలంభించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. విద్యా ర్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు అండగా నిలవా లన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా విద్యాభివృద్ధికి కషి చేస్తానని తెలిపారు. పాఠశాల బలోపేతనానికి అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమాన్ని



ప్రారంభించి అన్ని సౌకర్యాలతో కూడిన పాఠశాలలను విద్యార్థులకు అందించామని అన్నారు. జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో ల్యాబరేటరీ కోసం ప్రత్యేక గదిని ఏర్పాటు చేసి అవసరమైన పరికరాలు అందిస్తానని ఈ సందర్భంగా తెలిపారు. కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పోటీపడి పదో తరగతి పరీక్షల్లో గొప్ప ఫలితాలు రావాలనే గొప్ప ఉద్దేశంతో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన సుబ్బారావును ఎమ్మెల్యేతో పాటు ప్రభుత్వ పాఠశాలల యాజమాన్యం అభినందించారు.

పాఠశాలకు ప్రహరీ నిర్మించాలని మ్మెల్యేకు వినతి

మండలంలోని మంగళ వారిపేట గ్రామంలో 20ఏండ్ల క్రితం నిర్మించిన ప్రభుత్వ పాఠశాలకు ప్రహరీ గోడ లేక విద్యార్థులు, పాఠశాల యాజమాన్యం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నామని, నిధులు మంజూరు చేసి పాఠశాలకు ప్రహరి గోడ నిర్మించాలని పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి వినతిపత్రం అందించారు. పాఠశాలకు ప్రహరీ గోడ లేకపోవడంతో రాత్రివేళలో గుర్తు తెలియని వ్యక్తులు పాఠశాలలోకి ప్రవేశించి చట్ట విరుద్ధ కార్యక లాపాలకు పాల్పడుతున్నారని లేఖలో పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెంట నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీను, వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, బత్తిని రాజేందర్, మాజీ జెడ్పీటీసీ జగన్‌రెడ్డి, నాయకులు వెంకటప్రసాద్ పాల్గొన్నారు.

ఆదివాసీల సమస్యలు పరిష్కరించాలి

భారీ ర్యాలీ, ఐటీడీఏ ముందు ధర్నా

సమస్యలపై మంత్రి సీతక్క స్పందించాలి

నవతెలంగాణ- ఏటూరు నాగారం (ఐటీడీఏ)

ఐటిడిఏ పరిధిలోని ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలంటూ తుడుం దెబ్బ ఆధ్వర్యంలో సోమవారం భారీ ర్యాలీ నిర్వహించి జాతీయ రహదారిపై రాస్తారోకో చేపట్టారు .అనంతరం ఐటీడీఏ ఆవరణలో సుమారు గంట పాటు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న తుడుందేబ్బ రాష్ట్ర అధ్యక్షులు మైపతి అరుణ్‌కుమార్, ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి మాట్లాడుతూ ఆదివాసీల పట్ల గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన విధానాలే ప్రస్తుతం కాంగ్రెస్ అవలంభిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. జీవో 317 ద్వారా జనరల్



రూల్ ఆఫ్ రిజర్వేషన్ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాటు చేయటంతో ఉద్యోగాలలో అన్యాయం జరుగుతుందన్నారు, 5వ షెడ్యూల్ అమలులో ఉన్న ఏజెన్సీ సర్టిఫికెట్ ఇచే దిక్కు లేదు అన్నారు. ట్రాన్స్‌ఫర్ లు ఐటీడీఏ లో జరగాలి కానీ జనరల్‌గా చేయటంతో ఆదివాసుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి సీతక్క ఇప్పటికైనా స్పందించి సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఐటీడీఏ పీవోకు అందించారు . ఈ ధర్నా కార్యక్రమంలో ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోర్నీ బెల్లి గణేష్, తుడుందెబ్బ రాష్ట్ర పోలిట్ బ్యూరో లో చైర్మెన్ పొడెం బాబు, ఉపాధ్యక్షులు పులిసే బాలకృష్ణ, జిల్లా అధ్యక్షులు కొరగట్ల లక్ష్మన్‌రావు, ఉపాధ్యక్షులు పోడెం నాగేస్, పాయం కోటేశ్వరరావు డివిజన్ అధ్యక్షులు పోడెం, శోభన్, విద్యార్థి రాష్ట్ర నేత కబ్బక లక్ష్మన్, అలం.నగేష్, తాడ్వాయి మండల అధ్యక్షులు మొకాళ్ల వెంకటేష్, ఏటూరు నాగారం మండల అధ్యక్షులు వంక నరేష్, ఎట్టి సారయ్య, సుధాకర్ తొలెం, అర్జున్ తది తరులు పాల్గొన్నారు. సిఐ శ్రీనివాస్ ఎస్ఐ తాజుద్దీన్లు బందోబస్తు ఏర్పాటు చేశారు.

కోళ్ల పరిశ్రమను మూసేయాలని కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-రాయపర్తి

శుద్ధమైన నీటిని కాలకూట విషంల మారుస్తూ స్వచ్ఛమైన వాతావరణాన్ని కలుషితం చేస్తూ ప్రజల ఆరోగ్యాలను హరిస్తున్న శ్రీ సత్యనారాయణ స్వామి పౌల్ట్రీ హచరీస్ ను మూసివేయాలని రాయపర్తి గ్రామ పరిరక్షణ కమిటీ సభ్యులు, గ్రామస్తులు సోమవారం వరంగల్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో కలెక్టర్ డాక్టర్ సత్యశారదకు వినతిపత్రం అందజేశారు. కోళ్ల పరిశ్రమ వల్ల జరిగే అనార్థాలను పూర్తిస్థాయిలో కమిటీ సభ్యులు వివరించగా సంబంధిత శాఖ అధికారులు స్థానిక



ప్రజల సమక్షంలో క్షేత్రస్థాయిలో విచరణ చేపడుతుందని కలెక్టర్ తెలిపారు. అనంతరం గ్రామ పరిరక్షణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. మంచినీళ్ల చెరువును కాపాడుకోవడం తమ నైతిక హక్కు అన్నారు. కాలుష్యపు కోరలో చిక్కుకున్న గ్రామాన్ని సస్యశ్యామలం చేసుకోవడానికి గ్రామస్తులం కంకణ బద్దులమై ఉన్నట్లు తెలిపారు. సమస్య తీరేవరకు పోరాటాన్ని విరమించేది లేదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రావుల భాస్కర్ రావు, మచ్చ నీల్లయ్య, పాల్వంచ కోటేశ్వర్, ఐత రాంచందర్, ముద్రబోయిన సుధాకర్, సంగెం రాకేష్ పవర్, బందారి అశోక్, కోతి కళ్యాణ్, ఉబ్బని సింహాద్రి, పిరని ప్రవీణ్, ఐత రాజు, వెంకట్, శేషి, సందీప్, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతో పిల్లల ఎదుగుదల

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్

సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఖిలా వరంగల్‌లోని ముదిరాజ్ భవనంలో పోషణ మాసం ముగింపు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో పాటు అదన కలెక్టర్ సంధ్యారాణి పాల్గొని పిల్లలకు అన్న ప్రాసన అక్షరా భ్యాసం చేయించారు. ఈ కార్య క్రమం సెప్టెంబర్ 1నుంచి 30వరకు నెల రోజుల పాటు నిర్వ



హించారు. ఈ కార్యక్రమం జిల్లా సంక్షేమ శాఖ అధికారి హైమవతి ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తల్లులు పిల్లలందరికీ సరైన పోషకాహారం అందించాలని, వారికి మంచి ఎదుగుదలను అందించాలని, మూడేండ్ల పిల్లలను అంగన్వాడి సెంటర్లకు ప్రీస్కూల్ ఎడ్యుకేషన్ కోసం పంపించాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరే టర్లు బైర బోయిన ఉమా దామోదర్ , గుండు చందన పూర్ణచందర్ , పోశాల పద్మ స్వామి , పళ్లెం పద్మా రవి, ఐసిడిఎస్ ప్రాజెక్టు వరంగల్ సిడిపిఓ పి విద్య వర్ధన్నపేట సిడిపిఓఎ.డేబోరా, ఖిలా వరంగల్ సెక్టార్ సూపర్వైజర్ కళ్యాణి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నాగరాజుపై ఆరోపణలు తగవు

నవతెలంగాణ కాశిబుగ్గ

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఇటీవల ఓ ఉద్యోగుల సంఘం సభలో ఒక కులాన్ని కించపరిచినట్లు చేస్తున్న అసత్య ఆరోపణలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జన్ను అరుణాకర్ హెచ్చ రించారు. సోమవారం వరంగల్ మండలం పైడిపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో



కరు ణాకర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే నాగరాజు కులమతాలకు అతీతంగా ఉంటారని అన్నారు. మాదిగ సామాజిక వర్గాన్ని రాజకీయంగా ప్రోత్సహించడంలో ఎమ్మెల్యే నాగరాజు ఎప్పుడు ముందుంటారని అన్నారు. కొంతమంది పని కట్టుకొని ఎమ్మెల్యేను రాజీనామా చేయాలని కోరడం వారి అజ్ఞానానికి నిదర్శనం అన్నారు. పోలీసు శాఖలో ఎస్సైగా తన ప్రస్తానాన్ని ప్రారంభించిన నాగరాజు తన వ్యక్తిత్వంతో, పని విధానంతో కమిషనర్ స్థాయికి ఎదిగిన విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. మరోసారి ఎమ్మెల్యే నాగరాజుపై ఆరోపణలు చేస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జన్ను అనిల్, రవీందర్, ప్రభాకర్, భాస్కర్, మాణిక్యం, ప్రసాద్, వర ప్రసాద్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

భూ ఆక్రమణ ఆరోపణలపై విచారణ

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండల కేంద్రంలోని హనుమాన్ బజార్లోని ట్రాన్స్ఫార్మర్ వద్ద ప్రభుత్వ భూమి ఆక్రమణ చేశారని ఫిర్యాదు, ఆరోపణలపై సోమవారం తాసిల్దార్ రాజకుమార్ ఎంపీ డీవో దయాకర్‌లు విచా రణ చేశారు. సిఐ చంద్ర మోహన్, ఎస్ఐ మ హేందర్‌తో పాటు రెవెన్యూ ఇన్స్పెక్టర్ నరేందర్, గ్రామ పంచా యతీ కార్యదర్శి సదా నందం రికా ర్డులను సమ



ర్పించాల్సిందే అధికారులు సూచించారు. సంఘటన స్థలంలో విచారణ చేస్తున్న ఆర్ఐ, కార్యదర్శితో నెక్కొండ పట్టణ యాదవ సంఘం ప్రతినిధులు కొమ్ము రమేష్‌యాదవ్, దేవనబోయిన వీరభద్రయ్య, రాపాక లచ్చులు మాట్లాడుతూ యాదవ సంఘంపై పలువురు ఆరోపిస్తున్నట్లు ఎలాంటి భూ ఆక్రమాలు చేయలేదని, రికార్డుల ప్రకారం కొనుగోలు చేసిన భూమి మాత్రమే రిజిస్ట్రేషన్ చేసుకున్నామని అధికారులకు చెప్పారు. ఎలాంటి ఆక్రమణలు చేపట్టలేదని రికార్డుల ప్రకారం ప్రభుత్వ భూమి అని చెబుతున్న భూమి బండారి వంశయులకు చెందిన భూమి అని, రికార్డుల్లో నేటికీ వారిపైనే ఉందని రెవెన్యూ, గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించాలని కోరారు. కుల సంఘం పైన తప్పుడు ఆరోపణలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, తప్పుడు ఆరోపణలు చేసిన వ్యక్తులపై పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. రెవెన్యూ, గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించి తుది నిర్ణయం తీసుకోనున్నట్లు అధికారులు చెప్పారు. బండారి ఐలయ్య, బండారి రాజేష్, లెంకలపలి కుమార్, బొమ్మర బోయిన ముత్తయ్య, రాపాక విజేందర్, కుమార్ తోకల, వినోద్ తదితరులున్నారు.

పిల్లలకు పోషకాహారం అందించాలి

చుంచుపల్లి పీహెచ్‌సీ డాక్టర్ యమున

నవతెలంగాణ-మంగపేట

పిల్లలకు పోషకాహారం అందించి వారి ఆరోగ్యకరమైన పెరుగుదలకు తల్లిదండ్రులు పాటుపడాలని మండలంలోని చుంచుపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు యమున అన్నారు. సోమవారం మండలంలోని మల్లూరు అంగ న్వాడి కేంద్రంలో పిల్లల్లో పోష కాహార లోపం సమస్యలపై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా



యమున అగన్‌వాడీలోని పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పోషకాహార లోపం వల్ల పిల్లలు బరువు తక్కువగా ఉండడం, ఎత్తు ఎదగకపోవడంతో పాటు ఇతర అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. తల్లిదండ్రులు ఎదిగే వయసులో పిల్లలకు తగిన పోషకాహారం అందించాలని సూచించారు. అంగన్‌వాడీకి వచ్చే పిల్లలకు సకాలంలో ఆహారాన్ని అందించాలని, వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎచ్ఎస్ శైలజ, ఏఎన్ఎం సీతమ్మ, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ఎంఈఓను కలిసిన ట్రస్మా నాయకులు

నవతెలంగాణ-సంగెం

ఇటీవల బదిలీపై వచ్చిన మండల విద్యాధికారి గుగులోతు రామును ట్రస్మా నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు రెండు కండ్ల లాంటివని, వీటిని కాపాడుకునే బాధ్యత తమకు ఉందన్నారు. విద్యా వ్యవస్థలో వస్తున్న అధునాతన మా ర్పులకు అనుగుణంగా పాఠశాలను



మార్చుకొని మనుగడను చాటుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాలను అనుసరించాలని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాన్ని కోరారు. అనంతరం మండల విద్యాధికారిని ట్రస్మా నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా వైస్ ప్రెసిడెంట్ మచ్చిక వెంకటేశ్వర్లు, డి సి ఈ బి మెంబర్ కాసం క్రాంతి కుమార్, ట్రస్మా వర్ధన్నపేట మండల జోన్ కోశాధికారి సురేష్, విధాత లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
హనుమకొండ
మంగళవారం | అక్టోబర్ 01, 2024 | www.navatelangana.com

కాజీపేటలో హెల్త్ క్యాంపులు నిర్వహించాలి

సీపీఐ(ఎం) మండల ఇంచార్జీ కార్యదర్శి ఓరుగంటి సాంబయ్య



నవతెలంగాణ-సుబేదారి

కాజీపేట మండలంలోని అన్ని డివిజన్ కేంద్రాల్లో , గ్రామాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని సీపీఐ(ఎం) కాజీపేట మండలం ఇన్చార్జి కార్యదర్శి ఓరుగంటి సాంబయ్య అన్నారు. సోమవారం పార్టీ సమావేశం జంపాల రమేష్ అధ్యక్షతన కాజీపేట సెంటర్‌లో నిర్వహించారు. ఈ సమావేశంలో సాంబయ్య మాట్లాడుతూ గత రెండు నెలల నుండి సీజనల్ వ్యాధుల కారణంగా అనేకమంది ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారని, ముఖ్యంగా టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ లాంటి ప్రమాదకర జ్వరాలతో పాటు సాధారణ వైరల్ ఫీవర్ వంటి జ్వరాలు సామాన్య ప్రజల జీవితాలను చిన్నాభిన్నం చేస్తున్నాయని అన్నారు. వారి కష్టంలో నుంచి సంపాదించిన డబ్బులో సగం వైద్యానికే ఖర్చు చేస్తున్నారని, పిల్లలకు స్కూలు ఫీజులు, ఇంటి అద్దెలు పెరిగిన నిత్యావసర సరుకుల ధరలతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేద ప్రజలపై ఈ విష జ్వరాల ప్రభావం మూలిగేనక్కపై తాటిపండు పడ్డ విధంగా ఉందని అన్నారు. పేద ప్రజలందరికీ ఉచితవైద్యంఅందిస్తాం అన్న ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నాలు చేయకపోవడం దారుణమన్నారు. ప్రైవేట్ హాస్పిటల్ లోకి వెళితే అనేక టెస్టులు చేసి వేలకొద్దీ మందులు రాసి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఇలాంటి సమయంలో ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖ ద్వారా మండలంలోని అన్నివార్డుల్లో, గ్రామాలలో హెల్త్ క్యాంపులు నిర్వహించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయాలని, వ్యాధులు తగ్గేవరకు వారికి పౌష్టికాహారం అందించాలని కోరుతున్నామన్నారు.

సీపీఐ(ఎం)మండల కమిటీ సభ్యులు బి.ఇందిరా మాట్లాడుతూ విష జ్వరాలకు ప్రధాన కారణం దోమలు అని మున్సిపల్ అధికారులు దోమల మందు వేయకపోవడం వలన విపరీతంగా దోమలతో వ్యాధులు వస్తున్నాయని అన్నారు. మున్సిపల్ నీళ్లకూడా మంచినీళ్ళలాగా కాకుండా పసుపు కలర్ లో రావడం వాటిని తాగిన ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారని, మంచిగా శుద్ధి చేసిన నీటిని సరఫరా చేయాలని, లేనిచో పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ మండల కమిటీ సభ్యులు జంపాల రమేష్, బొల్లె పోగు ఇందిరా, జి.అనిత, బొట్టు రాజేష్ పాల్గొన్నారు.

దేశభక్తి, సమానత్వాన్ని పెంపొందించిన వ్యక్తి జాషువా



నవతెలంగాణ-సుబేదారి

ఈ దేశ ప్రజల మనసులో నాటుకుపోయిన కుల పీడనను తన రచనల ద్వారా నశింపచేసి వారిలో దేశభక్తిని, సమానత్వాన్ని పెంపొందించే దిశగా జాషువా అద్భుతమైన సాహిత్యాన్ని సృజించాడని ప్రముఖ సాహితీ వేత్త గన్నమరాజు గిరిజా మనోహర బాబు పేర్కొన్నారు. సోమవారం ఉదయం 10 గంటలకు యూనివర్సిటీ ఆర్ట్స్అండ్‌సైన్స్ కళాశాలలో తెలుగు విభాగం అధిపతి డాక్టర్ కర్రె సదాశివుడు అధ్యక్షతన జరిగిన జాషువా సాహిత్య సమాలోచన కార్యక్రమానికి ఆయనముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. గౌరవం కులానికా, కలానికా అని ఆశ్చర్యపోయే రోజుల్లో జన్మించి కవి కావటానికి ఆరోగ్యకరమైన పరిస్థితులు లేకపోయినా సమాజంలోని రుగ్మతలను రూపు మాపడానికి ఆయన సృష్టించిన కవిత్వం ఆయనను మహాకవిగా నిలబెట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పుల్లా రమేష్, డాక్టర్ మామిడి లింగయ్య, డాక్టర్ ఆగపాటి రాజ్ కుమార్, అధ్యాపకులు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కులాంతర వివాహ జంటకు రక్షణ కల్పించాలి



నవతెలంగాణ-నయీంనగర్

కులాంతర వివాహం చేసుకున్న నూతన జంటకు రక్షణ కల్పించాలని కోరుతూ తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య, జనగామ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మైలారం వెంకటేశ్వర్లు, ఎదునూరి మదారు, బాధితురాలు చిట్యాల నరసమ్మ సోదరి ఏదునూరి రాధిక, సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కల్లేపల్లి బాబు, కంచర్ల కుమారస్వామి వీరనారి ఐలమ్మ ఫౌండేషన్ అధ్యక్షురాలు చిట్యాల మంజుల, పెళ్లిమానస, రాయరాకుల సబితలు వరంగల్ పోలీసుకమిషనర్‌కు సోమవారం వినతిపత్రం అందించారు. పాలకుర్తి మండలం కోతుల బాధ గ్రామానికి చెందిన చిట్యాల సతీష్, ఏనుగు రేవతిలు ఇటీవల చింతగట్టు దేవస్థానం వద్ద కులాంతరవివాహం చేసుకున్నారని ఇది జీర్ణించుకోలేని అమ్మాయి తల్లిదండ్రులు, బంధువులు చిట్యాల సతీష్ తల్లిపై దాడికి పాల్పడ్డారన్నారు. అంతేకాకుండా కుటుంబ సభ్యులందరినీ చంపేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని వారి నుండి సతీష్, రేవతిలతోపాటు కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉందని రక్షణ కల్పించాలని కోరారు.

పింగిళి కళాశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు



నవతెలంగాణ-నయీంనగర్

తెలంగాణ సంస్కృతీ సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని పింగిళి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చంద్రమౌళి అన్నారు. సోమవారం కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతిసాంప్రదాయాలకు ప్రతీకగా పేర్కొన్నారు. పూలనే దైవంగా భావించి రకరకాల పువ్వులతో అందంగా అలంకరించిన బతుకమ్మలతో స్త్రీలు బతుకమ్మ పాటలుపాడుతూ మన సంస్కృతీ సాంప్రదాయాలను తెలియజేయడమే బతుకమ్మ పండుగ ప్రత్యేకత అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.సుహాసిని, కల్చరల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఆర్.లక్ష్మీకాంతం, ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ డాక్టర్ సురేష్‌బాబు, అకడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎం.అరుణ, అధ్యాపకులు హెప్సిబా, ఎస్.మధు, రాజశ్వరి, శ్రీనివాస్, మీనాక్షి, సుజాత, సువర్ణ, ఉదయశ్రీ, ప్రశాంతి, బాలరాజు, రాజిరెడ్డి, రామిరెడ్డి, రాజు, సారంగపాణి, మహేష్, ప్రవీణ్ కుమార్, స్వర్ణలత, రమేష్ కుమార్, శ్రీలత, సునీత, పద్మ ప్రతిభ, యుగంధర్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

వేయిస్తంభాల దేవాలయంలో స్వచ్ఛతహీసేవ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

స్వచ్ఛతహీసేవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని మై భారత్ నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో చారిత్రాత్మక పుణ్యక్షేత్రం వేయి స్తంభాల దేవాలయంలో స్వచ్ఛతహీసేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మై భారత్ జిల్లా అధికారి అన్వేష్ చింతల నాయకత్వంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీధర్ సూరునేని, కేంద్ర పురావస్తు శాఖ ఉమ్మడి జిల్లా అధికారి మల్లేషం ముఖ్య అతిథులుగా పాల్గొని స్వచ్ఛతహీసేవ ర్యాలీ, వేయిస్తంభాల దేవాలయంలో స్వచ్ఛ భారత్ నిర్వహించడంతో పాటుగా, పరిశుభ్రత గురించి భక్తులకు అవగాహన కల్పించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్, కార్యక్రమ కో-ఆర్డినేటర్ ఎం.రాము ఆధ్వర్యంలో సుమతిరెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఫర్ఉమెన్ విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మై భారత్ జిల్లా అధికారి అన్వేష్ చింతల, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీధర్ సూరునేని, కేంద్ర పురావస్తు శాఖ ఉమ్మడి జిల్లా మల్లేషం, అసిస్టెంట్ ప్రొఫెసర్, కార్యక్రమ కో-ఆర్డినేటర్ ఎం.రాము తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

● జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి



నవతెలంగాణ-సుబేదారి

ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని హనుమ కొండ అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించా రు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు పలు సమస్యలపై వినతి పత్రాలను అందజేయగా హనుమకొండ జిల్లా ఆదనపు కలెక్టర్ ఎ.వెంకట్‌రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో 158 దరఖాస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ వైవి.గణేష్, ఆర్డీవోలు వెంకటేష్, డాక్టర్ కె.నారాయణ, సిపిఓ సత్యనారాయణరెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయానికి తూట్లు పొడుస్తున్న కేంద్ర ప్రభుత్వం

● సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి



నవతెలంగాణ-ఐనవోలు

కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం సామాజిక న్యాయానికి తుట్లు పొడుస్తుందని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి అన్నారు. సీపీఐ(ఎం) పార్టీ గర్నేపల్లి మహాసభ పార్టీ సీనియర్ నాయకులు గబ్బెట బాబు హాల్లో దర్శనాల సంపత్ అధ్యక్షతన నిర్వహించారు. సూచికంగా పార్టీ జెండాను చిదురాల రవి జెండా ఆవిష్కరించడం జరిగింది. కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఐ(ఎం)పార్టీ జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి, బెంగాల్ మాజీ సీఎం బుద్ధదేవ్ భట్టాచార్య, మల్లు స్వరాజ్యం, మాజీ ఎమ్మెల్యే సున్నం రాజయ్య, 5వ రాష్ట్ర నాయకురాలు దేవమ్మ, ఉమ్మడి వరంగల్ జిల్లా ఐద్వా నాయకురాలు సువర్ణపు సావిత్రిలకు పార్టీ నాయకులు 2నిమిషాలు సంతాపం తెలియజేశారు. అనంతరం ఈ మాసభకు ముఖ్యఅతిథిగా హాజరై చక్రపాణి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంఅధికారంలోకి వచ్చిన తర్వాత కుల, మతాల మధ్య అల్లర్లు సృష్టిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని చక్రపాణి తీవ్రంగా విమర్శించారు. మండలకార్యదర్శి కాడ బోయిన లింగయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన దరఖాస్తులు భార్య పేరుతో చేసుకుంటే భర్త పేరుతో ఉన్నవాటికి వర్తించవని గ్యాస్, కరెంటు లాంటి వర్తించడం లేదని, ఆన్‌లైన్‌లో తీసుకోవడం లేదన్నారు. వెంటనే కుటుంబంలో ఎవరి పేరుతో దరఖాస్తు చేసుకున్న అది ఆ కుటుంబానికి వర్తించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులందరికీ వెంటనే రూ.2 లక్షల మాఫీ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, వెంటనే రైతులందరికీ రెండు లక్షల రుణాలు చేయాలని డిమాండ్ చేశారు. గర్నెపెల్లి సీపీఐ(ఎం) కార్యదర్శిగా గబ్బెట రాంకుమార్ ఎన్నుకున్నారు.

ఈ కార్యక్రమంలో పార్టీమండల నాయకులు మాదాసి యాకూబ్, కే నారాయణరెడ్డి, ఉప్పలయ్య, మడిగే నాగరాజు,బొమ్మ కంటి యాకయ్య, లెక్కల నరసయ్య,గబ్బెటప్రవీణ్,రవి, దర్శనాల సుమలత, మల్లికాంబ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులపై శ్రీమేధా ప్రిన్సిపాల్ విచక్షణా రహితదాడి

ఆగ్రహించిన తల్లిదండ్రుల ఆందోళన : క్షమాపణలు చెప్పిన శ్రీమేధ కరస్పాండెంట్ నరేందర్



నవతెలంగాణ-నయీంనగర్

హనుమకొండ నయీంనగర్‌లోని శ్రీ మేధా కాలేజీలో చదువుతు హాస్టల్లో ఉంటున్న విద్యార్థులపై శ్రీమేధా కళాశాల ప్రిన్సిపల్ రవి విచక్షణా రహితంగా దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే శ్రీ మేధా కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు చోప్రా, అజిత్, తేజ, తరుణ్ క్షవరం చేయించుకునేందుకు ఆదివారం సాయంత్రం ప్రిన్సిపాల్ రవి అనుమతి తీసుకున్న తరువాతనే బయటకు వెళ్లారు. తిరిగి రాత్రి 8:30 సమయంలో హాస్టల్‌కి చేరుకున్న విద్యార్థులను విచక్షణారహితంగా కొట్టారు. ఈ విషయాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. సోమవారం ఉదయం కళాశాల ప్రాంగణానికి చేరుకున్న తల్లిదండ్రులు, బంధువులు ధర్నాకు దిగారు. దీని కారణమైన ప్రిన్సిపాల్ రవిపై చర్యలు తీసుకోవాలని కరస్పాండెంట్ నరేందర్‌ను కోరారు. స్పందించిన కరస్పాండెంట్ మాట్లాడుతూ విద్యార్థులను విచక్షణారహితంగా కొట్టడం సరికాదని ప్రిన్సిపాల్ చేసింది తప్పేనని దానికి యాజమాన్యం తరఫున నేను తల్లిదండ్రులకు క్షమాపణ చెప్తున్నాను అని అన్నారు. ఈ విషయంపై పిల్లల తల్లిదండ్రులు మాట్లాడుతూ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూస్తానని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. లక్షలాది రూపాయలు వెచ్చించి చదువు కోసం సుదూర ప్రాంతాల నుండి పిల్లలను కళాశాలకు పంపిస్తే క్రమశిక్షణ పేరుతో ఇష్టానుసారంగా కొట్టడం సరికాదని మరోసారి ఈ పరిస్థితి ఎదురైతే ఇంటర్‌బోర్డుకు ఫిర్యాదుచేస్తామని స్పష్టం చేశారు.

విద్య, వైద్యంపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఐనవోలు

రాష్ట్రంలోని సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి విద్య, వైద్యరంగాలకు అధిక ప్రాధాన్యతనిస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కేజీబీవీలో ఆరోగ్యకార్డుల పంపిణీ కార్యక్రమానికి ఎంపీ డాక్టర్ కడియం కావ్య, టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్యలతో కలిసి ఎమ్మెల్యే హాజరై విద్యార్థులకు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాగా కష్టపడి చదివి పాఠశాలకు, మీ తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకొనిరావాలని కోరారు. ఎమ్మెల్యే తన నిధులతో విద్యార్థినీలకు క్రీడాకిట్లులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ లలితా దేవి, డిఈవో వాసంతి, ఐనవో లు తహశీల్దార్ విక్రమ్, ఎంపీడీవో, అధికారులు, వైద్యఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మల్లికార్జునస్వామి ఆలయంలో ఎంపీ పూజలు

వరంగల్ ఎంపీగా ఎన్నికైన అనంతరం మొదటి సారిగా ఐనవోలు మండల కేంద్రంలోని మల్లికార్జున స్వామి దేవాలయానికి విచ్చేసిన ఎంపీ డాక్టర్ కడియం కావ్యకు ఆలయ పూజారులు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. వేద మంత్రాలతో ఎమ్మెల్యే, ఎంపీ, చైర్మన్ కి ఆశీర్వచనం చేసి స్వామి వారి చిత్రపటాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు, టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



బాలల సంరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత : ఏసీపీ



నవతెలంగాణ-సుబేదారి

బాలల సంరక్షణ బాధ్యత అందరిది, బాలల సంరక్షణ విధా విధానము స్నేహపూర్వక వాతావరణంలో ఉండాలని వరంగల్ సైబర్ క్రైమ్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ కే.విజయ్ కుమార్ అన్నారు. సోమవారం ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ అధ్యక్షతన వరంగల్ హనుమకొండ జిల్లాల బాలల సంరక్షణ విభాగము, వివిధశాఖలు, ఎన్జీవోలతో బాలల సంరక్షణ కొరకు చేపట్టవలసిన అవగాహన కార్యక్రమాలు, బాలల స్నేహ స్నేహపూర్వక సేవలను వినియోగించడంలో అనుసరించిన విధానాన్నిఅనే అంశంపై వర్క్ షాప్‌ను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎసిపి విజయ్ కుమార్ మాట్లాడుతూ ఎవరైతే బాలల సంరక్షణ కొరకు పనిచేస్తున్నారో ప్రభుత్వ ,ఎన్ జీ ఓ సంస్థల్లో వారు పిల్లల సంరక్షణ జరగడానికి వారి హక్కుల పరిరక్షణ జరగడానికి ,ఒక స్నేహపూరిత విధానాన్ని అవలంబించాలని తెలిపారు. బాధితులైన పిల్లలను చేరదీయడంలో సంరక్షించడంలో వారిని పునరావాసం చేయుటలో పూర్తిగా చైల్డ్ ఫ్రెండ్లీ విధానంలో జరగాలని సూచించారు. బాలల పట్ల జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాలకు, బాలలపట్ల జరుగుతున్న లైంగిక నేరాలనువారి హక్కుల ఉల్లంఘనకు జరుగుతున్న కార్యక్రమాల పట్ల పూర్తిస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వం, ఎన్జీఓలు కలిసి పనిచేయడం వల్ల వరంగల్ జిల్లాను ఒక బాలల స్నేహపూరితంగా మార్చవచ్చని తెలిపారు.

ఈ కార్యక్రమంలో హన్మకొండ బాలల సంరక్షణ సమితి చైర్మన్ అన్నమనేని అనిల్ చంద్రరావు మాట్లాడుతూ చట్టపరంగా, ప్రభుత్వ విధానములో అనుసరించాల్సిన విధులను పాల్గొన్న సభ్యులకు వివరించారు. వరంగల్ జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ కే.వసుధ, మహబూబాద్ జిల్లా బాలల సంరక్షణ సమితి చైర్మన్ డాక్టర్ నాగవాణి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఇంకా మనకు ప్రొటెక్షన్ హోమ్స్ గాని బాలల సంరక్షణ కేంద్రాలు గాని అవసరమై ఉన్నదని వీటిని పూర్తిస్థాయిలో నిర్మించుట గాను ప్రభుత్వం చొరవ చూపాలని చూపించారు. అదేవిధంగా

ఈ కార్యక్రమంలో భాగంగా బాలల స్నేహపూర్వక సేవల గూర్చి డాన్ బాస్కో అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.సంతోష్ కుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు సయ్యద్ అజిదున్,మాజీ ఉమ్మడి వరంగల్ జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ పరుశరాములు, ఎస్.ప్రవీణ్ కుమార్, డి.రాజు, డాన్‌బాస్కో ఫౌండర్ ఫాదర్ కోషితామస్, బత్తుల కరుణ, ఎర్ర శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఇది ప్రజాపాలన కాదు ప్రతీకార పాలన : దాస్యం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

నా 30 ఏళ్ల రాజకీయ జీవితంలో ఇలాంటి గుండాల దాడిని ఎన్నడూ చూడలేదు చాలా దురదృష్టం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి నా సహనాన్ని పరీక్షించవద్దు శిలాఫలకాలు పగలగొట్టడం, అధికారం ఉందని పోలీసులతో అరెస్ట్ చేపించడం తగదు మిత్రమా అని మాజీ ప్రభుత్వ చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్ అన్నారు. సోమవారం బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వినయ్ భాస్కర్ మాట్లాడుతూ నీకు కేటీఆర్ పోలికా హనుమకొండ జిల్లాకు ఐటీ కంపెనీలు తెచ్చారు. నువ్వు చేసింది ఏంటి ?, గెలిచి ఎనిమిదెలలు కూడా కాలేదు నువ్వు అభివృద్ధి చేసింది ఎక్కడ ఎన్ని బిల్డింగులు కట్టించావు ? హనుమకొండ పశ్చిమకు ఎన్ని కోట్లు తీసుకొచ్చావు ? నువ్వు ఢిల్లీ, అమెరికా, ఆస్ట్రేలియా ఎందుకు వెళ్ళావు ? నువ్వు దోచుకున్నది దాచుకోవడానికి వెళ్ళావా ? గుడిసె వాసులు వస్తే వారిని పట్టించుకోలేదన్నారు. నా దమ్ము ఏంటో తెలంగాణ సమాజానికి తెలుసు. తెలంగాణ కోసం రాజీనామా చేశా, ఉద్యమంలో పోరాడనుని, చిల్లర రాజకీయాలు, గుండాలకు భయపడను. నాలా పై పెద్దలను ఏమి అనరు. పేదలపై దౌర్జన్యం చేస్తున్నారు. ముస్లిం, క్రిస్టియన్ల సమాధులను కూల్చుతున్నారన్నారు. ప్రజా సమస్యలపై పోరాడుతా, వ్యక్తిగత విమర్శలు వద్దు. నగర అభివృద్ధికి అందరిని కలుపుకొని వెళ్లాలి నన్ను పిలవకు సలహాలు తీసుకోకు కానీ విధ్వంసం రాజకీయాలు చేయకు నీతీరు సమాజానికి ప్రజలకు మంచి చేయాలన్నారు.

మాపైదాడి జరిగింది మమల్ని అరెస్ట్ చేసి నగరం మొత్తం తిప్పారు. పెద్దమ్మగడ్డ కూల్చిన సమాధులవద్ద 48గంటల్లో తిరిగికట్టించాలి కూల్చిన వారిపై కేసులు పెట్టాలన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ కుడా చైర్మన్ సుందర్‌రాజుయాదవ్, మర్రియాదవ్ రెడ్డి, కార్పొరేటర్ సోదా కిరణ్, పులి రజినీకాంత్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దేశ భవిష్యత్తు విద్యార్థులపైనే ఆధారపడి ఉంది

● జీఎస్టీ రాష్ట్ర కమిషన్ ఎడ్ల శ్రీలీల



నవతెలంగాణ-ధర్మసాగర్

ఈ దేశ భవిష్యత్తు యువత భుజాల పైనే ఆధారపడి ఉందని జీఎస్టీ రాష్ట్ర కమిషన్ ఎడ్ల శ్రీ లీల అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే,బత్కమ్మ దుస్తుల పంపిణీ వేడుకల కార్యక్రమం ప్రిన్సిపాల్ ఆసనాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈ సమాజంలో నేటి విద్యార్థులకు చదువులే ముఖ్య సాధనమన్నారు. యువత భవిష్యత్‌లో ఏమీ కావాలన్నా ఇంటర్ దశలోనే నిర్ణయించుకోవాలని, లక్ష్యంసాధించే వరకు మేల్కొని ఉండి అనుకున్నది సాధించుకోవాలన్నారు. నిత్యసాధన కృషి ఫలితమే ఉన్నత భవిష్యత్తు అందిస్తుందని సూచించారు. తల్లిదండ్రుల,సమాజం పెట్టుబడితో మనం చదువుకుంటున్నామని, ఈ విషయాన్ని గుర్తెరిగి క్రమశిక్షణతో బాధ్యతతో విద్యార్థులు వారి వారి ఆశయ సాధనకు జీవితాలను మలచుకోవాలని చెప్పారు. శ్రమను ప్రేమించడం జీవిత ప్రధాన లక్ష్యం కావాలని,ప్రభుత్వ ఉద్యోగాలు సామాజిక హోదాను,రాజ్యాంగ లక్ష్యాలను ప్రజలకు చేరువచేసే అవకాశాన్ని కల్గిస్తాయని అన్నారు. నేను గృహిణిగా ఉంటూ దూర విద్య ద్వార డిగ్రీలు చదువుకుని ఎన్నెన్నో అవరోధాలను ప్రతికూలతలను అధిగమించి,గ్రూప్ వన్ పరీక్ష లో నెగ్గి జాయింట్ కమీషనర్‌గా ఎదిగిన తీరును విద్యార్థులకు చెప్పి ఉత్తేజపర్చారు. బతుకమ్మ పండుగ సందర్భంగా జాయింట్ కమీషనర్ శ్రీలీల చేతుల మీదగా రూ.50 వేలు విలువగల దుస్తులను బాలికలకు పంపిణీ చేశారు.

అనంతరం శ్రీలీలను ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అస్నాల శ్రీనివాస్అధ్యాపకులు అజామ్, బాబూరావు, వెంకట్, ప్రభాకర్, గోపాలకృష్ణ, గణేష్, మంజుల, సదానందం, లావణ్య ముత్తయ్య, రాజేందర్, చంద్రశేఖర్, రవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఏఎంసీ వైస్‌చైర్మన్‌కు తహశీల్దార్ అభినందనలు



నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట తహశీల్దార్ కల్వల సత్యనారాయణను సోమవారం పరకాల ఏఎంసీ వైస్‌చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మారపల్లి రవీందర్ మర్యాదపూర్వకంగా కలిశారు. తహశీల్దార్ రవీందర్‌కు అభినందనలు తెలియజేసి స్వీట్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి వినుకొండ శంకరాచారి, కాంగ్రెస్ నాయకులు మారపల్లి కట్టయ్య, రంగు బాబు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



నవతెలంగాణ-కమలాపూర్

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించినట్లు అడిషనల్ ఎస్పీ పుల్ల శోభన్ కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో పుల్ల వంశస్థుల ఆధ్వర్యంలో డాక్టర్ పుల్ల శ్రీనివాస్ అధ్యక్షతన ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ ఎస్పీ పుల్ల శోభన్‌కుమార్, రిటైర్డ్ఏసీపీ సంజీవ్ కుమార్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ పుల్ల శోభన్ కుమార్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాన్ని పుల్ల వంశస్థుల ఆధ్వర్యంలో నిర్వహించడం శుభపరిణామం అని అన్నారు. నిరుపేదలకు ఉచిత వైద్యం అందించాలని ఉద్దేశంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఏసీపీ సంజీవ్‌కుమార్ మాట్లాడుతూ పుల్ల వంశస్థుల వల్లే ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో సీఐ హరికృష్ణ, పుల్ల కొమురయ్య, పుల్ల శ్రీనివాస్, పుల్ల కిషన్, పుల్ల శోభన్‌బాబు, రమేష్, శ్రీకాంత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ హయాంలోనే పేదలకు సంక్షేమ పథకాలు



నవతెలంగాణ-శాయంపేట

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలోనే నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందాయని మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని వసం తాపూర్, గంగిరేణిగూడెం, సూర్యనాయక్ తండ గ్రామాలలో సోమవారం మాజీ ఎంపీపీ కాంగ్రెస్ నాయకులతో కలిసి పర్యటించి బిఆర్ఎస్ పార్టీ పటిష్టత కోసం పార్టీ కార్యకర్తలను కలిశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రామ్ శెట్టి ల తా లక్ష్మారెడ్డి, నాయకులు గంట శ్యాంసుందర్ రెడ్డి, మారేపల్లి నందం, అరికిళ్ళ ప్రసాద్, గజ్జల లావణ్యరాజు, మేకల శ్రీనివాస్, కొమ్ముల శివ, మోహన్, వెంక న్న, కరన్ బాబు, ప్రభాకర్, శంకర్, పాపారావు, రవీందర్ రెడ్డి, రమేష్, లింగమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల చేయూత



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకోడపాకకు చెందిన వైనాల పోశాలు అనారోగ్యంతో ఇటీవల మరణించాడు. మృతుడి కుమారుడు అశోక్‌తో 2005-06లో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు సోమవారం సందర్శించి పోశాలు చిత్రపటానికి నివాళులు అర్పించి రూ.30వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో దాసి శ్రావణ్‌కుమార్, రంగు రాజేష్, కోగీల సుమన్, తిరుపతి, వెంకటేష్, మహేష్, సురేష్, రాఘవేంద్రచారి, కరుణాకర్, నరేష్, రఘుపతి, దేవేందర్, శ్రీధర్ పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



నవతెలంగాణ-దామెర

జాతీయ పోషణమాసాన్ని పురస్కరించుకొని మండలంలోని కోగీల వాయిలో పోషకాహార అవగాహన కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సూపర్వైజర్ రాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ రాణి మాట్లాడుతూ మంచి పౌష్టి కాహారం తీసుకుంటేనే మహిళలు సంపూర్ణ ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ అశోక్, ఏఎన్ఎం సౌందర్య, ఉపాధ్యాయురాలు రాధిక, అంగన్వాడీ టీచర్స్ జ్యోతి, ఫాతిమా, వాణి, గౌరీ ఆశా కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా రాజయ్యగౌడ్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ గౌడ సంఘం హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులుగా నాగపూరి రాజయ్య గౌడ్ నియమి స్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొ నగాని యాదగిరిగౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో నాగపూరి రాజయ్యగౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయపు సమావేశపు హాలులో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి తగు చర్యల నిమిత్తం సంబంధిత అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రతి ఒక్క దరఖాస్తుపై త్వరితగతిన స్పందించి పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని అన్నారు. మొత్తం 57 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ప్రతిశాఖలో ప్రజావాణి దరఖాస్తుల తక్షణ పరిష్కారానికి నోడల్ అధికారిని నియమించి చర్యలు తీసుకోవాలని తెలిపారు. రానున్న ప్రజావాణిలో దరఖాస్తులు పరిష్కార నివేదికలతో హాజరు కావాలని ఆదేశించారు.

బతుకమ్మ సంబరాలకు ఏర్పాట్లు చేయాలి

బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని, ఈ సంబరాలను ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. అక్టోబర్ 2వ తేదీ నుండి ప్రారంభం కానున్న బతుకమ్మ సంబరాలు, స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలలో భాగంగా అక్టోబర్ 2వ తేదీన ప్రత్యేక గ్రామసభలు నిర్వహణ తదితర అంశాలపై సోమవారం అన్ని మండలాల ఎంపీడీఓలు, ఎంపీఓలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి కలెక్టర్ మాట్లాడారు. ప్రతి మండలంలో బతుకమ్మ సంబరాలను విజయవంతంగా నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిమజ్జన ఘాట్ల వద్ద విద్యుత్ ఏర్పాట్లు, పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. మహిళల భద్రత పట్ల పటిష్ఠ చర్యలు తీసుకోవాలని అన్నారు. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాల్లో భాగంగా 2న ప్రతి గ్రామపంచాయతీలో ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించాలని ఆదేశించారు. అక్టోబర్ 17 నుండి స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు చేపట్టామని 2న గాంధీ జయంతిని పురస్కరించుకుని ప్రత్యేక గ్రామసభలు నిర్వహించాలని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి ఉపాధిహామీ పనులు గుర్తించడానికి గ్రామ సభలు నిర్వహించాలని అన్నారు. అక్టోబర్ 2న పారిశుధ్య కార్మికులకు సన్మానాలు చేయాలని అన్నారు. మహిళా శక్తి కాంటీన్లు ఏర్పాటు చేయాలని సూచించారు.



శిక్షణతో మహిళా సంఘాల సభ్యులకు ఉపయోగం

మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణలో మహిళా సంఘాల సభ్యులకు శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశపు హాలులో మహిళా శక్తి కాంటీ న్లు ఏర్పాటులో శిక్షణ పూర్తి చేసుకున్న మండల సమాఖ్య సభ్యులకు, ఈవెం ట్ మేనేజ్మెంట్ పూర్తిచేసిన వారికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలను వ్యాపారవేత్తలుగా త యారు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేస్తు న్నట్లు తెలిపారు. మహిళాశక్తి క్యాంటీన్లు మహిళల ఆర్థికంగా స్వావలంబనం సాధించే దిశగా కీలకంగా మారనున్నాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల మహిళల జీవనోపాధిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.

శస్త్ర చికిత్స కేంద్రం ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి

కుక్కల వృద్ధి నియంత్రణకు శస్త్ర చికిత్సా కేంద్రం తక్షణ ఏర్పాటుకు చ ర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మున్సిపల్ కమీషనర్‌ను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో మున్సిపల్, పశు సంవర్ధక శాఖ అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని మాట్లాడారు. వీధి కుక్కల సంచారం అధికంగా ఉన్న ప్రాంతాలు, కుక్క కాటు కేసులు ఉన్న ప్రాంతాలను గుర్తించి కుక్కల నియంత్రణఖు శస్త్ర చికిత్స చేసి అనంతరం తిరిగి అదే ప్రాంతంలో వదిలి పెట్టాలని ఆదేశించారు.

ఆయా కార్యక్రమాల్లో కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) విజయలక్ష్మి, డీపీఓ నారాయణరావు, డీఆర్డీఓ అవినాష్, ఏపీడీ గోవిందరావు, పశు సంవర్ధకశాఖ అధికారి డాక్టర్ కుమారస్వామి, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, అన్ని శాఖల జిల్లా అధికారులు ఉన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

అంబేద్కర్ యువజన సంఘం ఏర్పడి 48 సంవత్సరాలు పూర్తి చేసుకుని 49వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా అంబేద్కర్ యువజన సం ఘం మండల అధ్యక్షులు మంగళపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అంబేద్కర్ యువజన సంఘం ఏర్పడినప్పటి నుండి అంబేద్కర్ ఆశయ సాధన కోసం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ యువజన సంఘం కృషి చేస్తుందన్నారు. కుల మతాలకతీ తంగా రాజ్యాధికారం చేపట్టి రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనం దరిపై ఉందన్నారు. ఎస్సీ బీసీ ఎస్టీ మైనారిటీ కులాల వారందరూ సంఘ టితంగా ఏకం కావాలని పిలుపునిచ్చారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ రచయిత బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయా లతో పాటు మహనీయుల సిద్ధాంతాలను, లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లాలన్నా రు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు కుమార్, నాయకులు చందర్, రామస్వామి, శ్రీనివాస్, రాజు, రమేష్, శ్రీనివాస్, వీరస్వామి, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి : ఎస్ఐ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని భూపాలపల్లి ఎస్ఐ సుధాకర్ తెలి పారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కొమురయ్య భవనంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్, అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి నీ పురస్కరించుకొని కళాశాల పాఠశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎస్ఐ సుధాకర్ హాజరై మా ట్లాడుతూ... విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. మహనీయుల చరిత్రలను చదవాలని, మంచి సమాజం కోసం పాటుపడాలని కోరారు. విద్యా ర్థులు చదువుల్లో పోటీ పడి ఉన్నతస్థాయిలో వుండాలని కోరారు. విద్యార్థులు, యు వకులు గంజాయి డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని అన్నారు. భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో భగత్ సింగ్ పాత్ర చాలా గొప్పదని కొనియాడారు. వ్యాసరచన పోటీలో గెలిచిన విద్యార్థులకు ప్రైజ్ మనీ, బహుమతులను అంద జేశారు. కార్యక్రమాలు నిర్వహించిన ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోత్కు ప్రవీణ్ కుమార్, ఏఐ ఎస్ఎఫ్ మాజీ జిల్లా నాయకులు క్యాతరజు సతీష్, నేరెళ్ల జోసెఫ్, వేముల శ్రీకాంత్, పోతుల పవన్, ఓద్దులసాకేత్ రెడ్డి, కొమ్మెర రమేష్ చారి, రాజుల శివ, గోలి లావణ్య, గడ్డం స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

మాడా కార్యాలయంలో అధికారులను నియమించాలి

- ఏటూర్‌నాగారం పీఓకు గిరిజన సంఘం నేతల వినతి

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్ మండల కేంద్రంలో ఉన్న మాడా కార్యాలయంలో అధికారులను నియమించాలని మహదేవపూర్ మాజీ ఎంపీపీ గురుసింగ బాపు కోరారు. సోమవారం ఏటూరునాగారం ఐటీడీఏ పీవో చిత్రమిశ్రాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గతంలో మాడా కార్యాలయంలో పీఓతో పాటు అధికారులు అందుబా టులో ఉన్నారని, ప్రస్తుతం అందరూ బదిలీ కావడంతో కేవలం మాడా కార్యాలయం తప్ప ఎవరూ లేకపోవడంతో అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడ్డాయని అన్నారు. గిరి జ్యోతి కింద రైతులకు వ్యవసాయ బోరులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘ నేతలు కుడిమేత సమ్మయ్య, ఇంద్రసేన, దూనే సమ్మయ్య, కే రవితేజ, సీహెచ్ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

'ప్రజావాణి'కి వినతుల వెల్లువ

నవతెలంగాణ-భూపాలపల్లి

స్థానిక ఐడీఓసీ కార్యాలయపు సమావేశపు హాల్‌లో సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి బారీగా దరఖాస్తులు వచ్చాయి. జయశంకర్-భూపాలపల్లి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలు పరిష్కరించాలని సుమారు 57మంది వినతులు సమర్పించారు.

'పోలారం గ్రామ రెవెన్యూ శివారులో దాదాపు 50 ఎకరాల వ్యవసాయ భూములు ఉన్నాయి. 40 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటూ జీవనం గడుపుతున్నాం. పట్టాదారు పాసుబుక్కులు కూడా ఉన్నాయి. పామాయిల్ సాగుచేసేందుకు నీటి వసతి లేదు. బోరు బావులు అవసరమున్నాయి. బోరు వేసుకునేందుకు అటవీశాఖ అధికారులు ఆటంకం కలిగిస్తున్నారు. అటవీశాఖ ద్వారా అనుమతులు ఇప్పించాలి.' అని మహాముత్తారం గ్రామానికి చెందిన రామటెంకి శివరామక్రిష్ణ, 19మంది రైతులు కలెక్టర్‌కు దరఖాస్తు చేశారు. భూపాలపల్లి మండలం గుర్రంపేట గ్రామానికి చెందిన బోడిగా సైదయ్య 2023లో తన తండ్రి మరణించారని సర్వే నంబర్ 280/73లో ఉన్న వారసత్వ భూమిని తన పేరు మీద ఎక్కించాలని దరఖాస్తు చేసుకున్నాడు. '2020-21లో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నాకు రుణం మంజూరైనా ఇప్పటివరకు రుణం ఇవ్వలేదు. పలుమార్లు ఎస్సీ కార్పొరేషన్, బ్యాంక్ అధికారులకు దరఖాస్తు పెట్టుకున్నాను. అయినప్పటికీ స్పందన లేదు. రుణం మంజూరు చేపించాలి.' అని గణపురం మండలం జంగుపల్లి గ్రామానికి చెందిన మంత్రి భాస్కర్ దరఖాస్తు చేసుకున్నారు. 'ఏఎంఆర్ కంపెనీ బాంబులు బ్లాస్టింగ్ చేయడం వల్ల నా ఇల్లు పూర్తిగా దెబ్బతింది. నా ఇంటికి రూ.5 లక్షలు పరిహారం అందించాలి' అని మల్హర్‌రావు మండలం తాడిచర్ల గ్రామానికి చెందిన అనుముల కొమరక్క దరఖాస్తు చేశారు.

'ఎన్‌హెచ్‌ఎం నిధుల కింద ఆరోగ్య ఉప కేంద్రాలు నిర్మించాను. గత సంవత్సరం నుండి ఇప్పటి వరకు నిధులు మంజూరు కాక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాం. వెంటనే నిధులు మంజూరు చేపించాలి.' అని గుత్తేదారు కాంతాల శ్రీనివాసరెడ్డి దరఖాస్తు చేశారు. '2023-24లో విద్యా వాలంటీర్లుగా విధులు నిర్వహించాం. గత సంవత్సరం వేతనం మంజూరు కాలేదు. వెంటనే మంజూరు చేపించాలి.' అని విద్యావాలంటీర్లు దరఖాస్తు చేశారు.

మహదేవపూర్ : మహదేవపూర్ మండలం కాళేశ్వరం లోని వర్కింగ్ జర్నలిస్టులకు రెవెన్యూశాఖ పట్టాలు ఇచ్చిన ఇంటి స్థలాలకు హద్దులు చూపించాలని కాళేశ్వరం జర్నలిస్టులు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ రాహుల్‌శర్మకు వినతిపత్రం అందజేశారు. కాళేశ్వరం శివారులోని 119/1లో 12 మంది వర్కింగ్ జర్నలిస్టులకు ఒక్కొక్కరికీ 121 గజాల ఇంటి స్థలాన్ని పట్టాలు అందజేసినట్లు తెలిపారు. ఆ స్థలంలో అటవీశాఖ అధికారులు రిజర్వ్ ఫారెస్టుకు చెందిన భూమి అని అడ్డు



కుంటున్నారని తెలిపారు. రెవెన్యూ,అటవీశాఖలు సంయుక్తంగా సర్వే చేసి తమకు పట్టాలు ఇచ్చిన భూమికి హద్దులు చూపించాలని ప్రెస్ క్లబ్ సభ్యులు ఏల్పుల వెంకటేష్, షేక్ దీనమహ్మద్ కోరారు. కాగా సమస్యల పరిష్కార కోసం సంబంధిత శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీచేశారు.

లక్ష్మారెడ్డిపల్లి గ్రామ రైతు బిడ్డ ప్రతిభ

- నాలుగు ఉద్యోగాలకు రాజశేఖర్‌రెడ్డి ఎంపిక... ఏఈఈ ఉద్యోగం

నవతెలంగాణ-గణపురం



గణపురం మండలంలోని లక్ష్మారెడ్డిపల్లి గ్రామా నికి చెందిన కాంతాల వనమల జయపాల్‌రెడ్డి దం పతుల కుమారుడు కాంతాల రాజశేఖర్‌రెడ్డి ఏకంగా నాలుగు ఉద్యోగాలకు ఎంపికై, చివరకు ఐబీ శాఖలో ఏఈఈగా సోమవారం విధుల్లో చేరాడు. ఏఈఈ సాధించిన రాజశేఖర్‌రెడ్డి చిన్ననాటి నుండి చదువులో చురుకుగా ఉంటూ ఎంతో కష్టపడి చదువుకున్నాడు. మండలంలోని చెల్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హైస్కూల్ విద్య అభ్యసించి, హనుమకొండ ఇంటర్ మీడియట్, గూడెప్పాడ్ లోని విట్స్ ఇంజి నీరింగ్ కళాశాలలో మెకానికల్ ఇంజినీరింగ్ చదువు పూర్తి చేశాడు. అనంతరం రైల్వే శాఖలో గ్రూప్-డిలో ఉద్యోగం సాధించి అందులో ఉద్యోగ విధులు నిర్వహిస్తూ ఉన్నత ఉద్యోగాల కోసం నాలుగు సంవత్సరాలుగా కష్టపడి పోటీ పరీ క్షలు రాయగా పాలిటెక్నిక్ లెక్చరర్,గ్రూప్-4, ఏ ఈఈ ఉద్యోగాలకు ఎంపికయ్యాడు. ఈ క్రమంలో రాజశేఖర్ రెడ్డి ఐబీ శాఖలో ఏఈఈగా సోమవారం భూపాలపల్లి నియోజకవర్గంలోని చిట్యాల ఐబీ డీఈ అమ్రపాలి ఆధ్వర్యంలో మొగుళ్ళపల్లి ఏఈఈగా విధుల్లో చేరాడు. దీంతో గ్రామస్తులు, వారి కుటుంబ సభ్యులు, తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా రాజశేఖర్ రెడ్డి అక్క ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా, అన్న మెడికల్ డిపార్ట్మెంట్‌లో రిప్రజెంట్ ఉన్నత స్థానాల్లో కొనసాగుతున్నట్లు ఏఈఈ రాజశేఖర్‌రెడ్డి తెలిపారు.



కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సింగరేణి సీఎండీకి సీఐటీయూ వినతి

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సింగరేణి కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి మధు ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లో సింగరేణి సీఎండీ బలరాం నాయక్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా సింగరేణిలో ఉన్న 25వేల మంది కాంటాక్ట్ కార్మికుల వేతనాలను పెంచాలని, ఈఎస్ఐ తక్షణం అమలు చేయాలని, పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కనీస వేతన జీఓలను విడుదల చేయాలని, రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాలని కోరారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను పెంచాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన లాభాల బోనస్ రూ.5000 ఎటువంటి షరతులు లేకుండా ఓబీ, నర్సరీలో కోల్ ట్రాన్స్‌పోర్ట్‌తో సహా అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు అందజేయాలని కోరారు. సింగరేణి యాజమాన్యం ఈఎస్ఐకి చెల్లించాల్సిర 6 నెలల అడ్వాన్స్ చెల్లించాలని అన్నారు. 2022లో జరిగిన ఒప్పందంలో పెండింగ్ అంశాలను అమలు చేయాలని, తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. స్పందించిన అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ భాస్కర్ సీఎండి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘం (సీఐటీయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు గట్టు మహేందర్, రాష్ట్ర కమిటీ సభ్యులు సభ్యులు, రవివర్మ రాజేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో సొసైటీ అభివృద్ధికి కృషి

- రైతులకు అందుబాటులో ఎరువులు
- పీఏసీఎస్ చైర్మెన్ ఇప్ప మొండయ్య

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని పాలకవర్గ సభ్యులు, సిబ్బంది, రైతులతో సమన్వయంతో అభివృద్ధికి కృషి చేస్తామని పీఏసీఎస్ చెర్మెన్ ఇప్ప మొండయ్య అన్నారు. సోమవారం పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ అధ్యక్షతన కార్యనిర్వహణ అధికారి సంతోష్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా సొసైటీ గత ఆరు నెలల ప్రగతి నివేదికను సీఈఓ చదివి వినిపించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడారు. ధాన్యం కొనుగోళ్లతోపాటు భవిష్యత్‌లో గోల్డ్ లాకర్స్ పెట్రోల్ పంపుతోపాటు మరిన్ని వ్యాపారాలు ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, భూపాలపల్లి డీసీఓ సహకారంతో ప్రారంభించనున్నట్టు తెలిపారు. కార్యాలయం చుట్టూ ప్రహరీ, స్ట్రాంగ్ రూమ్, ప్రధాన రోడ్డు నుంచి కార్యాలయం వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టనున్నట్టు చెప్పారు. ఇందు కోసం డీసీఓ కార్యాలయం నుంచి రూ.20లక్షలు మంజూరైనట్టు తెలిపారు. వరిధాన్యం కొనుగోళ్లలో వచ్చిన కమిషన్ బార్డన్ షాటేజ్‌లో కోత విధించడం బాధాకరన్నారు. ఖరీఫ్ సీజన్‌లో రూ.6,52,632లక్షలు, రబి సీజన్‌లో రూ.12,97,320లక్షలు మండలంలోని 11 ధాన్యం కొనుగోళ్ళలో కమిషన్ వచ్చినట్టు తెలిపారు. సొసైటీలో మొత్తం 2,986మంది రైతు సభ్యులు ఉండగా 683 మందికి రూ.10,06,06,855 కోట్ల దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాలు ఇచ్చినట్టు తెలిపారు. ఇటీవల ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీలో భాగంగా సొసైటీలో రూ.లక్షలోపు 72మంది రైతులకు రూ.72,59,881 లక్షలు, రూ.1.50 లక్షలలోపు 77 మంది రైతులకు రూ.69,53,099 లక్షలు, రూ.2 లక్షలలోపు 58 మంది రైతులకు రూ.65,39,560 లక్షలు వర్తించగా, సొసైటీలో మొత్తం 265 మంది రైతులకు రూ.2,07,52,540 కోట్ల రుణమాఫీ జరిగినట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్కా ప్రకాష్ రావు, సింగిల్ విండో డైరెక్టర్లు వొన్న తిరుపతి రావు, పోట్ల రాజమ్మ, మాచర్ల సురేష్, సర్వర్ నాయక్,కెడిసిసి బ్యాంక్ మేనేజర్, కొప్సన్ సభ్యులు,ఏఈఓ, పిఏసిఎస్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు చిత్తశుద్ధితో పరిష్కరించాలి

- జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజా ఫిర్యాదులను చిత్తశుద్ధితో పరిష్కరించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు16 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. భూ, కుటుంబ సమస్యలు, ఆర్థిక మోసాలపై ఫిర్యాదులు వచ్చినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్‌శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదులపై వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.

లావాని పట్టా భూములకు రుణాలు ఇవ్వాలి

- సహకార బ్యాంక్ సభ్యుల తీర్మానం



నవతెలంగాణ-మహదేవపూర్

మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సోమవారం చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో లావని పట్టా భూములకు సహకార రుణాలు ఇవ్వాలని సభ్యుల సమక్షంలో తీర్మానించారు. ముందుగా సంఘం అర్ధవార్షిక ఆడిట్ నివేదికను ఏకగ్రీవంగా ఆమోదించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన నూతన బైలాను ఆమోదించారు. జీవో 44 ప్రకారం ఉద్యోగుల సర్వీస్‌ను ఆమోదించారు. సంఘం నుండి నూతనంగా నిర్మించబోయే ఫంక్షన్ హాల్‌కు మహదేవపూర్ ఎల్ఎంబీ చైర్మన్‌గా పని చేసిన ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు పేరు నామకరణం కోసం ఏకీగ్రీవంగా తీర్మానించారు. శ్రీపాదరావు చిత్రపటం సంఘ కార్యాలయంలో శాశ్వతంగా పెట్టుటకు ఏకీగ్రీవ తీర్మాణం చేశారు. ఈ ప్రాంతంలో లావని పట్టాదారులకు రుణం ఇవ్వడం కోసం ఏకీగ్రీవ తీర్మానం చేశారు. ప్రభుత్వం నిబంధనల ప్రకారం రూ.లక్ష50వేల లోపు క్రాఫ్ లోన్ తీసుకునే రైతులకు మార్టిగేజ్ చేయకుండా రుణం ఇవ్వాలని సంఘం నుండి పెస్టిసైడ్ షాప్, సోలార్ సిస్టం ఏర్పాటుకు తీర్మానించారు. ఈ సమావేశంలో జిల్లా సహకార సీనియర్ అధికారి దిలీప్, కేడీసీ బ్యాంక్ సూపర్ వైజర్, సహకార సంఘం మాజీ చైర్మెన్ వామన్‌రావు, మాజీ సర్పంచ్ కోట రాజ బాపు, మాజీ సర్పంచ్ అక్బర్ ఖాన్, మాజీ ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్, సంఘం డైరెక్టర్‌లు ఇబ్రహీం, తోట సుధాకర్, చీర్ల తిరుపతి రెడ్డి, కల్గురి సమ్మక్క, శ్రీనివాస్, కార్యదర్శి కుమ్మరి రాజబాపు, సిబ్బంది పాల్గొన్నారు.

పౌర హక్కుల పై అవగాహన అవసరం

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కుల పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని రెవెన్యూ ఇన్స్పెక్టర్ సురేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ఎల్లారెడ్డి పల్లె గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆర్ ఐ మాట్లాడుతూ పౌర హక్కులకు ఎవరైనా భంగం కలిగిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. హక్కుల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, అంగన్‌వాడీ సూపర్‌వైజర్, కార్యకర్త, రేషన్ డీలర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ముందస్తు బతుకమ్మ సంబరాలు



నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలంగాణ సంస్కృతికి, సాంప్రదాయానికి, వారసత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని అంగన్‌వాడీ టీచర్లు అన్నారు. ముందస్తుగా తాడిచెర్ల సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో అంగన్‌వాడీ టీచర్ల ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. అక్టోబర్ 2వ తేదీ నుండి ప్రారంభం కానున్న బతుకమ్మ సంబరాలను ముందస్తుగా సోమవారం తీరొక్క పూలతో బతుకమ్మ తయారు చేసి అంగరవైభవంగా సంబరాలు నిర్వహించారు. బతుకమ్మ ఆడిన తరువాత చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు అన్నపూర్ణ, పద్మఅరుణ, జయప్రద, వెంకటనారమ్మ, లక్ష్మీ, కాంతమ్మ, ఆయాలు పాల్గొన్నారు.

అంబటిపల్లి పీహెచ్‌సీని సందర్శన

నవతెలంగాణ-మహాదేవపూర్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చల్ల. మధుసూదన్ ఆదేశాల మేరకు అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఎన్క్వాస్ మేనేజ్మెంట్ టీమ్ మేనేజర్ ఎన్‌హెచ్‌ఎం డీపీఓ చిరంజీవి సోమ వారం సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందించే సేవల గురిం చి అడిగి తెలుసుకున్నారు. అన్ని రకాల పరికరాలు ఉన్నాయా లేదా అనేది కొనుగోలు చేసుకుని అన్ని క్రమ పద్ధతిగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డీడీఓ డాక్టర్ మౌనిక, డా క్టర్ సందీప్, డాక్టర్ జగదీష్ ఖన్నా, డాక్టర్ విజయకుమార్ డాక్టర్ రఘు రామన్, హెచ్ఇఓ సోనాజీ, సూపర్వైజర్లు మసుక్ అలీ, లక్ష్మి, హెచ్‌ఏ సత్య నారాయణ, స్టాఫ్ నర్సులు స్వప్న, మరియ, ఫార్మసిస్ట్ లక్ష్మి, ఏఎన్‌ఎంలు సు జాత, పద్మ, కనకదుర్గ, శైలజ, స్వరూప రాణి, ఆదిలక్ష్మి , పుష్ప, డీఈఓ సౌమ్య పాల్గొన్నారు.

ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీవిరమణ అనివార్యం



నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీవిరమణ అనివార్యమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. పోలీస్‌శాఖలో సుదీర్ఘకాలం సేవలందించిన ఇనుగాల పాపిరెడ్డి, ఆర్ఎస్ఐ, ఎండీ జలాలుద్దీన్, ఏఆర్ఎస్ఐ, పోరెడ్డి రాజిరెడ్డి, ఏఆర్ ఎస్ఐ, రాయభారపు శ్రీనివాసులు ఏఆర్ హెడ్ కానిస్టేబుల్‌లు సోమవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలోని కాన్ఫరెన్స్‌హాలులో వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ... ఎన్నో సవాళ్లతో కూడుకున్న పోలీస్ ఉద్యోగం సంపూర్ణంగా పూర్తి చేసి పదవీ విరమణ పొందడం గొప్ప విషయమని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని అన్నారు. అనంతరం రిటైర్ అవుతున్న పోలీసు అధికారులను సత్కరించి, బహుమతులు అందజేశారు. ఓఎస్‌డీ బోనాల కిషన్, రిజర్వు ఇన్‌స్పెక్టర్‌లు నగేష్, శ్రీకాంత్, రత్నం, కిరణ్, జిల్లా పోలీస్ అధికారుల సంఘం నేత యాదిరెడ్డి, పదవీ విరమణ పొందిన వారి కుటుంబ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు జనగామకు తమ్మినేని రాక



నవతెలంగాణ-జనగామ

ప్రజానాయకుడు బొట్ల శ్రీనివాస్ సంస్మరణ సభకు సీపీఐ(ఎం) రాష్ట్రకార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరుకానున్నారు.మంగళవారం పట్టణంలోని ధర్మకంచ సంగారిండ్లచౌరస్తా వద్ద మధ్యాహ్నం12 గంటలకు సంస్మరణ సభ ప్రారం భం కానుంది. ఈ సంస్కరణ సభకు ముఖ్య అతిథిగా సీపీఐ(ఎం) పార్టీ కార్యదర్శి కామ్రేడ్ తమ్మినేని వీరభద్రం, రాష్ట్రకార్యదర్శి వర్గసభ్యులు ఎండి.అబ్బాస్, జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, సీఐటీయూ రాష్ట్ర నాయకత్వం, రాజకీయ పార్టీల నాయకులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు శీనన్న స్నేహితులు పాల్గొననున్నారు.

పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించండి

- **మున్సిపల్ సమావేశంలో కౌన్సిలర్లు**



నవతెలంగాణ-జనగామ

పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణ అధ్వాన్నంగా ఉందని దానిని సక్రమంగా చేపట్టాలని జనగామ మున్సిపల్ కౌన్సిలర్లు కౌన్సిల్లో ప్రస్తావించారు. సోమవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ సమావేశపు హాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున అధ్యక్షతన జనగామ మున్సిపల్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో మొదటగా కౌన్సిలర్ రాంచందర్ మాట్లాడుతూ కుక్కలబెడద ఎక్కువగా ఉందని డబ్బు కేటాయిస్తే కుక్కలను పట్టడం లేదని వెంటనే కుక్కల బెడద లేకుండా చేయాలన్నారు. బిజెపి మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త మాట్లాడుతూ మిషన్ భగీరథ కింద వాటర్ కోసం తవ్విన పైపులైన్ పని పూర్తి తర్వాత ప్యాచ్ వర్కు చేయకపోవడం వల్ల సిసి రోడ్లు దెబ్బతిన్నయని వెంటనే వాటిని మరమ్మతు చేయించాలన్నారు. కౌన్సిలర్ పేర్ని స్వరూప మాట్లాడుతూ ఎజెండా అంశాలలో ఇష్టం ఉన్నవారు ఇష్టం వచ్చినట్టు ఎజెండా అంశాలను పెడుతున్నారని, నేను గతంలో ఎన్నోసార్లు అభివృద్ధి పనులు అడిగిన పెట్టడం లేదని అన్నారు. గుర్రం భూలక్ష్మి మాట్లాడుతూ వార్డులో అండర్ పాస్ పనుల విషయంలో ప్రజలకు చాలా ఇబ్బంది అవుతుందని, గతంలో చాలా సార్లు చెప్పి నిరసన తెలిపిన కూడా పనులు పూర్తిస్థాయిలో కావడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే శానిటేషన్ పనులు సరిగా కావడం లేదని అన్నారు.

సుధా మాట్లాడుతూ నా 3 వ వార్డులో పని చేసే లేబర్ని కలెక్టర్ ఆఫీస్ కు మళ్ళించడం వల్ల వార్డులో శానిటేషన్ పనులు కావడం లేదని, ప్రజలకు అసౌకర్యం కలుగుతుందని, వెంటనే తిరిగి సిబ్బందిని నియమించాలని అన్నారు. సిబ్బంది లేకపోవడం ద్వారా సానిటేషన్ సమస్య అధికంగా అవుతుందన్నారు. ఉడుగుల శ్రీలత మాట్లాడుతూ తమ వార్డులో స్లమ్ ఏరియా ఎక్కువగా ఉంది అని, వాటర్ ప్రాబ్లం ఎక్కువగా ఉంది కాబట్టి మినీ ట్యాంక్ ఏర్పాటు చేయాలని గతంలో కోరిన ఫలితం లేదన్నారు. వార్డులో శానిటేషన్ పనులు అధ్వాన్నంగా ఉన్నాయన్నారు. కౌన్సిలర్ కర్రే శ్రీనివాస్ మాట్లాడుతూ ఎజెండా పంపిన తర్వాత టేబుల్ ఏజెండాలు చాలా పంపడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. ఈ సందర్భంగా సమావేశంలో ప్రవేశపెట్టిన ఎజెండా అంశాలన్నీ ఆమోదింప చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ ఇంజనీర్ మహిపాల్, కౌన్సిలర్లు కో-ఆప్షన్ సభ్యులు మేనేజర్ రాములు, సానిటరీ ఇన్స్పెక్టర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ పాల్గొన్నారు.

పాఠశాలల్లో పెండింగ్ పనులు పూర్తి చేయాలి



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

అమ్మ ఆదర్శ పాఠశాలలుగా ఎంపి కైన వాటిల్లో పెండింగ్ పనులు పూర్తి చేయాలని జిల్లా అకాడమిక్ మానిట రింగ్ అధికారి శ్రీనివాస్ అన్నారు. సో మవారం మండలంలోని తానేదార్ ప ల్లి, ఇప్పగూడెంలోని అమ్మఆదర్శ పాఠ శాలలోని అభివృద్ధి పనులు పరిశీలించారు. ప్రభుత్వం అందించే సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉన్నతంగా చదువుకుని, ఉత్తమ విద్యార్థులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను బోధించి, విద్యార్థులను తీర్చిదిద్దాలని అన్నారు. పాఠశాలల్లో పెండింగ్ లో ఉన్న పనులు దసరా సెలవుల్లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగైతేనే బిల్లులుసకాలంలో అందుతాయన్నారు. ఈకార్యక్రమంలో హెచ్‌ఎంలు సంపత్, రఘుజీ, మల్లారెడ్డి, ఉపాధ్యాయులు అజయ్ కుమార్, దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.

డిపిఓను కలిసిన గణేష్ టౌన్ షిప్‌వాసులు



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లా పంచాయతీ అధికారి నాగపురి స్వరూపను సోమవారం నెల్లుట్ల గ్రామ పరిధిలోని గణేష్ టౌన్‌షి ప్ కాలనీవాసులు ఆదివారం కలెక్టరేట్లోని డిపిఓ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఓ వినతి పత్రం అందజేశారు. మిషన్ భగీరథ నీటి సౌకర్యం కాలనీలో కల్పించాలని, పారిశుధ్య సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ సుధీర్‌రెడ్డి, బూరుగు శ్రీనివాసులు, కుర్రెముల లక్ష్మణ్, నాయిని శ్రీకాంత్, వేముల వెంకన్న, మల్లేశం, నామాల సత్యనారాయణ, జె.సత్యనారాయణ, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులపై దుష్ప్రచారం సరైనది కాదు

టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కానుగంటి రంజిత్‌కుమార్

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

చిల్పూర్ మండలంలోని వడ్డెగూడెం ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులపై కావాలనే దుష్ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్వీ నాయకుని వైఖరి సరైనది కాదని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కానుగంటి రంజిత్ కుమార్ కుమార్ సోమవారం అన్నారు. టిఆర్ఎస్వీ నాయకుడు ప్రభుత్వ విద్యారంగంపై ఉపాధ్యాయులపై అసంబద్ధ ఆరోపణలు చేస్తూ ఉన్నతాధికారులకు తరచూ ఫిర్యాదు చేయడం సబబు కాదన్నారు. ఉపాధ్యాయులు కావాలని రోజు పాఠశాలకు ఆలస్యంగా రారని ఉన్నతాధికారులు చెప్పే పనులు పూర్తిచేసుకుని వెళ్లే సందర్భాలలో కొంత ఆలస్యం అవుతూ ఉంటుందని అన్నారు. ఒకవేళ అసందర్భంగా రోజు ఆలస్యంగా పాఠశాలకు వెళ్లే ఉపాధ్యాయులను శిక్షించాల్సిందే అన్నారు. పాఠశాలల పరిశుభ్రత బాధ్యత ఉపాధ్యాయులది కాదన్నారు అయినప్పటికీ అందుబాటులో ఉన్న అంగన్వాడీ ఆయాలు తాత్కాలికంగా ఉపాధ్యాయులే తమ సొంత డబ్బులు ఇచ్చి నియమించుకున్న వ్యక్తులచే పాఠశాలను శుభ్రం చేయించడం జరుగుతుందన్నారు.

వ్యక్తిగత ఉద్దేశ్యంతోనే తరచూఈలాంటి అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మంగు జయప్రకాష్ , జిల్లాకోశాధికారి టి సుధాకర్ ,జిల్లా కార్యదర్శి చిక్కుడు శ్రీనివాస్, మండల నాయకులు వెంకటరమణ, దేవ్ సింగ్, రవీందర్, ప్రసాద్, ఎం పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ ఆట స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే కడియం



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

బతుకమ్మ వేడుకల ప్రారంభంలో భాగంగా సోమవారం స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి బతుకమ్మ ఆట స్థలాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ ఆడే స్థలంలో ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. పరిసరాల్లో చెత్తా, చెదారం లేకుండా చూడాలని, కాంతివంతమైన దీపాలతో పాటుగా హైమాస్ దీపాలను పకడ్బందీ చేయాలన్నారు. బతుకమ్మ విగ్రహమరమ్మత్తులు చేపట్టాలని సూచించారు. ఆట స్థలంకు వచ్చేదారిలో ఎలాంటి మురుగు లేకుండా చూడాలన్నారు. మహిళాలోకానికి బతుకమ్మ పర్వదిన సందర్భంగా ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ డీఎస్ వెంకన్న, తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ విజయశ్రీ, ఎంపీఓ నర్సింగరావు, పంచాయితీ కార్యదర్శి లింగయ్య, నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, బెలిదే వెంకన్న, నీల గట్టయ్య, ఐలయ్య, మండల అధ్యక్షుడు శిరీష్ రెడ్డి, గన్ను నర్సింహులు, రాజు, తెల్లాకులరామక్రిష్ణ, గట్టు రమేష్, సింగపురం వెంకటయ్య పెసరు సారయ్య, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మానవాళి విముక్తికి మార్క్సిజమే సరైన మార్గం

- **సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి.అబ్బాస్**



నవతెలంగాణ-జనగామ

మానవాళి విముక్తికి మార్క్సిజమే సరైన మార్గమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి.అబ్బాస్ అన్నారు. సోమవారం సీపీఐ(ఎం) కుర్చపల్లి గ్రామ 16 శాఖ మహాసభ మంచాల మల్లేష్ అధ్యక్షతన జరిగింది. దీనికి ముందుగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పార్టీ పతకాన్ని ఆవిష్కరించి మహాసభను ప్రారంభించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా ఎండి.అబ్బాస్ పాల్గొని మాట్లాడుతూ ప్రజా సమస్యల్ని పరిష్కరించడంలో పెట్టు బడిదారి వర్గాలు విఫలం చెందాయని, అందుకే ప్రపంచ ప్రజలు ఎర్రజెండా వైపు చూస్తున్నారని ఇందుకు శ్రీలంక నిదర్శనమన్నారు. పెట్టుబడిదారీ సమాజంలో నిరుద్యోగం దారిద్రం ఆకలి చావులు రోజురోజుకు పెరిగిపోతున్నాయని వాటిని అరికట్టడంలో పాలకవర్గాలు వైఫల్యం చెందారని వారన్నారు. పెట్టుబడుదారులు తను లాభాల కోసం ప్రజలను యుద్ధాల పేరుతో బలిగొంటున్నారని యుక్రెన్ లెబన్ఆన్, పాలస్తీనా దేశాలపై జరుగుతున్న దాడులు ఇందుకు నిదర్శనం అన్నారు. పాలకవర్గాలు ప్రజలపై మోయలేని భారాలు వేస్తూ ప్రజల కొనుగోలు శక్తిని దెబ్బతీస్తున్నారు అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నిత్యావసర వస్తువుల ధరలను పెంచడంలో శ్రద్ధ ప్రజలకు ఉపాధి కల్పించే విధంగా చూపాలన్నారు. ఎర్రజెండా నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారంకోసం అలుపెరుగని పోరా టాలు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందుతుందన్నారు. ఆ దిశగా కుర్చపల్లి శాఖ పార్టీ నాయకత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి ప్రజలకు అందుబాటులో ఉండి పార్టీని అభివృద్ధి పరచడంలో కీలకపాత్ర పోషించాలని వారు సూచించారు. అనంతరం గ్రామ కమిటీ కార్యదర్శిగా మూడవసారి కాసాని పుల్లయ్య ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా పులిగిల్ల నరేష్, తోటకూరి వెంకటయ్య, పులిగిల్ల రాజు, తోటకూరి నరేష్, మంచాల మల్లేష్, వారాలరాజులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, మండల కార్యదర్శి గంగాపురం మహేందర్, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, పొదల నాగరాజ్, సుంచు విజేందర్, కొడపాక యాకయ్య, మునగాల రమేష్, కాసాని ఎంకన్న, మంచాల అయోధ్య, తోకల ఉప్పలయ్య, పులిగిల్ల వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పజలపై భారాలు వేయడం సరికాదు

బచ్చన్నపేట : దేశంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ దేశ సంపదను కార్పోరేట్లకు దోచి పెట్టి ప్రజలపై భారాలు వేయడం ఎండి.అబ్బాస్ సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి.అబ్బాస్ అన్నారు. సోమవారం మండలంలోని చిన్నరాంచర్లలో సీపీఐ(ఎం) గ్రామ 8వ మహాసభ అన్నబోయిన శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశంలో ఆయన హాజరై మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజేపి ప్రజలపై తన నియంతత్వం కొనసాగిస్తుందని విమర్శించారు. దేశంలో మోడీ అధికారంలో ఉన్నంత కాలం అంబానీ, అదానీలే అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఆరు గ్యారెంటీ ల పేరుతో అధికారం కొచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో చిత్తశుద్ధి కనబరచడం లేదన్నారు.హైడ్రా పేరుతో పేదల ఇండ్లను కూల్చడం సరైనది కాదన్నారు. పేదల ఇండ్లు కూల్చేముందు వారికి ప్రత్యామ్నాయ ఉపాధి నివాస గృహలు ఏర్పాటు చేయాలన్నారు.

జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ మాట్లాడుతూ జిల్లాలో నిరుద్యోగ సమస్య చాలా తీవ్రంగా ఉందని నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా పరిశ్రమలు ఏర్పాటు చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించాలని వారు అన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్లస్థలా లకు పంపిణీ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బచ్చన్నపేట మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేయాలని వారు కోరారు. అనంతరం గ్రామ శాఖ కార్యదర్శిగా బుర్రి సుధాకర్,రెండవ శాఖా కార్యదర్శి గ అన్నబోయిన రాజు లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్,మండల కమిటీ సభ్యులు మిన్నలా పురం ఎల్లయ్య,రామగళ్ల అశోక్,నాయకులు, ఐల్లయ్య, బాల్ నర్సయ్య, మనోహర్, నాగరాజు, రవి, భిక్షపతి, కనకయ్య, దయామని, స్వప్నశైలజ, నరసింహ స్వామి, అంజన్ కుమార్, మల్లేశ్, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

అధికారులందరూ అంకితభావంతో పనిచేయాలి : కలెక్టర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

అధికారులందరూ ఎటువంటి పొరపాట్లు జరగకుండా అంకితభావంతో పని చేయాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్‌హాల్లో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులందరితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్‌లోని అన్నిశాఖల వారిగా బయోమెట్రిక్ అటెండెన్స్ కోసం పూర్తి వివరాల నివేదికను సమర్పించాలని స్పష్టం చేశారు. అధికారులందరూ ఫీల్డ్ లెవెల్ సందర్శన తప్పనిసరిగా చేయాలని, పాఠశాలలు, అంగన్వాడీలు, ఆసుపత్రులు, తదితరాలను పర్యవేక్షించాలని, దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అలాగే ఫీల్డ్ విజిట్ నివేదికను ప్రతి నెల 5వ తేది వరకు సీపీఓ ద్వారా సమర్పించాలని సూచించారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న పైలట్ ప్రాజెక్టు కింద డిజిటల్ హెల్త్ కార్డుల సర్వే కోసం మూడు నియోజకవర్గాల వారీగా రెండు/ఒకటి గ్రామాలను/వార్డులను ఎంపిక చేస్తామని, అందుకు తగిన చర్యలు ప్రణాళికాబద్ధంగా రూపొందించుకోవాలన్నారు. ఈసర్వే కొరకు నోడల్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపిడిఓలు, మండల, గ్రామ పత్యేక అధికారులను నియమిస్తామని సూచించారు. అలాగే దసరా తరువాత ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు మొదలవుతున్నందున ముందుగానే అందుకు తగ్గట్లు అన్ని చర్యలు చేపట్టాలని, దీనిపై ప్రత్యేక దష్టి సారించాలని తెలిపారు. ఈ - ఆఫీసు మేనేజ్మెంట్ పై అన్ని శాఖల వారీగా డేటా ఎంట్రీ ఆపరేటర్ లకు, జూనియర్ అసిస్టెంట్ లకు ట్రైనింగ్ ఇవ్వాలని సూచించారు. ఎవరైనా చట్ట విరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడితే చట్ట పరమైన, శాఖ పరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమీక్ష సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీఓలు కొమురయ్య వెంకన్న, జెడ్పీ సీఈఓ సరిత, డీఆర్‌డీఓ వసంత, సీపీఓ ఎల్. శ్రీనివాస్, డీఈఓ రాము, డీపీవో స్వరూప, డీఏఓ రామారావు నాయక్, వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బొట్ల శ్రీనివాస్ సంస్కరణ సభను జయప్రదం చేయండి



నవతెలంగాణ-జనగామ

జనగామ పట్టణ ముద్దుబిడ్డ ప్రజా ఉద్యమాల సారథి ధర్మకంచె ఎర్ర సూర్యుడు జనగామ మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ కార్మిక ఉద్యమ నేత అమరజీవి కామ్రేడ్ బొట్ల చిన్న శ్రీనివాస్ సంస్కరణ సభను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ పిలుపునిచ్చారు. జనగామ పట్టణంలోని గిర్నిగడ్డ సంజయ్ నగర్, అంబేద్కర్ నగర్, ఏసీరెడ్డినగర్, బాణాపురం, సాయి నగర్, జ్యోతి నగర్ ప్రాంతాలలో ప్రచారం చేస్తూ నేడు మంగళవారం పట్టణంలోని ధర్మకంచలో నిర్వహించు బొట్ల శ్రీనివాస్ సంస్మరణ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా జోగు ప్రకాష్ మాట్లాడుతూ జనగామ పట్టణంలోని ధర్మకంచ ముద్దుబిడ్డ బోట్ల శ్రీనివాసు ప్రజలకు చేసిన పనులను, అమాలి, మున్సిపల్ కార్మికులకు, ఇండ్ల స్థలాల కోసం, వార్డులలో ఉన్న సమస్యలను వెలికితీసి వాటి పరిష్కారం కోసం అనునిత్యం అధికారులను ప్రజలను మమేకం చేస్తూ వారి సమస్యలను పరిష్కారంలో ముందువరుసలో ఉండేవాడన్నారు. ఆయన సంస్మరణ సభకు ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు, మేధావులు, విద్యార్థులు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, పందిళ్ళ కళ్యాణి, దేవులపల్లి సౌందర్య, మాదాసుధాకర్, కళ్యాణ్, ఎండి.గౌసియా, ఎండి. నాజియా, బిట్లలక్ష్మి, వసంత, రజిత, మమత, ఉపేంద్ర, కుమారి, తమ్మెడ లక్ష్మి, మల్లమ్మ, సుగుణ, ఎల్లమ్మ బేబీ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ ప్రాథమిక విద్యపై ప్రత్యేక దృష్టి సారించాలి







నవతెలంగాణ-జనగామ

పూర్వ ప్రాథమిక విద్యపై ప్రత్యేక దృష్టి సారించాలి అని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లాలోని శామీర్పేట్‌లో గల రమాదేవి ఫంక్షన్ హాల్ లో జిల్లా సంక్షేమశాఖ ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాకలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సెప్టెంబర్ నెల మొత్తం పోషణ మాసంగా నిర్వహించామని, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు రక్తహీనత బారిన పడకుండా ఈ పోషణ మాసాన్ని నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని సూచించారు. ప్రథమంగా ఆశాలు, ఐసీడీఎస్ సూపర్వైజర్‌లు, సీడీపీవోలు,అంగన్వాడీ టీచర్లు ఇంటింటికీ వెళ్లి సర్వే చేసి పౌష్టికాహారం, ఆరోగ్యం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో పోషణ లోపం ఉన్న పిల్లలను గుర్తించి, సామ్ లో ఉన్న చిన్నారులను మూడు నెలల్లోగా మామ్ లోకి తీసుకురావాలని అన్నారు. మామ్ లో ఉన్న చిన్నారులను సాధారణ స్థితికి తీసుకురావడానికి ప్రతి ఒక్క సూపర్వైజర్ అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి, చిన్నారుల పోషణ పట్ల ప్రత్యేకశ్రద్ధ వహించాలన్నారు. టీఎల్ఎం మెటీరియల్‌ను చక్కగా చేపట్టినందుకు సూపర్వైజర్‌లు, అంగన్వాడీ టీచర్లను అభినందించారు.

అంగన్వాడీల్లో పూర్వ ప్రాథమిక విద్యపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఈ విద్య గురించి పంచాయతీ కార్యదర్శుల సహాయంతో ఇంటింటికీ వెళ్లి చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. అదే విధంగా వివిధ కేంద్రాల్లో న్యూట్రిషన్ గార్డెన్ ల ఏర్పాట్లను పూర్తి చేయాలని తెలిపారు.

అనంతరం చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేశారు. అలాగే గర్భిణీలకు సీమంత వేడుకలను నిర్వహించి, సారె సమర్పించారు. అనంతరం పూర్వ ప్రాథమిక విద్య ప్రణాళిక స్టాల్ ను సందర్శించి, పర్యవేక్షించారు. అదే విధంగా చిరుధాన్యాలు, చిరుధాన్యాలతో చేసిన వివిధ వంటకాలను రుచి చూశారు.పండ్లు, కూరగాయలు, ఆకుకూరల స్టాళ్లను పరిశీలించారు. అనంతరం ఆశా కార్యకర్తల దినచర్య రికార్డులను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూఓ జయంతి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, డీఎంహెచ్ఓ రవీందర్ గౌడ్, జెడ్పీ సీఈవో సరిత, డీఆర్డీఏ వసంత, డీపీఓ స్వరూప, చేనేత, జౌళి శాఖ అధికారిణి చౌడేశ్వరి, ఇతర అధికారులు, సీడీపీవో రమాదేవి, ఏసీడీపీఓ సత్యవతి, ఐసీడీఎస్ సూపర్వైజర్ లు, పోషణ అభియాన్, సఖీ, ఐసిపిఎస్ బృందాలు, అంగన్వాడీ టీచర్లు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

మాతా, శిశు సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కృషి

- **ఎంపీ కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి**





నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

రాష్ట్రంలో మాతా శిశువుల సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కషి చేస్తున్నదని ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం సోమవారం నియోజకవర్గ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ మాసం ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొని మాట్లాడుతూ ప్రతీ ఏటా సెప్టెంబర్ మాసంలో పోషణ మాసంగా నిర్వహిస్తారని అన్నారు. గర్భంలోని శిశువు మొదలు, పుట్టిన తర్వాత కూడా పదిలంగా చూసుకోవాల్సిన బాధ్యత మహిళపై ఉందని, పోషణపై అవగాహన, చైతన్యం కల్గి ఉండాలని అన్నారు. తల్లిపాలే బిడ్డకు శ్రేష్ఠమని తద్వారా పూర్తి పోషణ, పూర్తి ఆరోగ్యం సాధ్యమవుతుందని అన్నారు. పోషకాహారం, రక్తహీనత తదితర అంశాలపై గర్భిణులు, మహిళలకు కిశోర బాల, బాలికలకు అవగాహన కల్పించేందుకు పోషణ మాసంలోనే కాకుండా అంగన్‌వాడీల్లో ఐసిడిఎస్ సిబ్బంది ఎనలేని సేవలు చేస్తున్నారని అన్నారు. రక్తహీనత నుంచి గర్భిణులకు కాపాడేందుకు ప్రత్యేక న్యూట్రిషన్ కిట్లు, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందజేస్తున్నారని చెప్పారు. మహిళా సాధికారత అంటే ఆర్థికంగానే కాకుండా, ఆరోగ్యంసాధికారత ముఖ్యమన్నారు.

ప్రతీ మంగళవారం దగ్గర్లోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా ఆరోగ్య మహిళతో అన్నిరకాల పరీక్షలు నిర్వహిస్తున్నారని అన్నారు. మహిళా ఆరోగ్యం తోనే సమాజం ఆరోగ్యంగా ఉంటుందన్నారు.గర్భిణులు బాలింతలు అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే పౌష్టికాహారంను తప్పక సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఆర్డీఓ డీఎస్ వెంకన్న, తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ విజయశ్రీ, సీడీపీఓ ఫ్లోరెన్స్, ప్రభుత్వాసుపత్రి సూపరింటెంట్ డా. సంధ్య, వైద్యులు జనార్ధన్, సంధ్య, మాజీ ప్రజాప్రతినిధులు గుజ్జరి రాజు, గన్ను నర్సింహులు, రజాక్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



నవ తెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని, పెండింగ్ లో ఉన్న మిగిలిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పాలకుర్తి మండలం హట్య తండా, ముస్కోలగూడెంకు చెందిన కె. బుచ్చిరెడ్డి, కె. సోమ నర్సయ్య రెవెన్యూ శాఖకు సంబంధించి భూమి సర్వే నెంబర్ తప్పుగా పడిన విషయం గురించి సంబంధితపత్రాలతో దరఖాస్తు చేశారు. ఎర్రగొల్లపహాడ్ గ్రామం, జనగామ మండలానికి చెందిన చిర్రమల్లికాంబ, రెవెన్యూ శాఖకు సంబంధించి తమ సొంతభూమిలో అక్రమంగా వేసిన బోరు బావిని సీజ్ చేయుట గురించి తగిన చర్యలు తీసుకొనుట కోసందరఖాస్తు అందజేశారు. జిల్లా కేంద్రంలోని గణేష్ వీధికి చెందిన కొంగ శ్రీనివాసరావు, నాణ్యత లేని డ్రైనేజీ కట్టడాలను నిలిపి, నాణ్యమైన కట్టడాలను కట్టించుట గురించి ఆర్జీ ద్వారా కోరారు. బొమ్మకూరు గ్రామం, నర్మేట మండలానికి చెందిన గ్రామస్తులు చింతలకుంట చెరువు ఊరికి ఆనుకొని ఉంటది. ఈ చెరువు విస్తీర్ణంపెంచి నీరు నిల్వ ఉండేలా చేయుట, అలాగే బుడంచకుంట చెరువు కబ్జాకు గురికాకుండా విస్తీర్ణం పెంచుట కోసం వినతిపత్రం అందజేశారు. జీడికల్లు గ్రామం, లింగాల ఘనపురం మండలానికి చెందిన కె.మాధవి, ఇళ్లు నిర్మించుట కొరకు ఆర్థిక సహాయం గురించి అర్జీ చేశారు. ఇలా తదితర సమస్యలపై నేడు (47) దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు.

అదేవిధంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాల సంబంధిత తహసిల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, వాటి పరిష్కారంలో వేగంపెంచి, త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డిఓలు కొమురయ్య, వెంకన్న, డిఆర్‌డిఓ వసంత, డిఈఓ రాము, జిల్లా పౌరసరఫరాల అధికారిణి, డిబ్ల్యూఓ జయంతి, డిఎఓ , వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు తదితరలు పాల్గొన్నారు.

జనగామలో ఘోర రోడ్డు ప్రమాదం

బస్సు బోల్తా - పలువురికి తీవ్ర గాయాలు, ఒకరి పరిస్థితి విషమం



నవతెలంగాణ-జనగామ

జనగామ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ప్రైవేట్ బస్సు బోల్తా పడటంతో పలువురు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. జనగామ మండలం యశ్వంతపూర్ వద్ద వరంగల్ జాతీయ రహదారిపై ప్రయివేట్ బస్సు బోల్తా పడింది. రన్నింగ్‌లో బస్సు టైర్ ఒక్క సారిగా పేలడంతోనే అదుపుతప్పి బస్సు బోల్తా పడినట్లు తెలిసింది. బస్సు బెంగళూరు నుంచి వరంగల్‌కు వెళుతుండగా ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటన బస్సులో ప్రయాణిస్తున్న ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా, 23 మందికి స్వల్ప గాయాలయ్యాయి.వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాతులను జనగామ జిల్లా ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. కాగా, బస్సు బోల్తా పడటంతో సుమారు కిలోమీటర్ మేర భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
మంగళవారం అక్టోబర్ 01, 2024 www.navatelangana.com

డిజిటల్ ఎక్స్‌రే మిషన్‌ని ప్రారంభించిన ఎమ్మెల్యే మురళీనాయక్

నవతెలంగాణ-గూడూరు



మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఎక్స్‌రే డిజిటల్ యంత్రాన్ని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ సోమవారం ప్రారంభించారు. నెక్కొండ మండల కేంద్రానికి చెందిన సంపత్‌రెడ్డి, శేఖ్యరెడ్డిల సహకారంతో ఏర్పాటు చేసిన డిజిటల్ ఎక్స్‌రే యంత్రాన్ని ప్రారంభిం చారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏజెన్సీ ప్రజలకు సౌకర్యంగా ఎక్స్‌రే యంత్రం ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని సంపత్ రెడ్డి దంపతులకు అభినందనలు తెలిపారు. ఈఅవకాశాన్ని ఏజెన్సీ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం గూడూరు మండల కేంద్రంలోని పలువురు బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శించారు. ఈకార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా వైద్య విధాన పరిషత్ డీసీహెచ్ ఎస్.వెంకట్ రాములు, గూడూర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్ డాక్టర్ వీరన్న, వైద్యులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వాంకుడోత్ కొమ్మాలు, మండల పార్టీ అధ్యక్షులు చిట్టి వెంకన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి. జిల్లా యూత్ నాయకులు చంటి స్వామి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అక్టోబర్ 2నుండి కేవీపీఎస్ వసంతాల ఆవిర్భావ వేడుకలు

కేవీపీఎస్ జిల్లా కమిటీ పిలుపు

నవతెలంగాణ-మహబూబాబాద్

1998 అక్టోబర్ 2న సామాజిక ఉద్యమ సారధి కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కేవీపీఎస్ ఆవిర్భవించి నేటికి 26 వసంతాలను పూర్తయిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, మండల, జిల్లా కేంద్రాలలో అక్టోబర్ 2 నుండి 5 వరకు కేవీపీఎస్ జెండాలను ఎగురవేస్తూ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలని కేవీపీఎస్ జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. సోమవారం ఈమేరకు కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డేలా రామ్మూర్తి ఒక ప్రకటన విడుదల చేశారు. వారు మాట్లాడుతూ ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన లక్ష్యాల సాధన కోసం, అంటరానితనం కులవివక్ష వ్యతిరేకంగా ఒక చారిత్రాకవసరంగా కేవీపీఎస్ ఏర్పడిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కుల వివక్ష అంటరానితనంపై వందలాది గ్రామాల్లో వేలాది మంది కార్యకర్తలచే సర్వేలు, అధ్యయనాలు నిర్వహించి సుమారు 128 రకాల కుల వివక్ష రూపాలను వెలికి తీసిందన్నారు. వందల సంఘాలను ఐక్యం చేసిందని చెప్పారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఏర్పాటు కోసం దశలవారి పోరాటాలు నిర్వహించి జస్టిస్ పున్నయ్య కమిషన్ సాధించిన ఘన చరిత్ర కేవీపీఎస్‌కు ఉందన్నారు. సంఘం ఏర్పడి 26 వసంతాలు అవుతున్న సందర్భంగా అక్టోబర్ 2 నుండి 5 వరకు జెండావిష్కరణలు జరపాలని వారు పిలుపునిచ్చారు.

ఈనెల 3న డిస్టిక్ మీట్ సెలక్షన్స్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఈ నెల 3వ తేదీన గురువారం పదవ తెలంగాణ స్టేట్ జూనియర్ అథ్లెటిక్ చాంపియన్‌షిప్ కొరకు మానుకోట ఎన్టీఆర్ స్టేడియంలో డిస్టిక్ మీట్ నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ జిల్లా కార్యదర్శి బాస నాగమణి ఒక ప్రకటనలో తెలిపారు. డిస్టిక్ మీట్ నిర్వహించి అందులో సెలెక్ట్ అయిన బాల బాలికలను అక్టోబర్ 7 నుండి 8 తేదీలలో హనుమకొండలోని జేఎన్ఎస్ స్టేడియంలో జరగబోయే 10వ తెలంగాణ స్టేట్ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ కొరకు సెలక్షన్స్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 14, 16, 18, 20, సంవత్సరాల లోపు బాల బాలికలు చాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొనాలని, ఎమ్మార్వో ద్వారా జనన ధ్రువీకరణ పత్రం, ఎస్ఎస్‌సీ మెమో తీసుకుని ఉదయం 9 గంటలకు హాజరు కావాలని తెలిపారు. పూర్తి వివరాలకు 9052670288 మొబైల్ నెంబర్ లో సంప్రదించాలని నాగమణి తెలిపారు.

ఎంజేపీ పాఠశాలల తనిఖీ..

నవతెలంగాణ-మహబూబాబాద్



మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ కాలేజ్ గుమ్మడూర్, పత్తి పాక రోడ్, మంగళ్ కాలనీ, యూపీ ఎస్సీ మహబూబాబాద్‌లోని వంట శాల, భోజనశాలను వైద్య ఆరోగ్య శాఖ సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డే బోయిన శ్రీనివాస్ తనిఖీ చేశారు సోమవారం ఆయన వైద్యాధికాలతో కలిసి వంటశాలను, డైనింగ్ హాల్‌ను పరిశీలించి పరిశుభ్రత పాటించాలని తెలిపారు. అలాగే వంటగదిని శుభ్రపరచుకోవాలని ఈగలు వాలకుండా చూడాలని శుభ్రమైన వేడి ఆహార పదార్థాలను పిల్లలకు అందించాలని సూచించారు. బాగా ఉడికించి పెట్టాలని అలాగే నాణ్యత ఉన్న కూరగాయలను ఉపయోగించాలన్నారు. డ్రైనేజీ పరిశీలించి శుభ్రపరచుకోవాలని, స్టోర్ రూమ్ ను పరిశీలించి వస్తువులన్ని శుభ్రంగా ఉండాలన్నారు.

సిబ్బంది ఆరోగ్యమే మా ధ్యేయం

మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, కమిషనర్ శాంతి కుమార్

కౌన్సిల్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం

నవతెలంగాణ-తొర్రూరు



మున్సిపల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో సోమవారం మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ ఆఫీసు, శానిటేషన్ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా చైర్మన్ రామచంద్రయ్య, కమిషనర్ శాంతికుమార్ లు మాట్లాడుతూ సఫాయి అన్న సలాం అన్న సఫాయి అమ్మ సలాం అమ్మ అనే నినాదంతో ప్రతిరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు నిత్యం శానిటేషన్ పనుల్లో నిమగ్నమై ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలలోనూ వారి ప్రాణాలను సైతం లెక్క చేయకుండా మున్సిపల్ సిబ్బంది కృషి చేశారన్నారు. పట్టణంలో మురికికాలువలో, రోడ్లపై ఉన్న చెత్తను పట్టణాన్ని శుభ్రం చేస్తున్న వారి ఆరోగ్యం పట్ల కౌన్సిల్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని అందులో భాగంగానే మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మీఇంట్లో వెళ్లే చెత్తను రోడ్లపై మురికికాలువలో వేయకుండా మా మున్సిపల్ శానిటేషన్ సిబ్బందికి అందచేసి వారిని గౌరవించాలని కోరారు. మేము అడగ్గానే మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసిన మెడికల్ సిబ్బందికి, వైద్య బృందానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, కౌన్సిలర్ గుగులోత్ శంకర్, నాయకులు దొంగరి శంకర్, బిజ్జాల అనిల్, పేర్ల జంప, తూర్పాటి రవి, మేనేజర్ కట్టస్వామి, హెల్త్ అసిస్టెంట్ రాజు, వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుని ప్రభుత్వం ఆదుకోవాలి

కార్మికుడు అమిన్‌సాబ్‌ను పరామర్శించిన ప్రజా సంఘాలు

నవతెలంగాణ-మరిపెడ



మరిపెడ మండలం బురహాన్‌పురం గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు షేక్ అమిన్‌సాబ్ అనారోగ్య కారణాలతో అనుకోకుండా ఆపరేషన్ అయిందన్నారు. .అతను పనికి పోయే పరిస్థితిలో లేరని ప్రభుత్వం వారిని ఆదుకోవాలని బీసీ డబ్ల్యూ ఎఫ్ (సీఐటీయూ) జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య, సీఐటీయూ జిల్లా సహా కార్యదర్శి దుండి వీరన్నలు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం బురహాన్‌పురం గ్రామంలో ఆయనను ప్రజా సంఘాల నాయకులు పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని ఓదార్చారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించి అతనికి వైద్య ఖర్చుల డబ్బులు వచ్చే విధంగా చూడాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య బీసీడబ్ల్యూఎఫ్ (సీఐటీయూ) మండల నాయకులు జినక సైదులు, బుస్సాక ముత్తయ్య మాగ్బుల్, సూరబోయిన భిక్షం, మిడతపల్లి ఎల్లయ్య, తప్పెట్ల కిరణ్, బానోతు శంకర్, తదితరులు ఉన్నారు.

మహిళల భద్రత కోసమే షీ టీమ్స్

ఎస్సై సునంధ

నవతెలంగాణ-మహబూబాబాద్



మహిళలు, విద్యార్థినిలు బాలికల రక్షణ కోసం షీటీమ్స్ నిరంతరం పనిచేస్తున్నాయని షీ టీం ఎస్సై సునంద అన్నారు. సోమవారం మహబూబాబాద్ లో పులిపాటి ప్రసాద్ ఒకేషనల్ జూనియర్ కాలేజీలో విద్యార్థినిలకు మహిళల రక్షణ పై అవగాహన సమావేశం నిర్వహించగా ఎస్సై సునంద మాట్లాడారు. మహిళల భద్రత, రక్షణ, ర్యాగింగ్ హ్యూమన్ ట్రాకింగ్, సైబర్ నేరాలు, డ్రగ్స్ మత్తుమందు నివారణ కోసం షీ టీమ్స్ పనిచేస్తున్నాయని తెలిపారు. ఈకార్యక్రమంలో భాగంగా టీ-సేఫ్ యాప్ గురించి వివరిస్తూ దీనినే క్లుప్తంగా ట్రావెల్ సేఫ్ అని పిలుస్తారని, ఈ యాప్ ను ప్రతి ఒక్కరు డౌన్‌లోడ్ చేసుకొని ఉపయోగించుకోవాలని వివరించారు. స్మార్ట్ ఫోన్ లేని వాళ్ళు ప్రయాణానికి ముందు 100కు డయల్ చేసి ఐవిఆర్ ద్వారా 8 నెంబర్ ని క్లిక్ చేసి వివరాలను తెలియజేస్తే మానిటరింగ్ స్టార్ట్ అవుతదని, మన యొక్క లొకేషన్ ను సెల్ టవర్ ఆధారంగా పోలీసులు గుర్తిస్తారన్నారు. రిక్వెస్ట్ పెట్టాక ప్రతి 15 నిమిషాలకు ఫోన్ ఆటోమేటిక్ సేఫ్టీ మెసేజ్ లేదా కాల్ వస్తుందన్నారు వాటికి స్పందిస్తే మనం సురక్షితంగా ఉన్నామని పోలీసులు ధ్రువీకరించుకుంటారని లేదంటే లొకేషన్ ఆధారంగా పోలీసులు మనం ఉన్న చోటుకు వచ్చేస్తారని విద్యార్థిని విద్యార్థులకు టీ-సేఫ్ యాప్ గురించి క్లుప్తంగా వివరించారు. ఈకార్యక్రమం నందు షీ టీమ్స్ సిబ్బంది ఎఎస్సై ఆనందం, అరుణ, పార్వతి రమేష్ , భరోసా సెంటర్ లీగల్ అడ్వయిజర్ సాహితీ మేడం భరోసా సపోర్టు పర్సన్ బేబీ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ సుప్రజలు పాల్గొన్నారు.

బీజేపీ మతోన్మాద విధానాలపై పోరాటాలు చేయడమే సీపీఐ(ఎం) లక్ష్యం..



సీతంపేట శాఖ మహాసభలో జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్

నవతెలంగాణ-గార్ల:

బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద విధానాలను ప్రతిఘటిస్తూ ఉద్యమాలు చేయడమే సీపీఐ(ఎం) లక్ష్యమని సిపిఎం జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని సీతంపేట గ్రామంలో గడ్డిపాటి రాజారావు అధ్యక్షతన సోమవారం నిర్వహించిన శాఖ మహాసభలో శ్రీనివాస్ మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చాక మతోన్మాద విధానాలను ప్రజల మెదడులోకి ఎక్కిస్తూ ఏ ఆహారం తినాలో కూడా వాటి మీద ఆంక్షలు విధించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. అనేక రాష్ట్రాలలో మహిళలపై దాడులు, అత్యాచారాలు పెరిగిపోతున్న కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నిరేత్తినట్లు వ్యవహరిస్తుందని, మహిళలకు రక్షణ చట్టాలను పటిష్టంగా అమలు చేయడంలో మోడి ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్తూ ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ముందుగా పార్టీ జెండాను సీనియర్ నాయకులు పైసా భీక్షంరెడ్డి ఎర్రజెండాను ఎగురవేశారు. ఈసభలో మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, జిల్లా నాయకులు భూక్య హరి, మండల నాయకులు విపి వెంకటేశ్వర్లు, ఎ.సత్యవతి, నాయకులు ఎ.రామకృష్ణ, వశ్యా అశోక్, ఉపేందర్, నాగరాజు, నమ్మి, బుజ్జి, నరసింహారావు తదితరులు ఉన్నారు.

శాఖ కార్యదర్శిగా కైబాబు ఎన్నిక

సీపీఐ(ఎం) సీతంపేట గ్రామ శాఖ కార్యదర్శిగా ధారావత్ కైబాబును ఆదివారం జరిగిన శాఖ మహాసభలో సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా కై బాబు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి శాఖ కార్యదర్శిగా ఎంపిక చేసిన జిల్లా మండల నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ విధానాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

పేదలను విస్మరిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

తట్టుపల్లి గ్రామ శాఖ సీపీఐ(ఎం) మహాసభలో జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్

నవతెలంగాణ -కురవి



కార్పొరేట్ శక్తులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఊడిగం చేస్తూ పేదలను విస్మరిస్తున్నారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను విమర్శించారు. సోమవారం తట్టుపల్లి గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ 10వ మహాసభలు కామ్రేడ్ కొల్లూరు సత్యం, కామ్రేడ్ నక్క ఉప్పలయ్యల అధ్యక్షతన జరిగింది. ఈమహాసభలకు సీపీఐ(ఎం) పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి కాంగ్రెస్ ప్రభుత్వాలు పెద్దలకు అనుకూలమైనటువంటి నిర్ణయాలు చేస్తూ పేదలను విస్మరిస్తున్నారని విమర్శించారు. దేశంలోని మతోన్మాద శక్తులు బిజెపి దాని అనుబంధ సంఘాలు అధికారంలో ఉండటం వల్ల మైనార్టీ మతాలపై రోజురోజుకు తీవ్రమైన దాడులు పెరుగుతున్నాయన్నారు. పెట్టుబడిదారులకు అనుకూలమైన ఆర్థిక విధానాలను అమలు చేస్తూ దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో అధికారములోకి వచ్చిన కాంగ్రెస్ ఏ ఒక్క హామీని కూడా అమలు చేయడంలో అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నాయని అత్యంత నిరుపేదలైన వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ.12వేలు ఇస్తామని చెప్పి అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని, విద్యా ఉద్యోగ నియమకాలను పూర్తి చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నప్పటికీ ఏ ఒక్క హామీని కూడా సక్రమంగా అమలు చేయలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రూ.2లక్షల రుణమాఫీ తక్షణమే చేయాలన్నారు. ఈమహాసభలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు ప్రజానాట్య మండల జిల్లా కార్యదర్శి నక్క సైదులు, మండల కార్యదర్శి మలేడి కోటయ్య, తట్టుపల్లి గ్రామ కార్యదర్శి పోతుగంటి మల్లయ్య, కొంపల్లి వీరయ్యయాదవ్, భిక్షం, గుంతలు అమ్మ, బొమ్మని సుశీల, కొల్లూరు ఉపేంద్ర, ప్రజానాట్యమండలి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

ఎర్రజెండా స్ఫూర్తితో సమస్యల పరిష్కారానికై ఉద్యమించాలి..



సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్ణపు సోమయ్య

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజలకు అండ పేద ప్రజల పెన్నిధి ఎర్రజెండా స్ఫూర్తితో సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్ణపు సోమయ్య పిలుపునిచ్చారు. సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్టేషన్ రోడ్డు హనుమంతునిగడ్డ పార్టీ 8వ శాఖ మహాసభలు కస్తూరి చంద్రమౌళి కొడుపుగంటి వెంకన్న అధ్యక్షతన జరిగాయి. ఈమాసభలకు ముఖ్యఅతిథిగా సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్ణపు సోమయ్య పాల్గొని మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే సీపీఐ(ఎం) పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు అంకిత భావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు రానున్న రోజుల్లో సీపీఐ(ఎం)పార్టీని వార్డుల్లో బలోపేతం చేసి ప్రభుత్వాలు చేసే ప్రజావ్యతిరేక విధానాలకు పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని అందుకు సీపీఐ(ఎం) పార్టీని ప్రజలు ఆదరించాల్సిందిగా కోరారు. ముందుగా సీపీఐ(ఎం) పార్టీ అరుణాపతాకాన్ని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు వెలిశాల బ్రహ్మాచారి ఎగురవేశారు. ఈమధ్యకాలంలో అమరులైన వారికి రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపాన్ని సీపీఐ(ఎం) పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు అన్ని శ్రీనివాస్ రెడ్డి తెలియజేశారు. నిర్మాణాన్ని సభ్యుల పని విధానాన్ని సీపీఐ(ఎం)పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి చర్చించారు. నూతన కార్యదర్శిగా మామిండ్ల నరసింహారావు, సహాయ కార్యదర్శిగా కొండపర్తి సత్యనారాయణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కమిటీ సభ్యులు కుమ్మరి కుంట్ల నాగన్న, కలకోట మోహన్‌రావు, చింతల భిక్షపతి, కోటి వెంకట్రావు, పాక బసవయ్య, సారంగం రామ్మూర్తి, ఆర్యంపుల రాములు పాల్గొన్నారు.

వెల్ఫేర్ బోర్డు సాధన కై హమాలీలు ఐక్యంగా పోరాడాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్

నవతెలంగాణ-బయ్యారం:



ప్రజా పంపిణీ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న హమాలీ కార్మికుల సంక్షేమం కోసం పాలకులు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసేదాకా ఐక్యంగా పోరాడాలని హమాలీలకు సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని వేజెళ్ళ సైదులురావు భవనంలో బయ్యారం, కారుకొండ హమాలీ శాఖల మహాసభలు నిర్వహించారు. ఈమహాసభల్లో ఉపేందర్ పాల్గొని ప్రసంగిస్తూ అనేక రకాల నిత్యవసర వస్తువులను ఎగుమతి, దిగుమతి చేస్తూ సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్న వివిధ రకాల హమాలీ కార్మికులను ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. హమాలీ కార్మికులందరికీ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, 55సంవత్సరాలు నిండిన హమాలీ కార్మికులకు రూ.పదివేల పెన్షన్ ఇవ్వాలని, ప్రమాదంలో చనిపోయిన వారికి రూ.పది లక్షలు, సహజ మరణం చెందిన వారికి రూ.ఐదు లక్షల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇండ్లు లేని వారికి ఇంటి స్థలంతో ఇంటి నిర్మాణానికి రూ.15 లక్షలు ఇవ్వాలని కోరారు. ఈసమస్యల పరిష్కారానికి రానున్న కాలంలో మరిన్ని పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం బయ్యారం శాఖ కార్యదర్శిగా పతంగి పురుషోత్తం, కారుకొండశాఖ కార్యదర్శిగా బాణోత్ శ్రీనులను ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకున్నారు. ఈమహా సభల్లో సీఐటీయూ మండల కన్వీనర్ వల్లాల వెంకన్న, మోహన్, బాబు లాల్, హనుమంతు, పెంటయ్య, రామిరెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు వేస్తామని ఇచ్చిన హామీని ఎమ్మెల్యే నిలబెట్టుకోవాలి

సీపీఐ(ఎం) తొర్రూరు మండల కార్యదర్శి ఎండీ యాకూబ్

నవతెలంగాణ- తొర్రూర్‌రూరల్

పాలకుర్తి ఎమ్మెల్యే కపూర్య తండాకు రోడ్డు వేస్తామని ఇచ్చిన హామీని తక్షణమే నిలబెట్టుకోవాలని సీపీఐ(ఎం) తొర్రూరు మండల కార్యదర్శి ఎండీ యాకూబ్ డిమాండ్ చేశారు. సోమవారం కపూర్య తండా సీపీఐ(ఎం)శాఖ ప్రథమ మహాసభ శాఖ సభ్యులు ధరావత్ రవి, ధరావత్ వెంకన్న అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా సీపీఐ(ఎం) పార్టీ జెండాను సీనియర్ సభ్యురాలు ధరావత్ భద్రమ్మ ఆవిష్కరించారు. ఈప్రథమ మహా సభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎండీ.యాకూబ్ మాట్లాడుతూ కొమ్మనపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఉన్న కపూర్యతండాకు రోడ్డు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో కూడా పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న సందర్భంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మొట్టమొదటిగా కపూర్య తండాకు రోడ్డు మంజూరు చేస్తానని చెప్పి తొమ్మిది నెలలు గడుస్తున్నా నేటికి రోడ్డు మంజూరు చేయకుండా హామీని గాలికి వదిలేయడం ఎంత వరకు సమంజసంమని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి స్పందించి కపూర్య తండాకు తక్షణమే రోడ్డు మంజూరు చేయాలని కోరారు. అనంతరం శాఖ నూతన కమిటీని సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ధరావత్ యాకన్నను ఎన్నుకున్నారు.



ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) తొర్రూరు పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య, నాయకులు పున్నం సారయ్య, ధరావత్ లాలు, గుల్యా, బిచ్చ, ధరావత్ స్వామి, ధరావత్ సీతమ్మ, యాకమ్మ, కౌసల్య, కవిత, సుశీల, భూక్య వెంకన్న, సురేందర్, సోమ్లు, నరసింహ, వెంకటేష్, ప్రవీణ్, వెంకన్న, రవి, శ్రీను, సమ్మక్క, తదితరులు పాల్గొన్నారు.

నీట్‌లో మెడికల్ సీట్ సాధించిన బిజ్జాల త్రిష్మిత

నవతెలంగాణ-తొర్రూరు



దేశ వ్యాప్తంగా మెడికల్ కాలేజీ లలో సీట్ల భర్తీ కి నిర్వహించిన అర్హత పరీక్ష ఫలితాలు వెలువడినాయి. ఈ నీట్ పరీక్షలో తొర్రూర్ పట్టణానికి చెందిన బిజ్జాల సుధీర్- రాధిక ల కూతురు బిజ్జాల త్రిష్మిత నీట్ పరీక్ష లో 653 (98.95శాతం)మార్కులు సాధించి తెలంగాణా విభాగం లో 286 ర్యాంకు సాధించింది. ఆన్ లైన్ లో సీట్ల భర్తీ లో ఓయూ పరిధిలోని ఉస్మానియా మెడికల్ కాలేజీ లో సీటు పొందినట్లు తల్లిదండ్రులు తెలిపారు. ఈసందర్భంగా త్రిష్మితను తల్లిదండ్రులు, బంధువులు, స్నేహితులు అభినందించారు.



ఎంపీడీవో వేధింపులు భరించలేక.. కార్యదర్శి ఆత్మహత్యాయత్నం

సయమానికి అడ్డుకున్న భర్త

కార్యాలయంలో ఎంపీడీవోను నిలదీసిన వైనం

విధులకు హాజరైనా ఎంపీడీవో వేధిస్తోంది: కార్యదర్శి సరిత

నవతెలంగాణ-మరిపెడ:

ఎంబీ చేయడానికి డబ్బులు ఇవ్వలేదని.. విధులకు రెగ్యులర్ గా హాజరైనా, హాజరుకావడం లేదని ఎంపీడీవో తనని వేధింపులకు గురిచేస్తోందని పంచాయతీ కార్యదర్శి ఇంటి వద్ద ఆత్మహత్యాయత్నం చేయగా సమయానికి భర్త చూసి సదరు పాయిజన్ బాటిల్‌తో కార్యాలయానికి చేరుకుని ఎంపీడీవోను నిలదీశాడు. ఈసంఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలో సోమవారం జరిగింది. బాధిత కార్యదర్శి బానోత్ సరిత, ఆమె భర్త గణేష్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గాలివారిగూడెంలో పంచాయతీ కార్యదర్శిగా ప్రతి రోజు విధులకు హాజరవుతున్నా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నావంటూ ఎంపీడీవో వేధిస్తోందన్నారు. గ్రామంలో పనుల తాలూకా రూ.23వేలు ఎంబీ చేయాలని అడుగగా తనకు రూ.4వేలు ఇస్తేనే చేస్తానంటూ ఎంపీడీవో ఒత్తిడి చేస్తోందని బాధితురాలు తెలిపింది. అయితే గతంలో కూడా తన వద్ద రూ.5వేలు తీసుకుందని అవి ఇవ్వక పోగా పనుల తాలూకు ఎంబీకి సంబంధించి డబ్బులు ఇవ్వాలని అడుగుతోందన్నారు. నగదు ఇవ్వక పోవడంతో కొంతకాలంగా విధులకు హాజరవుతున్నా హాజరుకావడం లేదంటూ వేధింపులకు గురిచేస్తుందంటూ వాపోయింది. ఈవిషయమై ఎంపీడీవో విజయ వివరణ కోరగా తాను డబ్బులు డిమాండ్ చేయలేదన్నారు. ఆమె విధులకు సక్రమంగా హాజరు కాకపోవటంతో అడిగానన్నారు. అదే విధంగా ఎంపీవో సోమ్లాను కార్యదర్శి విధుల పట్ల వివరణ కోరగా గాలివారిగూడెం కార్యదర్శి సరిత సోమవారం విధులకు హాజరైనట్లు తెలిపారు.

మొండి బకాయిల పేరుతో వసూళ్లు..?

న్యాయం చేయాలని ఎస్‌బీఐ బ్యాంకు ఎదుట బాధితుల నిరసన

లోన్ అకౌంట్ రెన్యూవల్ చేయాలని లూనావత్ సుశీల దంపతుల వేడుకోలు

నవతెలంగాణ - మరిపెడ



రుణమాఫీ చేసి రెన్యూవల్ చేయాలని ఆదేశించినా బ్యాంకు అధికారులు పట్టించుకోవడం లేదని, రుణమాఫీ తాలూకా వడ్డీ పైసలు కట్టించుకున్నాకా ఇప్పుడు మొండి బకాయి అంటూ రెన్యూవల్ చేయకుండా తిప్పుకుంటున్నారని మరిపెడ మున్సిపాలిటీలో నామ్లా తండాకు చెందిన లూనావత్ సుశీల దంపతులు వాపోయారు. ఈ మేరకు సోమవారం స్థానిక ఎస్‌బీఐ బ్యాంకు ఎదుట నిరసన వ్యక్తం చేశారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం నామ్లా తండాకు చెందిన లూనావత్ సుశీల దంపతులు క్రాప్ లోను రూ.1.15లక్షలు కాగా ప్రభుత్వం సదరు రుణాన్ని మాఫీ చేసింది. అనంతరం వడ్డీ రూ.19వేలు చెల్లించాలని, రెన్యూవల్ చేస్తామని చెప్పగా సదరు నగదు చెల్లించారు. అనంతరం లోను అకౌంటు రెన్యూవల్ చేయమని అడుగగా మొండి బకాయి కింద పడిందని మరోసారి కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని బ్యాంకు అధికారులు సూచించారని బాధితులు తెలిపారు. ముందు వడ్డీ చెల్లించమని చెప్పి.. కట్టాకా మొండి బకాయి అంటూ రెన్యూవల్ చేయడం లేదని ఆరోపించారు. ఎన్ని సార్లు తిరిగినా పట్టించుకోవడం లేదని, కొత్తగా దరఖాస్తు చేసుకోవాలంటున్నారని వాపోయారు. అయితే బ్యాంకులో దళారుల బెడద ఎక్కువైందని, కాసులు ఇస్తేనే లోన్లు ఇస్తున్నారంటూ ఆరోపించారు. వెంటనే తమ ఖాతా రెన్యూవల్ చేయాలని డిమాండ్ చేశారు. వారి వెంట లూనావత్ రమేష్ తదితరులున్నారు.

అనారోగ్యంతో మహిళా మృతి

నివాళులర్పించిన ఎమ్మెల్యే, నాయకులు

నవతెలంగాణ -ఇనుగుర్తి



ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డీసీసీ ఎస్సీ సెల్ మాజీ ఉపాధ్యక్షుడు గుజ్జునూరి బాబురావు భార్య రామ తార(46) సోమవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలు సుకున్న ఎమ్మెల్యే మురళీనాయక్, కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు కురెళ్ళి సతీష్, గ్రామ శాఖ అధ్యక్షుడు గంజి రాజేందర్ రెడ్డి, తమ్మడపల్లి కుమార్, దార్ల రామ్మూర్తి, కదిరే జగన్‌లు రామతార పార్థివదేహానికి నివాళులర్పించారు.

బస్సు, ద్విచక్ర వాహనం ఢీ.. ఒకరు మృతి..

నవతెలంగాణ-బయ్యారం:

మహబూబాబాద్ జిల్లా విద్యాభారతి పాఠశాల బస్సు, ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమ వారం మండలంలోని గౌరారంలో చోటుచేసుకుంది. ఈసంఘటనలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న మండలంలోని గౌరారం గ్రామానికి చెందిన సింగర బోయిన కృష్ణ (41) మృతి చెందినట్లు స్థానికులు తెలపారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు ద్విచక్ర వాహనం పై మహబూబాబాద్‌కు వెళుతుండగా, వెనుక నుండి విద్యాభారతి ప్రయివేటు బస్సు ప్రమాదవశాత్తు బలంగా ఢీ కొనడంతో కృష్ణ మృతి చెందినట్లు తెలిపారు. కృష్ణ మృతితో ఆ కుటుంబంలో విషాదం నెలకొంది. ఈసంఘటనపై స్థానిక ఎస్సై తిరుపతిని వివరణ కోరగా బాధితుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మెగా హెల్త్ క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-తొర్రూరు



అక్టోబర్ 4న తొర్రూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే మెగా హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ వైద్యులు లయన్ డాక్టర్ కుందూరు రాజేందర్ రెడ్డి కోరారు. సోమవారం అధ్యక్షులు నవీన్ కుమార్ అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో గత జనరల్ బాడీ సమావేశం నుండి ఇప్పటివరకు చేసిన సేవా కార్యక్రమాలను, ఆర్థిక నివేదికను చర్చించారు. ఇకముందు కూడా ఇదేవిధంగా అందరి సహాయ సహకారాలు ఉండాలని హాజరైన సభ్యులను కోరారు. లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు వారి ఆధ్వర్యంలో నిర్వహించబోయే మెగా హెల్త్ క్యాంపుకు డాక్టర్ కె యాదగిరి రెడ్డి చైర్మన్‌గా, డాక్టర్ కిరణ్ కుమార్ కో చైర్మన్‌లుగా వ్యవహరిస్తారని తెలిపారు. ఈమెగా హెల్త్ క్యాంపును తొర్రూర్ మెడికల్ అసోసియేషన్ వారి ఆర్థిక సహకారంతో, తొర్రూర్ ప్రైవేటు డాక్టర్లచే నిర్వహించబడుతుందన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు వారు చేసే సేవలు అభినందనీయమని సమాజం హర్షించే విధంగా చేస్తున్నారని మనం నిర్వహించబోయే ఈ మెగా హెల్త్ క్యాంపును బాగా ప్రచారం చేసి ఎక్కువ మంది పాల్గొనేటట్లు చేయగలరని పీఎస్‌టీలు, హాజరైన సభ్యులను కోరారు. ఈకార్యక్రమంలో డాక్టర్ యాదగిరిరెడ్డి, డాక్టర్ కిరణ్‌కుమార్, తమ్మెర విశ్వేశ్వరరావు, తమ్మెర వీరభద్రరావు, రేగురి వెంకన్న, ప్రతాపని వెంకటేశ్వర్లు, కోనే ప్రభాకర్, దామెర సరేష్, ప్రధాన కార్యదర్శి తమ్మి రమేష్, కోశాధికారి బోనగిరి శంకర్, నాల్ల కృష్ణమూర్తి, వేముల రమేష్, దారం కుమారస్వామి, తాటికొండ శ్రీనివాస్, ముడుపు రవీందర్ రెడ్డి, సోమ రాజశేఖర్, కిన్నెర పాండు, బోనగిరి వేణుమాధవ్‌లు పాల్గొన్నారు.

సరెండర్ లీవ్ డబ్బులు విడుదల చేయాలి

జీడబ్ల్యూఎంసీ జేఏసీ అధ్యక్షులు బొట్ల రమేష్

నవతెలంగాణ-వరంగల్

సరెండర్ లీవ్ డబ్బులను వెంటనే విడుదల చేయాలని జీడబ్ల్యూఎంసీ జేఏసి అధ్యక్షులు బొట్ల రమేష్ అన్నారు. వరంగల్ మహానగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయం ఆవరణములో మున్సిపల్ జేఏసీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023నాటి వరంగల్ మహా నగరపాలక సంస్థ ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన సరెండర్



లీవ్ డబ్బులు ఇంతవరకు రాలేదని తెలిపారు. ఈ పరిస్థితుల్లోనే ఉద్యోగులు కనీసం పిల్లల కళాశాల రుసుములకు చెల్లించే పరిస్థితి లేక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన ప్రతి పథకాన్ని ప్రజల మధ్యకు తీసుకువెళుతూ ప్రభుత్వం తరపున జవాబుదారీగా నిలుస్తున్న నగరపాలక సంస్థ సేవలను ఆర్థిక స్థితిగతులను రాబోవు పండగలను దష్టిలో ఉంచుకొని త్వరలో సరెండర్ లీవ్ ఆ డబ్బులు విడుదల చేసేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు బాకం సంతోష్ కుమార్, బానోత్ బాలునాయక్, ఏల్పుల ధర్మరాజు పాల్గొన్నారు.

మహిళలతోనే మేలైన ఆహార శుద్ధి

నవతెలంగాణ కాశిబుగ్గ

ప్రతి మహిళ ఆరోగ్యకరమైన పోషకాహారాన్ని స్వయంగా తయారు చేసి కుటుంబానికి వడ్డిస్తుందని అలాంటి స్ఫూర్తి కలిగిన వారు ఆహార శుద్ధి రంగంలోకి ప్రవేశిస్తే సామాజిక ఆరోగ్య ప్రమాణాలు మెరుగుపడతాయని కేంద్ర ఆహార శుద్ధి పరిశ్రమల మంత్రిత్వ శాఖ సలహాదారు డాక్టర్ పోలేపాక మోహన్ అన్నారు. సోమవారం 36వ డివిజన్ చింతల్‌లోని వీనస్ పాఠశాలలో ఆడెపు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఎంట్రప్రెన్యూర్స్



పథకంలో ఆహార శుద్ధి రంగంలో అనుసరించాల్సిన మెలకువలను డాక్టర్ పోలేపాక మోహన్ వివరించారు. ఫౌండేషన్ చైర్మన్ వెంకటేష్ మాట్లాడుతూ ఈ పథకం కింద మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు రాయితీపై రుణాలు అందించి క్లస్టర్ డెవలప్మెంట్‌సెంటర్లు, కామన్ ఫెసిలిటీ సెంటర్లు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం కషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఆదర్శ మహిళా సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

తూర్పు కోట దసరా ఉత్సవ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-కాశిబుగ్గ

తూర్పు కోట బతుకమ్మ దసరా ఉత్సవ కమిటీ ఎన్నిక సోమవారం 37వ డివిజన్ ఖిలా వరంగల్ తూర్పు కోట లోని పోచమ్మ గుడి వద్ద కార్పోరేటర్ భోగి సువర్ణ సురేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ మాట్లాడుతూ ఈసమావేశానికి వివిధ పార్టీల ప్రతినిధులు, అన్ని కుల సంఘాల పెద్దలు పాల్గొనిబతుకమ్మ, దసరా ఉత్సవ కమిటీని ఎన్నుకున్నట్లు



తెలిపారు. నూతన కమిటీ కన్వీనర్‌గా కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్, సభ్యులుగా బోయిన దూడయ్య, కందిమల్ల మహేష్, సగరబోయిన విజయ్, గన్నారపు రమేష్, చుంచు జగదీష్, ఎల్లయ్య, వీరస్వామి, వీరన్న, చందర్, ఉమేష్, వాసుదేవ్, రాంబాబు, రాజ్ కుమార్, శ్రీధర్‌రెడ్డి, ధర్మరాజు, కుమార్, శ్రీను, కేశవరాజు, రాజమల్లు, రఘు, కుమార్, శివ, ఐలయ్య, సారంగపాణి, కిరణ్, దేవేందర్, రవీందర్ లను ఎన్నుకున్నారు.

ప్రభుత్వ పాఠశాలలో తనిఖీ

నవతెలంగాణ-గీసుగొండ

డిసెంబర్ 4న దేశవ్యాప్తంగా నేషనల్ అచీవ్మెంట్ సర్వే (నాస్) ఫైనల్ పరీక్ష వుంటుందని దానిలో భాగంగా విద్యార్థులను సన్నద్ధం చెయ్యాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి శజన్ తేజ ఉపాధ్యాయులను కోరారు. మండలంలోని శాయంపేటలో గల ప్రాథమిక ఉన్నత పాఠశాల, వంచనగిరి కస్తూర్బా, వంచనగిరి మోడల్ స్కూల్‌లో శనివారం అకస్మిక తనికి నిర్వహించి



ఉపాధ్యాయ విద్యార్థుల రికార్డులు, మధ్యాహ్నం భోజనాన్ని, నేషనల్ అచీవ్ మెంట్ సర్వే మాడల్ పరీక్షలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమయపాలన ఉపాధ్యాయులు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సునీత, హెచ్‌ఎంలు రాజేశ్వరి, సంపత్‌రావు ,హిమబిందు పాల్గొన్నారు.

నేడు పేదల ఇండ్ల స్థలాల క్రమబద్ధీకరణ సదస్సు

నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని అబ్బూస్ ఫంక్షన్ హాల్‌లో నేడు పేదల ఇండ్ల స్థలాల క్రమబద్ధీకరణ సదస్సు నిర్వహిస్తున్నట్లు సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్‌రావు తెలిపారు. సోమవారం సీపీఐ నాయకులతో కలిసి శ్రీనివాసరావు అబ్బూస్ ఫంక్షన్ హాల్‌లో సంద ర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్నేండ్లుగా ప్రభుత్వ



భూములలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న పేదలకు ఇండ్ల స్థలాలకు కొట్టాలి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈసదస్సుకు ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హాజరవుతున్నందున గుడిసెవాసులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు పంజాల రమేష్, షేక్ బాష్మియా, పనాస ప్రసాద్, గన్నారపు రమేష్, గుండె బద్రి, ల్యాదల్ల శరత్ పాల్గొన్నారు.

సమాన హక్కుల కోసం మహిళలు పోరాడాలి

ఏఐఎఫ్ డీ డబ్ల్యు కేంద్ర కమిటీ సభ్యులు సుకన్య

నగరంలో మహిళా సమైక్య రాష్ట్ర మహాసభలు

నవతెలంగాణ కాశిబుగ్గ

సమాజంలో సగభాగమైన మహిళలకు సమాన హక్కులు కల్పించకుండా అణచివేస్తూ పాలకుల దోపిడీ విధానాలలో మహిళలను సమిధులుగా మారుస్తున్నారని ఏఐఎఫ్‌డీడబ్ల్యు కేంద్ర కమిటీ సభ్యురాలు కంభం సుకన్య అన్నారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య (ఏఐఎఫ్‌డీడబ్ల్యు) రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు సోమవారం అండర్ బ్రిడ్జి ప్రాంతంలోని ఓంకార్ భవన్‌లో రాష్ట్ర అధ్యక్షురాలు వస్కుల సైదమ్మ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేంద్ర కమిటీ సభ్యురాలు కంభం సుకన్య మాట్లాడారు. మహిళలు సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

రాష్ట్ర నూతన కమిటీ ఎన్నిక

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య ఫెడరేషన్ రాష్ట్ర ప్లీనరీ అనంతరం రాష్ట్ర నూతన కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర నూతన అధ్యక్షురాలుగా అంగడి పుష్ప ప్రధాన కార్యదర్శిగా వంగల రాగసుధ కోశాధికారిగా తాండ్ర కళావతి రాష్ట్ర కమిటీ సభ్యులుగా కుంభం సుకన్య, వస్కుల సైదమ్మ, మాస్ సావిత్రి, కనకం సంధ్య, శివాని, మమత, రమ, ప్రేమలత, చంద్రకళ, జ్యోతి, రమణ, సుకన్య, విమల, పుష్పలత, అనిత, అమీనా, ఇందిరా, ఇందు, సరోజన లతో పాటు కోఆప్షన్స్ సభ్యులుగా మరికొందరిని ఎన్నుకున్నారు.

మజీద్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చింత నెక్కొండలో సోమవారం నూతన మజీద్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీ అధ్యక్షులుగా మహ్మద్ అమీర్ పాష, ఉపాధ్యక్షులుగా షేక్ మస్తాన్, ప్రధాన కార్యదర్శి మహ మ్మద్ రంజాన్, కోశాధికారిగా



మహమ్మద్ రియాజ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమం జెడ్పీ కో ఆప్షన్ మాజీ సభ్యుడు మహ్మద్ సర్వర్, టి.సోమారం మాజీ ఎంపిటిసి ఎస్కే మహ్మద్ ఆలీ,మైనారిటీ సెల్ మాజీ అధ్యక్షులు గౌస్‌పాషా, మహమ్మద్ అఫ్జల్, ఇస్మాయిల్, పాషా, బాబు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

నవతెలంగాణ-సంగెం



మండల కేంద్రంలో సోమవారం ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలను పారిశ్రామికవేత్తలను చేసి ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మహిళలు ఉపాధి పొంది, ఆదాయాన్ని పెంచుకొని అభివద్ధి దిశగా అడుగులు వేయాలని కోరారు. ప్రభుత్వ పథకాల ద్వారా స్వయం ఉపాధి పొందడానికి స్వశక్తి మహిళలకు మహిళాశక్తి క్యాంటీన్లు ఉపయోగపడతాయని తెలిపారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేస్తూ తెలంగాణ ప్రభుత్వం 2024-25 వార్షిక బడ్జెట్‌లో మహిళా సాధికారికతకు అధిక ప్రాధాన్యత ఇచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మాధవరెడ్డి, మాజీ ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి, నాయకులు జనగాం రమేష్, అంజన్ రావు, మెట్టుపల్లి రమేష్,రాజు,పాషా, అచ్చ నాగరాజు, అప్పాల కవిత, సంధ్యారాణి పాల్గొన్నారు.

రుణమాఫీ కాని రైతులు ఆందోళన చెందొద్దు

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

నవతెలంగాణ-గీసుగొండ

రుణమాఫీ కానీ రైతులు ఆందోళన చెందొద్దు అని, దసరా తరువాత 4,5వ దపా ఉంటాయని ఎవరూ అధైర్యపడొద్దని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ఊకల్ సహకార సంఘం 40వ మహాజనసభ సంఘం అధ్యక్షుడు బొమ్మాల రమేష్ అధ్యక్షతన నిర్వహించగా ఎమ్మెల్యే రేవూరి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సహకార సంఘం సభ్యులు వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అఖిల భారత రైతు సంఘం అధ్యక్షుడు మోర్తాల చందర్ రావు ఇతర బ్యాంకులలో రైతులకు 7శాతం వడ్డీకి పంట రుణాలు ఇస్తుంటే సహకార సంఘాల్లో మాత్రం అందుకు భిన్నంగా 13శాతం వరకు వడ్డీ వసూలు చేస్తున్నారని అన్నారు. దీన్ని ఎమ్మెల్యే చొరవ తీసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సహకార సంఘంలోని రైతులకు తక్కువ వడ్డీకి పంట రుణాలు ఇచ్చేలా చేయాలని కోరారు. తెలంగాణ రైతు సంఘం కన్వీనర్ సోమిరెడ్డి శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫీ పథకం సొసైటీ సిబ్బంది నిర్లక్ష్యంతో సంఘంలోని



కొంతమంది రైతులకు అందకుండా పోయిందని, వారికి రుణమాఫీ ఎందుకు రాలేదని సంఘ సిబ్బందిని అడిగితే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని రుణమాఫీ అందని రైతులకు రుణమాఫీ అందేలా చేయాలని డిమాండ్ చేశారు. ఎంసిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోనె కుమారస్వామి ఊకల్ సొసైటీలో గతంలో జిన్నింగ్ మిల్లు నడిపారని అప్పుడు గింజలు బాపతు సుమారు 57 లక్షలు గణేష్ ఆయిల్ మిల్లు నాగపూర్, లక్ష్మీ విష్ణు టెక్స్టైల్ సోలాపూర్, స్పిన్రేడ్ హైదరాబాద్ నుండి రావాల్సి ఉండగా, సంవత్స రాలు గడుస్తున్నా ఇంతవరకు వారు చెల్లించడం లేదని వారిపై తగు చర్యలు తీసుకొని,ఆ డబ్బులను రాబట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ... ప్రతి మూడు నెలలకు ఒకసారి డిసిఒతో కలిసి సహకార సంఘాలలో సిబ్బందితో, రైతులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. పక్షం రోజుల తరువాత ప్రప్రథమంగా ఊకల్ సహకార సంఘంలో సమీక్ష సమావేశం నిర్వహించి సంఘ సభ్యుల సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరిస్తానని అన్నారు.

సొసైటీ అంత గందరగోళం : సొసైటీ సభ్యులు

ఎంతో మంది రైతులు సొసైటీ పై భరోసాతో వారి బంగారం లోన్లు, క్రాప్ లోన్లు తీసుకుం టున్నారని, సంఘ సభ్యులకు సరైన సమాధానం చెప్పే నాథుడే లేకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురవుతున్నామన్నారు. సిఈవో, చైర్మన్, డైరెక్టర్లకు సమన్వయ లోపంతో సొసైటీ అభివద్ధి పనులు కుంటు పడుతున్నాయని, సొసైటీ అంత గందం గోళంగా వుందని నిర్వాహకులపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి నీరజ, సహకార సంఘాల నోడల్ అధికారి కీరు నాయక్,సొసైటీ వైస్ చైర్మన్ మున్నంగి జనార్ధన్ రెడ్డి, డైరెక్టర్లు మండల వీరస్వామి,మేకల రాజు, ఇంజం వెంకట్రావు,భూక్య నిమ్మ, ఆవుల రజిత,బొమ్మాల లక్ష్మిచెవ్వ పాపయ్య, దాసరి రవి, మేనేజింగ్ డైరెక్టర్ ఎల్.రామకష్ణ రావు,సంఘ సిబ్బంది, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

బతుకమ్మకు, దసరాకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

మేయర్ గుండు సుధారాణి

కమిషనర్, అధికారులతో సమీక్ష

నవతెలంగాణ-వరంగల్

సద్దుల బతుకమ్మకు, దసరా ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. సోమవారం జిడబ్ల్యూ ఎంసీ సమావేశ మందిరంలో సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలను పురస్కరించుకొని బల్దియా వ్యాప్తంగా 66 డివిజన్‌లలో చేయాల్సిన ఏర్పాట్లపై సంబంధిత విభాగాల అధికారుల సమావేశంలో కమీషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడేతో కలసి మేయర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులకు పలు సూచనలు చేశారు. బల్దియా ఆధ్వర్యంలో ఇటీవల గణేష్ నిమజ్జనాన్ని విజయ వంతంగా నిర్వహించడంపై, ఇటీవల కురిసిన భారీ వర్షాల వరదలలో క్షేత్ర స్థాయిలో సమిష్టిగా విధులు నిర్వర్తించిన అధికారులు, సిబ్బందికి మేయర్



అభినందిస్తూ ఇదే స్ఫూర్తితో దసరా, బతుకమ్మ ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా బతుకమ్మ జరుపు కుంటారని, వారి సౌకర్యార్థం అవసరమగు ఏర్పాట్లు చేయాలన్నారు. బల్దియావ్యాప్తంగా బతుకమ్మ జరుపుకునే అన్ని ప్రాంతాల వద్ద మైదానం చదును, రహదారిపై గుంతలు పూడ్చాలని, డస్టింగ్, లైటింగ్, మంచినీటి సౌకర్యం తదితర మౌలిక సదుపాయాల తో పాటు చెరువులలో గుర్రెపు డెక్క తొలగించాలని సూచించారు. బతుకమ్మల నిమజ్జనం నిమిత్తం బల్దియా పరిధిలోని చిన్న వడ్డేపల్లి, కట్ట మల్లన్న , ఉర్సు గుట్ట రంగ లీలా మైదానం, తోట మైదానం, శివనగర్ గ్రౌండ్, రంగసాయిపేట, ఖిలా వరంగల్, బేస్తం చెరువు, మామునూరు పెద్ద చెరు వు, బంధం చెరువు, భద్రకాళి దేవాలయం, వేయి స్తంభాల గుడి దేవాలయం, మెట్టుగుట్ట, పద్మాక్షి టెంపుల్, మడికొండ చెరువు, తదితర చెరువు లలో గుర్రపు డెక్క తొలగింపు అక్టోబర్ 4వ తేదీ లోగా పూర్తి కావాలని ఆదేశించారు. కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే మాట్లాడుతూ బల్దియా ఆధ్వర్యంలో ఎలాంటి లోటుపాట్లకు, నిర్లక్ష్యానికి తావు లేకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అద నపు కమిషనర్ రాజేందర్ రెడ్డి, సీఎంహెచ్ఓ డాక్ట ర్ రాజేష్, ఎస్సీ ప్రవీణ్ చంద్ర, రాజయ్య, ఇన్చార్జి సిపి రవీందర్, ఉప కమిషనర్లు క్రిష్టారెడ్డి, ప్రసన్న రాణి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నాగరాజు వెంటనే రాజీనామా చేయాలి

వర్ధన్నపేట మాదిగ సంఘాల

జేఏసీ నాయకుల డిమాండ్

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు తన పదవికి వెంటనే రాజీనామా చేయాలని మాదిగ జేఏసి సంఘాలు డిమాండ్ చేశాయి. వర్ధన్నపేట మండల కేంద్రంలో మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం వివిధ పార్టీలు కుల సంఘాల మాదిగ నాయకులు మేధావులు యువత భారీ సంఖ్యలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు మాదిగలపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి నిరసన ర్యాలీని నిర్వహించారు. అనంతరం వర్ధన్నపేటలోని ఎంఎంఆర్ ఫంక్షన్ హాల్లో నిరసన



కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే నాగరాజు వర్ధన్నపేట నియోజకవర్గంలో కుల చిచ్చు రేపాడని, ఇన్నేళ్లుగా ఇప్పటి వరకు అన్నదమ్ములుగా కలిసి ఉన్న మాల, మాదిగల మధ్య విభేదాలు సష్టించి ఒక కులానికి వత్తాసు పలకడం ప్రజాస్వామ్యబద్ధమైన రాజ్యాంగం పట్ల ఎన్నికైన ఎమ్మెల్యే స్థాయిలో ఉండి ఇలా మాట్లాడడం బాధాకరమని అన్నారు. మాదిగలను బ్లాక్ మెయిలర్లు అని నిందించడం సరైనది కాదని అన్నారు.ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు చేసిన వ్యాఖ్యలు యావత్ దళిత జాతిని అవమానకరంగా ఉన్నాయని ఆయన వెంటనే రాజీనామా చేసి మాదిగ జాతికి క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో మాదిగ జేఏసీ నాయకులు మిద్దెపాక రవీందర్, తూళ్ల కుమారస్వామి, బీజేపీ నాయకులు కొండేటి సత్యం, టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ చాడ మరియా, మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జక్కి శ్రీకాంత్, ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు కేడల శివప్రసాద్, ఆర్‌ఎస్పి పార్టీ మండల కార్యదర్శి వలందాస్ కుమార్, మల్లెపాక చంద్రమౌళి, మండల ప్రజా పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ జే.రాములు, జేఏసీ నాయకులు జన్ను రాజు పాల్గొన్నారు.

విద్యాశాఖ ఆదేశాలను పాటించాలి..

ఎంఈఓ బైరి సరళ

నవతెలంగాణ-చెన్నారావుపేట

రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాలను పాటించాలని మండల విద్యాశాఖాధికారి బైరి సరళ అన్నారు. పాపయ్యపేటలోని గుడ్ షెపర్డ్ హైస్కూల్, ప్రాథమిక పాఠశాల, హైస్కూల్ పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించారు. గుడ్ షెపర్డ్ ప్రైవేట్ పాఠశాల గుర్తింపు పత్రాలను, సెక్షన్ గుర్తింపు పత్రాలను, పాఠశాలలోని విద్యార్థుల హాజరు



రిజిస్టర్లను, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. సెలవులలో పాఠశాలను నడుప కూడదని సూచించారు. యూ డైస్ ఫార్మాట్స్, సెప్టెంబర్ మాసం మధ్యాహ్న భోజన రిపోర్ట్‌లను ఎమ్మార్సీ కార్యాలయంలో అందించాలని సూ చించారు. ఉపాధ్యాయుల అభ్యసన సామ ర్థ్యాలను పరిశీలించారు. ఉపాధ్యాయులకు తగు సూచనలను సూచించారు. ఈ కార్యక్రమంలో పాపయ్యపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బోయినపెల్లి ప్రభాకరరావు, ఉపాధ్యాయులు నర్సింహారెడ్డి, కుమారస్వామి, శాంతామేరీ, శ్రావణ్, రవీందర్, యాకుబ్, శేఖర్ బాబు మరియు సిఆర్పీ బాలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుద్ధ్య కార్మికులదే కీలక పాత్ర

-ఎంపీఓ అంబటి సునీల్ రాజు

నవతెలంగాణ-ఖానాపురం

గ్రామాలు స్వచ్ఛతనంగా, పచ్చదనంగా రూపుదిద్దడంలో గ్రామాలలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులదే కీలక పాత్ర గ్రామానికి వారు చేసే సేవలు మరువలేనివని ఎంపీఓ అంబటి సునీల్ రాజు అన్నారు. ఈ సందర్భంగా వారు స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా కొత్తూరు, రాగంపేట, రంగాపురం గ్రామాలలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు



నిర్వహించే కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాలలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు అవసరమైన పరికరాలు అందించాలని అన్నారు. గ్రామాలతో పాటు కార్మికుల ఆరోగ్య పైన కూడా శ్రద్ధ చూపాలని, చిన్న సమస్యలు తలెత్తిన వైద్య పరీక్షలు చేయించుకొని అందుకు అనుగుణంగా మందులు వాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్‌ఎంహెచ్ పీ సునీత దేవి, సిహెచ్ఓ రాజయ్య, సూపర్వైజర్ దామోదర్ రెడ్డి, కార్యదర్శులు పులి స్రవంతి, అభేదా బేగం, మాలతి, కారో బార్లు కాసు యాకయ్య, బొమ్మరబోయిన సందీప్, కత్తి కుమార్ స్వామి లతోపాటు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 2 నుంచి గ్రామసభలు

ఎంపీడీఓ శంకర్ నాయక్

నవతెలంగాణ-పర్వతగిరి

ఈ నెల రెండు నుంచి మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించాలని ఎంపీడీఓ మాలోతు శంకర్‌నాయక్ సూచించారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకంలో చేపట్టు పనుల గుర్తింపు గురించి పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్ల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేబర్ బడ్జెట్ తయారు చేసి బడ్జెట్‌కు అనుగుణంగా ప్రతి గ్రామంలో 3నుండి 4రోజులు టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్అసిస్టెంట్లు కలిసి ఉపాధి హామీ పనులు గుర్తించాలని అన్నారు.

నర్సరీలో డిమాండ్ ప్రకారం మొక్కలు పెంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సుశీల్‌కుమార్, ఈసి రాజు, క్లస్టర్ టెక్నికల్ అసిస్టెంట్ సురేష్, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు,ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో పాటు అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, ఆర్డీవో కష్ణవేణి, డిఆర్డిఒ కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్‌రెడ్డి పాల్గొన్నారు. ప్రజావాణిలో మొత్తం దరఖాస్తులు



103 రాగా వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేశారు. రెవెన్యూ శాఖ కి సంబంధించి భూ సంబం ధిత సమస్యలపై 53 దరఖాస్తులు, జిల్లా విద్యా శాఖ,జి డబ్ల్యూ ఎం సికి 6 చొప్పున దరఖాస్తులు రాగా, వ్యవసాయ శాఖ 5,మిగతావి వివిధ శాఖ లకు సంబంధించి,అనేక సమస్యల పైన వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కుటుంబ సమస్యలు తదితర సమస్యల పైన దరఖాస్తులు వచ్చాయని, వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించి ప్రజలకు ప్రభుత్వం పై నమ్మకం కలిగించేలా వివిధ శాఖల అధికారులు నిబద్దతతో పని చేయాలన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమానికి వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్ర, జిల్లా స్థాయి పోటీలకు 'తెలంగాణ' విద్యార్థులు

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండలోని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థినిలు రాష్ట్ర, జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ వి.మమత తెలిపారు. స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ, వాలీబాల్ పోటీలలో అండర్ 14, అండర్ 17 విభాగంలో 19 మంది విద్యార్థినిలు ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా స్థాయి



పోటీలకు ఎంపికయ్యారన్నారు. జిల్లా స్థాయి పాప్యులేషన్ ఎడ్యుకేషన్ రోలెప్లే పోటీల్లో ప్రథమ స్థానంలో నిలచి రూ.1500 నగదు బహుమతి పొంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ మమత పేర్కొన్నారు. పీఈటి కమల కుమారి, కె.శిరీష, ఉపాధ్యాయ బందం విద్యార్థినీలను అభినందించారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండలం పిట్టకాయల బోడు గ్రామపంచాయతీ శివారు భగవాన్‌తండాలో ఎమ్మెల్యే ఎస్డిఎఫ్ నిధుల నుండి నాలుగు లక్షలతో మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులను పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి సోమవారం ప్రారం భించారు. కార్యక్రమంలో మార్కె ట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి



అశోక్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, రాచకొండ రఘు, ఈదునూరి సాయికష్ణ, కెవి సుబ్బారెడ్డి, డైరెక్టర్లు మహిపాల్ రెడ్డి, కొమురయ్య, మాజీ ఎంపీటీసీ రవి, సాయి రెడ్డి పల్లి మాజీ ఎంపీటీసీ వినయ్ కుమారి శ్రీనివాసరావు, అధ్యక్షులు సూర్య తదితరులు పాల్గొన్నారు.

పౌర హక్కుల దినోత్సవ గ్రామసభ

నవతెలంగాణ-నెక్కొండ

మండలంలోని అప్పలరావుపేటలో పౌర హక్కుల దినోత్సవ గ్రామ సభను నిర్వహించారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, అంటరానితనాన్ని రూపుమాపాలని అధికారులు కోరారు. గ్రామ సభలో ఆర్ఐ నరేందర్, కార్యదర్శి నరేష్, సీనియర్ అసిస్టెంట్ ఐలయ్య, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు యాదగిరి, ఏపీఎం శ్రీనివాస్, హాస్టల్ వార్డెన్ రాజేంద్రప్రసాద్, ఐసిడిఎస్ సూపర్వైజర్ మంగమ్మా, వివో అధ్యక్షురాలు సునీత పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత-ఒకరిపై కేసు


నవతెలంగాణ-నెక్కొండ

రేషన్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి తరలిస్తుండగా బియ్యం, ఆటో స్వాధీనం చేసుకొని ఓ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు. బంజరుపల్లి గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా గూడూరు మండలం గాజుల గట్టు గ్రామ శివారు సోమ్లా తండా కు చెందిన వాంకుడోత్ అజయ్ అక్రమంగా మూడు క్వింటాళ్ల బియ్యంను ఆటోలో రవాణా చేస్తుండగా అతడిని పట్టుకుని ఆటోను, మూడు క్వింటాల బియ్యమును స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ-తాడ్వాయి

సీలింగ్ ఫ్యాన్ కురేసుకొని ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. బంధువులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ములుగు జిల్లా తాడ్వాయి మండలం బీరెల్లి గ్రామానికి చెందిన యువకుడు మంతెన.సందీప్(26) కుటుంబం బీరెల్లి గ్రామంలో అప్పుల బాధతో ఇబ్బంది పడేది. రెండేండ్ల క్రితం వారి తండ్రి మంతెన మల్లయ్య రైతుల వద్ద జీతం పని చేశాడు. వచ్చిన డబ్బును కొన్ని అప్పులు తీర్చాడు. అయినా ఇంకా అప్పు తీరలేదు. ఆ సమయంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో దళిత బంధు స్కీంలో



దళితబంధు కోసం మళ్లీ అప్పు చేశాడు. ఆలోపు ప్రభుత్వం మారి, దళితబంధు రాలేదు. దీంతో ఆ కుటుంబం ఇంకా అప్పుల ఊబిలో కూరుకుపోయింది. చేసేదేమీ లేక గత కొన్ని రోజుల క్రితం ఉపాధి కోసం కుటుంబ సమేతంగా హైదరాబాద్‌లో కూలి పని చేసుకుంటూ కాలం గడుపుతున్నారు. సోమవారం హైదరాబాద్‌లో కిరాయి తీసుకున్న ఇంట్లోనే ఫ్యాన్‌కు ఉరి వేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలు ఇంకా తెలియలేదు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

స్పందించిన మంత్రి సీతక్క

మంతెన సందీప్ మృతుని కుటుంబం చాలా ఇబ్బందుల్లో ఉన్నందున వారి కుటుంబానికి సహాయం అందిస్తామని మంత్రి సీతక్క అన్నారు. వారి మనుషులను పంపించి ఉస్మానియా హాస్పిటల్లో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం సొంత ఖర్చులతో అంబులెన్స్‌ను ఏర్పాటు చేసి డెడ్‌బాడీని పంపించనున్నట్లు బీరెల్లి మాజీ సర్పంచ్ బెజ్జూరు శ్రీనివాస్ తెలిపారు.

నల్లబెల్లి ఎంఈవోగా వసంత

నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానో పాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న అంబి వసంత. నల్లబెల్లి మండల విద్యాధికారిణిగా సోమవారం బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల శాఖ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు మర్రి అన్నా దేవి జిల్లా కోశాధికారి రవూఫ్, మండల బాధ్యులు రాజిరెడ్డి, కుమారస్వామి పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
7
మహబూబాబాద్
మంగళవారం | అక్టోబర్ 01, 2024 | www.navatelangana.com

అనాథ పిల్లలకు చేయూత

నవతెలంగాణ-కురవి



నేరడ శివారు చంద్రుతండా కి చెందిన గిరిజన మహిళా మౌనిక కరోనాతో గత ఎడాది మృతి చెందింది. అనాథగా మారిన పిల్లల విషయం తెలుసుకున్న కురవి కి చెందిన యువకుడు ఇంస్టాగ్రాం రఘు తన ఫాలోవర్స్‌ని సంప్రదించి వారికి గత వారం రోజుల క్రితం నిత్యవసర వస్తువులు, దుస్తులు ఆర్థికసాయం అందజేశారు. .ఇంకా ఏమైన కావాలా అని బాబుని అడుగగా సోమవారం విదేశీయుడు చందు, సోదరి సౌజన్యలజన్మదినం సందర్భంగా ఆ పిల్లలకు ఏదో ఒకటి సహాయం చేయాలని రఘుకి తెలుపగా స్వయంగా మళ్ళీ వారి ఇంటికి వెళ్లి కావాల్సిన తలుపు, ఫ్యాన్, బిందె, వంట పాత్రలు, భోజన ప్లేట్స్, కొంత ఆర్థిక సహాయం అందించారు.మాకు కావాల్సిన వస్తువులు అందించిన రఘు కి చిన్నారులు. చేతులెత్తి నమస్కారం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గంగరబోయిన సత్యాన్స్, గూడూరు సంతోష్, బండారి కార్తీక్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీ ఫలితాల్లో మండలవాసికి గీతకు 3వ ర్యాంకు

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్



డీఎస్సీ ఫలితాల్లో మండల వాసి సత్తా చాటింది. మండలంలోని చర్లపాలెం గ్రామానికి చెందిన దొంతోజు గీత డీఎస్సీ ఫలితాల్లో స్కూల్ అసిస్టెంట్ తెలుగు విభాగంలో జిల్లా స్థాయిలో మూడవ ర్యాంకు సాధించింది. దీంతో భాషా పండితుల విభాగంలో జిల్లా స్థాయిలో నాలుగో ర్యాంకు సాధించింది. గతంలో కస్తూరిబా ఉపాధ్యాయ నియామకల్లోనూ జిల్లా మొదటి ర్యాంకు సాధించింది. ప్రస్తుతం గీత మహబూబాబాద్‌లోని బాలికల బీసీ గురుకులంలో తెలుగు ఉపాధ్యాయురాలుగా పనిచేస్తుంది. ఆమెకు సూర్యాపేట జిల్లా శాలిగౌరారం మండలం చిత్తలూరి గ్రామానికి చెందిన వీరాచారితో వివాహం జరిగింది. డీఎస్సీలో ఉత్తమ ర్యాంకు రావడంతో ఆమె నాలుగు ఉద్యోగాలు సాధించినట్లయింది. డీఎస్సీలో జిల్లా స్థాయిలో మూడో ర్యాంకు రావడం ఎంతో ఆనందాన్నిస్తున్నదని, ఉపాధ్యాయురాలిగా పనిచేయాలని తన కల నెరవేరిందని, తన కష్టానికి తగ్గ ఫలితం దక్కిందని గీత తెలిపారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

మట్టిలో మాణిక్యం .. నిడిగంటి సునీల్

డీఎస్సీ ఫలితాల్లో జిల్లాలో ప్రథమస్థానం

నవతెలంగాణ- ఇనుగుర్తి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఉపాధ్యాయ నియామక ఫలితాలు సోమవారం విడుదల కాగా మండలంలోని చిన్న నాగారం గ్రామానికి చెందిన నిడిగంటి సునీల్ భౌతిక శాస్త్రంలో జిల్లాలోనే మొదటి స్థానాన్ని కైవసం చేసుకుని రికార్డ్ సృష్టించాడు. గతంలో గురుకుల టీజీటీ ఫలితాలలో భౌతికశాస్త్రం, జనరల్ సైన్స్ రెండు పోస్టులకు ఎంపికయ్యాడు. అదే రీతిలో డీఎస్సీలో జిల్లా ప్రథమ స్థానం రాణించి మట్టిలో మాణిక్యంలా నిలిచాడు. గ్రామ ప్రజలు కుటుంబ సభ్యులు సునీల్‌ను పలువురు అభినందిస్తున్నారు.. కాగా టీజీటీలో మండల కేంద్రంలో మాసరెడ్డి కపిల్ స్పెషల్ ఎడ్యుకేషన్‌లో, చిన్న ముప్పారంలో కొయ్యడి సాయి ప్రసన్న ఎస్‌జీటీలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంతో వారిని పలువురు అభినందిస్తున్నారు.

బాధిత కుటుంబాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్



బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉండి ఆదుకుంటుందని కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ అన్నారు. మండలంలోని వెలికెట శివారు బొజ్యా తండా గ్రామానికి చెందిన మాలోత్ సుక్య సోమవారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందారు.పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి ల ఆదేశాల మేరకు బాధిత కుటుంబాన్ని పరామర్శించి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా సంతోష్ మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు బాధిత కుటుంబాలకు అందే విధంగా కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల మహిళా నాయకురాలు మాలోత్ సునీత రాజేందర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మాలోత్ శంకర్, నాయకులు కనుకుంట్ల కుమార్, మాలోత్ బాబురావు, మాలోతు శ్రీను, మాలోతు జగన్, మాలోతు గణేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్ 2న రక్తదాన శిబిరం

నవతెలంగాణ-మహబూబాబాద్

కాళోజీ వాకర్స్ అసోసియేషన్ మహబూబాబాద్ వారి ఆధ్వర్యంలో అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నామని అసోసియేషన్ అధ్యక్షులు నామిరెడ్డి వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య, కోశాధికారి సోమ విష్ణువర్ధన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానంపై అవగాహన కలిగిన పట్టణ ప్రజలు, అసోసియేషన్ సభ్యులు అధిక సంఖ్య పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

కోరిక తీరుస్తేనే దారిస్తా..

ఓ మాజీ ప్రజాప్రతినిధి లైంగిక వేధింపులు

మరిపెడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు..

నవతెలంగాణ -మరిపెడ

కోరిక తీరుస్తేనే నా మామిడి తోటలో నుంచి దారి ఇస్తానానని లేకుంటే అక్కడి నుంచి రావొద్దని ఓ మాజీ గ్రామ ప్రజా ప్రతినిధి వివాహితను లైంగికంగా వేధించాడు. ఈసంఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎడ్జెర్ల రెవెన్యూ పరిధిలోని గుర్రప్పతండాలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధిత వివాహిత కథనం ప్రకారం.. మండలంలోని ఎడ్జెర్ల రెవెన్యూ పరిధిలోని గుర్రప్పతండా గ్రామ పంచాయతీకి చెందిన వివాహిత కుటుంబానికి తండా శివారు నాలుగు ఎకరాల వ్యవసాయ భూమి కలిగి ఉంది. వ్యవసాయ క్షేత్రానికి వెళ్లడానికి అదే గ్రామ పంచాయతీకి చెందిన ఓ మాజీ ప్రజా ప్రతినిధికి చెందిన మామిడితోటలో నుంచి అవతలికి వెళ్లాల్సి ఉంది. సుమారు 50 రైతు కుటుంబాలు ఈ మామిడి తోటలో నుంచి వ్యవసాయ క్షేత్రాలకు రాకపోకలు రోజువారిగా కొనసాగిస్తారు. ఈక్రమంలో సెప్టెంబర్ 26వ తేదీన వివాహిత మహిళ కూడా తన వ్యవసాయ భూమి వద్దకు వంటరిగా వెళ తుండగా మాజీ ప్రజా ప్రతినిధి అయిన సదరు వ్యక్తి ఎదురుగా వచ్చి దారిలో నన్నుఆపాడు. నా కోరిక తీరుస్తేనే నా మామిడితోటలో నుంచి నడవాలని వివాహితను లైంగికంగా వేధించాడు. సదరు వివాహిత జరిగిన సంఘటనను మనసులో పెట్టుకొని మదన పడుతూ మరునాడు తన భర్తకు జరిగిన విషయం చెప్పింది. సెప్టెంబర్ 28న భర్తతో మరిపెడ పోలీస్ స్టేషన్ కు వచ్చి జరిగిన సంఘటనపై ఫిర్యాదు చేసినట్లు వివాహిత తెలిపింది. ఈ విషయంపై మరిపెడ పోలీసులను వివరణ కోరగా ి ఫిర్యాదు చేశారు కాని భూమి విషయంలో వారిద్దరి మధ్య వివాదం ఉన్నట్లు తెలిసింది. దానిపై విచారిస్తున్నామని సదరు అధికారి వివరణ ఇచ్చారు.

జెడ్పీ హైస్కూల్‌లో బతుకమ్మ సంబురాలు..



నవతెలంగాణ-తొర్రూరు

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తొర్రూరు శాఖ ఆధ్వర్యంలో స్థానిక జెడ్పీ హైస్కూల్ మైదానంలో సోమవారం బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో పట్టణంలోని పలు పాఠశాలల, కళాశాలల విద్యార్థులు పెద్ద ఎత్తున తరలి వచ్చి బతుకమ్మలను పేర్చి సంబురాలు చేశారు. ఈసందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గంగాధారి సిద్దు మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక బతుకమ్మ అని, బతుకమ్మ ఉత్సవాల్లో తెలంగాణ వ్యాప్తంగా ప్రతీ గ్రామంలో, ప్రతీ ఒక్కరూ ఎలాంటి తారతమ్యాలు లేకుండా చాలా ఉత్సాహంగా జరుపుకునే సాంప్రదాయం ఉందని తెలిపారు. నిజాం విముక్తి పోరాటంలో బతుకమ్మ ఉత్సవాలు ప్రజలకు పోరాట వేదికగా మారి సమైక్యంగా పోరాటం చేసేందుకు ఎంతో దోహదం చేసిందన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో ప్రజలంతా కలిసికట్టుగా బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొని నాటి కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉద్యమించి స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసుకున్నారని తెలిపారు. తెలంగాణ అస్తిత్వానికి సంబంధించిన ప్రతీ పోరాటం లో కీలక భూమిక పోషించిన బతుకమ్మ విశిష్టతను నేటి తరం విద్యార్థిని,విద్యార్థులకు తెలియజేసేందుకు ఏబీవీపి ఈబతుకమ్మ ఉత్సవాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈకార్యక్రమంలో పూర్వ రాష్ట్ర నాయకులు పల్లె కుమార్, పైండ్ల రాజేష్, కాగు నవీన్, రాజ్ కుమార్, సంతోష్, నూకల నవీన్, మహేష్, సాయి, గణేష్, రవి, విక్కి, సంతోష్, శ్రీనాథ్, మౌనిక, స్వప్న, మమత, అఖిల, పావని, నళిని, నిఖిత తదితరులు పాల్గొన్నారు.



మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం

నవతెలంగాణ-గార్ల:

మండలంలోని పూమ్య తండాకు చెందిన నితిన్ అనే యువకుడు ఇటీవల విద్యుత్ షాక్ తో మృతిచెందగా నితిన్ కుటుంబానికి వడ్లమూడి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం రూ.3 వేలను ఆర్థికసాయంగా అందించారు. మండల పరిధిలోని పాత పోచారం గ్రామానికి చెందిన అల్లం ప్రవీణ్ ఇటివల పిడుగు పాటుకు గురై మరణించగా యువకుడు కుటుంబానికి రూ.5 వేల ను వడ్లమూడి దుర్గా ప్రసాద్ యూత్ అధ్వర్యంలో అందజేశారు. ఈకార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ శీలంశెట్టి ప్రవీణ్ కుమార్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, గ్రామస్థులు మీరా పఠాన్, రావూజీ, యాకూబ్ పాషా, గుగులోతు శ్రీను, షబ్బీర్, బాబురావు తదితరులు ఉన్నారు.

గర్బిణీ లకు సామూహిక శ్రీమంతాలు

నవతెలంగాణ-గార్ల:

పోషక వారోత్సవాల లో భాగంగా మండలంలోని రాంపురం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణీ లకు సోమవారం సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి సీడీపీవో లక్ష్మి మాట్లాడుతూ గర్భిణీ లు వైద్యుల సూచనల మేరకు ముందులు వాడాలని, అంగనవాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టికాహారాన్ని గర్భిణీ లు, బాలింతలు క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఐసిడియస్ సూపర్ వైజర్ సంపూర్ణ, అంగన్‌వాడీ టీచర్‌లు పద్మ, సుజాత, సరిత, శ్రీలక్ష్మీ, కనకతార, సరస్వతీ, లక్ష్మీ, బాలింతలు, గర్భిణీలు పాల్గొన్నారు.

కులనిర్మూన కోసం ఉద్యమించాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

మహాత్మ జ్యోతిరావు పూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ 152వ, ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో సోమవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.కె మదార్ పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఎస్కే బాబన్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ జిల్లా సహా కార్యదర్శి ఎస్కె మదార్ మాట్లాడుతూ ప్రస్తుత పాలక బూర్జువా పార్టీలు కుల, మతాల మధ్య తమ చిచ్చుపెట్టి తమ రాజకీయ ప్రయోజనం పొందుతున్నారని, అధికారాన్ని చేజిక్కించుకునేందుకు కులాన్ని ఒక ఆయుధంగా ఉపయోగిం చుకుం టున్నారన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు షర్ఫోద్దీన్ ఉపేందర్, భాస్కర్ రెడ్డి, పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్, వెంకన్న, లింగయ్య, యాకయ్య, రాజు, పాపక్క పాపయ్యలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నమస్తే తెలుగు దినపత్రిక
8
జయశంకర్ భూపాలపల్లి
మంగళవారం అక్టోబర్ 01, 2024



మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శ

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని పలు బాధిత కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించి అధైర్య పడొద్దు బీఆర్ఎస్ అన్నివిధాలా అండగా ఉంటుందన్నారు. సోమవారం రుద్రారం బిస్కుల లక్ష్మయ్య, కాటారం మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన కుంభం రామిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించగా మృతుల చిత్రపటాలకు పూలు వేసి నివాళులర్పించారు. అధైర్య పడొద్దని బాధిత కుటుంబాలను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహదేవపూర్ : మహాదేవపూర్ మండలంలో అంబటిపల్లి గ్రామానికి చెందిన ఇటీవల చనిపోయిన టీచర్ నారా రామచంద్రం కుటుంబాన్ని బొమ్మాపూర్ గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచి ఓడేటి పద్మ రవీందర్ రెడ్డి తల్లి ఇటీవల మృతిచెందింది. బాధిత కుటుంబాన్ని సోమవారం మంథని మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్ట మధు పరామర్శించారు. బీఆర్ఎస్ జిల్లా యూత్ నాయకులు జక్కు రాకేష్, పార్టీ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు, మహాదేవపూర్ మాజీ సర్పంచి శ్రీపతి బాపు, కాటారం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పెండ్యాల మమతా మనోహర్, నాయకులు ఆన్కారి ప్రకాష్, విన్నపరెడ్డి, మోహన్‌రెడ్డి, పోత వెంకటస్వామి, బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ బీసీ అధ్యక్షురాలు గీతాబాయి, మహదేవపూర్ మండల అధ్యక్షురాలు ఓడేటి స్వప్న మల్లారెడ్డి మండల యూత్ అధ్యక్షులు హలీం ఖాన్, నాయకులు పాల్గొన్నారు

గౌడ సంఘం నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలంలోని పెద్దకోమటిపల్లి గ్రామంలో గౌడ సంఘం నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా మెరుగు బిక్షపతిగౌడ్ ఉపాధ్యక్షులుగా గడ్డం రకోధర్‌గౌడ్ ప్రధాన కార్యదర్శిగా గడ్డం రమేష్ గౌడ్ కోశాధికారిగా మెరుగు తిరుపతిగౌడ్‌లను ఎన్నుకున్నారు.



లబ్ధిదారుకు ఎల్‌ఓసీ అందజేత

నవతెలంగాణ-మహదేవపూర్

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గంలోని మహాదేవపూర్ మండలం సూరారం గ్రామానికి చెందిన కొక్కు మాధవ్‌కు రూ.2 లక్షల ఎల్‌వోసి మంజూరు చేసి ఇప్పించారు. సోమవారం కొక్కు మాధవ్‌కు క్యాన్సర్ చికిత్స నిమ్స్ ఆసుపత్రిలో పొందుతున్నట్టు తెలుసుకుని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎల్‌ఓసి మంజూరు చేయించారు. హైదరాబాద్ లోని క్యాంపు కార్యాలయంలో ఎల్‌ఓసీ అందచేశారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక చేయుత

నవతెలంగాణ-గణపురం

మండలంలోని గాంధీనగర్ గ్రామానికి చెందిన ఇంజపెల్లి రాజయ్య ఇటీవల మతి చెందగా వారి కుటుంబానికి సోమవారం ఆర్థిక సాయం అందజేశారు. రాజయ్య కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు మారగాని శ్రీనివాస్‌గౌడ్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ కాలువ రామిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు కొండపర్తి శంకరమూర్తి, పల్లె వేణి రాజయ్య, పల్లె వేణి కష్ణ, తాళ్ల పెల్లి కిరణ్ గౌడ్ బొచ్చు స్వామి, రాజయ్య కుటుంబ సభ్యులు, ఇంజపెల్లి పెద్ద శ్రీనివాస్, ప్రవీణ్, శ్రీనివాస్, జంపయ్య తదితరులు పాల్గొన్నారు.



కోటగుళ్ళకు పూజా సామాగ్రి వితరణ

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళకు పరశురాంపల్లి ఓసి త్రీ గనిలో కాంట్రాక్టు కార్మికునిగా పనిచేస్తున్న కర్రీ వాసు, అరుణ దంపతులు వారి కుమార్తె యోగిత జన్మదినం సందర్భంగా సోమవారం పూజా సామాగ్రిని అందజేశారు. మొదట ఆలయంలో స్వామివారికి వాసు, అరుణ దంపతులు రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. కోటగుళ్ళకు పూజా సామాగ్రిని అందజేసిన వాసు అరుణ దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుని ఎంజీఎం హాస్పిటల్ లో చికిత్స పొందుతూ వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని రంగాపురం గ్రామంలో జరిగింది. ఎస్సై ఆశోక్ తెలిపిన వివరాల ప్రకారం రంగాపురం గ్రామానికి చెందిన శ్రీరాం రవి (56) గత కొంతకాలంగా మద్యానికి బానిసై చాలా సార్లు కుటుంబ సభ్యులను ఇబ్బంది పెట్టాడు. మద్యం మానేయమని కుటుంబ సభ్యులు పలు మార్లు చెప్పిన మానలేదు.గత నెల 29 న మద్యం మత్తులో జీవితం పై విరక్తి చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ కు తరలించారు. చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి మృతిచెందాడు. మృతుని కొడుకు శ్రీరాం ప్రణీత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ రేగొండ

మండల కేంద్రంలో సోమవారం అనారోగ్యంతో మృతిచెందిన కొలెపాక సరోజన కుటుంబాన్ని బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు కోలేపాక బిక్షపతి పరామర్శించారు. మృతి గల కారణాలు అడిగి తెలుసుకుని రూ.2000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బాధితులకు ఫోన్లు అప్పగింత

నవతెలంగాణ-రేగొండ



గత 20 రోజుల క్రితం రేగొండ మండలం కనిపర్తి గ్రామానికి చెందిన దేవేందర్ తన వ్యక్తిగత పనులు నిమిత్తం పరకాలకు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో తన సెల్ ఫోను సుమారు రూ.18000 విలువైన ఫోన్ పోయింది. బాధితుడు రేగొండ పోలీస్ స్టేషన్లో దరఖాస్తు చేశాడు. రేగొండ పోలీసు వారు సీఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసి మొబైల్ ఫోన్‌ను ట్రేస్ చసి పట్టు కున్నారు. సోమవారం సదరు బాధితునికి పోలీస్ స్టేషన్లో ఫోన్‌ను అప్ప గించారు. అలాగే రేపాకపల్లి గ్రామానికి చెందిన రాయిని కుమార్ కూడా ఫో న్‌ను పోగొట్టు కోగా సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి ఫోన్‌ను పట్టుకుని అప్పంగించారు. ఈ కార్యక్రమంలో ట్రెయినీ ఎస్సైలు హేమలత, దివ్య పాల్గొన్నారు.

ఆరోగ్యమే లక్ష్యం.... ముగిసిన పోషణమాసం

- పౌష్టికాహార లోపం నివారణకు ఐసీడీఎస్ చర్యలు
- అంగన్‌వాడీల ద్వారా చేపట్టిన అవగాహన కార్యక్రమాలు
- గర్భిణులు, బాలింతలు, పిల్లలకు పోషకాహారం అందజేత

నవతెలంగాణ-మల్హర్‌రావు







మాతా, శిశు సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా ఏటా సెప్టెంబర్‌లో పోషణ్ అభి యాన్ మాసోత్సవం నిర్వహిస్తోంది. గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తోంది. ఐదు శాఖల సమన్వయంతో ఐసీడీఎస్ ఈ కార్యక్రమం చేపడుతోంది. ఈ నెల మొదటి వారంలో ప్రారంభమైన కార్యక్రమంలో అవగాహన, పౌష్టికాహారం పంపిణీ సోమవారం ముగిసింది. మండలంలో తాడిచెర్ల, వళ్లెంకుంట రెండు సెక్టార్ పరిధిలో మొత్తం 37 అంగన్ వాడి కేంద్రాలు నడుస్తున్నాయి.గర్భిణులు, బాలింతలు, మూడేళ్లలోపు పిల్లలకు అంగన్వాడీల ద్వారా పాలు, గుడ్లు, బాలమతంతో పాటు వివిధ రకాల పౌష్టికాహారం అందిస్తున్నారు. మూడేళ్లలోపు పిల్లలకు పౌష్టికాహారం అందిస్తూ ఎత్తు, బరువు ఏ విధంగా ఉందో తెలుసుకుంటున్నారు. అవసరమైన వారికి వైద్య పరీక్షలు చేయించడంలో కీలకపాత్ర పోషించారు.

ప్రస్తుతం తీసుకుంటున్న ఆహారంతో పిల్లలు, తల్లులు రక్తహీనత, పోషకా హార లోపంతో బాధపడుతున్నారు. తక్కువ బరువుతో శిశువులు జన్మిస్తున్నారు. పిల్లల్లో పౌష్టికాహార లోపం, పెరుగుదల, ఆటంకాలు, ఆరోగ్య సమస్యలు ఎక్కువగా ఉంటున్నాయి. పిల్లలు, తల్లులు ఆరోగ్యంగా ఉండటం కోసం ఐసీడీ ఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహార లోపం అరికట్టేందుకు పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టారు. గర్భిణులు, బాలింతలు, పిల్లలు శారీరకంగా, మా నసికంగా ఉండేందుకు అంగన్‌వాడీలు కృషి చేస్తున్నారు. ఇంటింటికీ తిరిగి అవ గాహన కల్పించారు. ఎలాంటి ఆహారం తీసుకోవాలి..? ఏ జాగ్రత్తలు తీసుకోవాలి..? పిల్లలు బరువు తగ్గకుండా ఏం చేయాలో వివరించారు. మహాదేవపూర్ ప్రాజెక్టు పరిధిలో సీడీపీఓ ఆధ్వర్యంలో గర్భిణులు, బాలింతలతో సమావేశాలు నిర్వహించారు.

పౌష్టికాహారం ఇస్తున్నాం : అన్నపూర్ణ అంగన్‌వాడీ టీచర్

గర్భిణులు, బాలింతలు, మూడేళ్లలోపు పిల్లలకు పోషక విలువలతో కూడిన ఆహారం అందిస్తున్నాం.. నిర్దేశించిన విధంగా పోషకాహారం ఇస్తూ అంగన్‌వా డీల్లోనే తినేలా చూస్తున్నాం. క్రమం తప్పకుండా గర్భిణులు, బాలింతలు, పిల్లల బరువు, ఆరోగ్యాన్ని పరీక్షించేలా చర్యలు తీసుకుంటున్నాం..

పకడ్బందీగా కార్యక్రమాలు : గడ్డం పద్మ అంగన్‌వాడీ టీచర్

ప్రస్తుతం పిల్లల ఎదుగుదలకు పోషకాహార లోపం అనేది అవరోధంగా మారింది. తల్లిదండ్రులు పోషకాహారంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి. విటమిన్లు అధికంగా ఉండే ఆహార పదార్థాలను ఎక్కువగా వాడాలి. పోషణ మాసోత్సవాలను పకడ్బందీగా నిర్వహించాం.

అవగాహన కల్పించాం : భాగ్యలక్ష్మి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్

ఏటా సెప్టెంబర్‌లో పోషణ మాసం కార్యక్రమం ద్వారా ప్రజలకు పౌష్టికా హారంపై అవగాహన కల్పిస్తున్నాం. పౌష్టికాహారం తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్య వంతులుగా తులుగా ఉంటాం. తప్పనిసరిగా షెడ్యూల్ ప్రకారం పోషణ మాసం నిర్వహించాలని అంగన్ వాడీ టీచర్లను ఆదేశించాము.అలాగే నిర్వహించారు.

జాగ్రత్తలు పాటించాలి : రాధిక, ఐసీడీఎస్ సీడీపీఓ

సరైన అవగాహన లేకపోవడం ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో గర్భిణులు సరైన పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవడం లేదు. పిల్లలు అవయవ లోపం, తక్కువ బరువుతో పాటు చాలా రకాల ఆరోగ్య సమస్యలతో పుడుతున్నారు. అంగన్వాడీల్లో ఇస్తున్న పోషకాహారం తల్లీబిడ్డకు చాలా శ్రేష్టం..

కేటీపీపీ ఇన్‌చార్జి సీఈగా కోటేశ్వరరావు

నవతెలంగాణ-గణపురం



గణపురం మండలం చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ లో ఇంచార్జ్ సిఈ గా ఐ వి ఎల్ కోటేశ్వరరావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన సీఈ ముస్కాల సిద్దయ్య పదవీ విరమణ చేయగా ఇన్‌చార్జిగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం సర్వీస్ బిల్డింగ్ ఆవరణలో సిద్దయ్య పదవీ విరమణ కార్యక్రమం జరిగింది. కెటీపీపీ ఉద్యోగులు కార్మికులు ఆర్టిజన్ కార్మికులు పాల్గొన్నారు. 2018లో కెటిపిపిలో చీఫ్ ఇంజనీర్‌గా పదవీ భాద్యతలు చేపట్టారని దాదాపు 6 1/2 సంవత్సరాలు వారి సేవలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కేటీపీపీ ఇన్‌చార్జి చీఫ్ ఇంజనీర్‌గా మొదటి దశ లో సూపరింటెండెంట్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్న కోటేశ్వరరావు సీఈగా బాధ్యతలు స్వీకరించారు. ఇతను సంవత్సరం క్రితం పాల్వంచ నుంచి ఇక్కడికి సూపరింటెండెంట్ ఇంజనీర్‌గా వచ్చారు.

రోడ్డు ప్రమాదంలో నాడు భర్త నేడు భార్య మృతి

నవతెలంగాణ-మహదేవపూర్



మృతిచెందిన దంపతులు(ఫైల్ ఫొటో)

మహాదేవపూర్ మండలం బొమ్మాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ మండల ఉపాధ్యక్షురాలు బండం పుష్పలత హైదరాబాద్‌లో సోమవారం రోడ్డు ప్రమాదంలో మృతిచెందింది. గత సంవత్సరం అక్టోబర్‌లో తన కొడుకు వర పూజ కోసం విజయవాడ పోయి తిరిగి వస్తున్న క్రమంలో భూపాలపల్లి మండలం కమలాపూర్ క్రాస్ రోడ్ వద్ద కారు బోల్తా పడి పుష్పలత భర్త మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు బండం లక్ష్మారెడ్డి మృతిచెందాడు. సోమవారం అదే అమ్మాయిని పెళ్లి చేసుకోవడానికి నిర్ణయించి హైదరాబాదులో పెళ్లి సంబంధం తీసుకొని తిరిగి వస్తున్న క్రమంలో కారు బోల్తా పడి లక్ష్మారెడ్డి భార్య పుష్పలత మృతిచెందింది. కారులో కొడుకు మనో హర్‌రెడ్డి కూతురు మనవరాలు ఉన్నారు సంవత్సరం తిరగక ముందు రోడ్డు ప్రమాదంలో ఇద్దరు భార్యా భర్తలు చనిపోవడం పట్ల గ్రామంలో విషాదం నెలకొన్నాయి.

ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే..

- తపస్ జిల్లా అధ్యక్షుడు ఎం తిరుపతి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని తపస్ జిల్లా అధ్యక్షుడు ములుకల తిరుపతి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో తపస్ గురు వందనం. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయుల సంఘం జయశంకర్ భూపాలపల్లి మండలశాఖ అధ్యక్షులు చింతిరెడ్డి రమణా రెడ్డి ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయుల సన్మానం గురు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ డాక్టర్ సుతారి సతీష్ హాజరై మాట్లాడుతూ... విద్యార్థులు రేపటి భారతజాతి నిర్మాతలని తెలిపారు. ముఖ్యఅతిథి బీజేపీ రిటైర్డ్ ఎంప్లాయిస్‌ంపెన్షనేర్స్ కో కన్వీనర్ పులి సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ... ఉపాధ్యాయుల సమస్యలు అనేకం ఉన్నవని అన్నారు. ఉపాధ్యాయులందరూ ఉద్యమం చేయాల్సిన అవసరం ఉందన్నారు. తపస్ జిల్లా అధ్యక్షులు ములకల తిరుపతి మాట్లాడుతూ.. తపస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులలో జాతీయ భావాన్ని పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషించిన ఉపాధ్యాయులకు తపస్ ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి గురు వందనం సన్మానిస్తున్నామన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటరామిరెడ్డి భూపాలపల్లి మండల ప్రధాన కార్యదర్శి సముద్రాల గిరిధర్, జిల్లా ఉపాధ్యక్షులు కరుణాకర్, గొల్ల బుద్ధారం ఉన్నత పాఠశాల హెచ్‌ఎం రవీందర్ రెడ్డి, పెద్దాపూర్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శాంత, రమేష్ మలహర్రావు, తదితరులు పాల్గొన్నారు.

అధికార పార్టీ బలవంతపు వసూళ్లు : బీఆర్ఎస్

నవతెలంగాణ-మహాదేవపూర్



ప్రభుత్వ పథకాల ఆశ చూపి,కాంగ్రెస్ పార్టీ గ్రామాల్లోసభ్యత్వ నమోదు చేస్తూ,మహిళల నుండి బలవంతపు వసూళ్లకు పాల్పడుతోందని, ప్రభుత్వ పథకాలు ఇస్తామని చెప్పి మహిళల నుండి 100 రూపాయలు రుసుంగా తీసుకొని పార్టీ సభ్యత్వాలు సేకరించడం సిగ్గుచేటని బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి , కాళేశ్వరం గ్రామ శాఖ అధ్యక్షులు నగునూరి రమేష్ గౌడ్ అన్నారు. ఆదివారం కాలేశ్వరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. కాళేశ్వరం గ్రామంలో మహిళల నుండి బలవంతపు వసూలు చేసి, కాంగ్రెస్ నాయకులు మహిళలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. ప్రజలను తప్పుదారి పట్టించే విధంగా కాంగ్రెస్ నాయకులు ప్రవర్తిస్తుంటే మంత్రి శ్రీధర్ బాబు ప్రోద్భలంతోనే అనిపిస్తుందని అన్నారు. నాయకులు కట్టాల్సిన పార్టీ సభ్యత్వ రుసుంను మహిళల నుండి వసూలు చేస్తూ, ప్రజా సొమ్మును దోపిడీకి గురి చేస్తున్న కాంగ్రెస్ నాయకులు మంత్రి శ్రీధర్ బాబు సమాధానం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓగేష్ గౌడ్,మేకల సురేష్ తదితరులున్నారు.

నేడు సర్టిఫికెట్ వెరిఫికేషన్ : డీఈఓ రాజేందర్

- జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని డిఎస్సి 2024 ఎంపికైన అభ్యర్థులు సర్టిఫికెట్ వెరిఫికేషన్ మంగళవారం ఉదయం 10 గంటలకు భూపాలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హాజరు కావాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఎవరికైతే స్కూల్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ నుండి మెసేజ్, మెయిల్ వచ్చినవారు ప్రింట్ తీసుకొని అర్హత కలిగిన సర్టిఫికెట్లన్నీ ఒరిజినల్ తో గెజిటెడ్ అధికారి సంతకము తో రెండు జిరాక్స్ సెట్లు, ఒక ఫోటో తీసుకుని సర్టిఫికెట్ల పరిశీలన కొరకు హాజరుకావాలని తెలిపారు.



ఉద్యోగ విరమణ సహజం

ప్రాధానోపాధ్యాయుడు భాస్కర్ రావుకు ఘనంగా సత్కారం

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఉద్యోగ విరమణ సహజమని, సేవలు మాత్రం జీవితకాలం అందించవచ్చని తాజా మాజీ ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు అన్నారు.మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో గత కొన్నేళ్లుగా ప్రాదానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న మల్కా భాస్కర్ రావు సోమవారం ఉద్యోగ విరమణ పొందారు.ఈ సందర్భంగా మల్కా భాస్కర్ రావు దంపతులకు పలువురు నాయకులు, తోటి ఉపాధ్యాయులు,పూర్వ విద్యార్థులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఉద్యోగ విరణ ప్రతి ఉద్యోగికి సహజమని సేవలు మాత్రం జీవితాంతం అందించవచ్చన్నారు.ఉపాధ్యాయులుగా, ప్రాదానోపాధ్యాయులుగా విద్యార్థులకు అంధించిన సేవలు గొప్పవన్నారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ మల్కా ప్రకాష్ రావు,సింగిల్ విండో డైరెక్టర్ వొన్న తిరుపతి రావు,ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.



తాడిచెర్లలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛత హే సేవ పక్షోత్సవాలు ఈనెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు చేపట్టిన కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామంలో పంచాయతీ కార్యదర్శి చెలుకల రాజు యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ హైస్కూల్లో తడి,పొడి చెత్తపై అవగాహన నిర్వహించారు.అనంతరం విద్యార్థులు స్వచ్ఛతా హి సేవపై మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాదానోపాధ్యాయుడు మల్కా భాస్కర్ రావు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టీచర్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు ప్రక్రియ ప్రారంభం

నవతెలంగాణ-గణపురం

వరంగల్-నల్గొండ-ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ పదవీ కాల పరిమితి మార్చి-29లో ముగియనున్నది. ఈ నేపథ్యంలో ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు భూపాలపల్లి జిల్లా (ఉమ్మడి వరంగల్) లోని 108 - భూపాలపల్లి నియోజకవర్గంలోని మండలంలోని అర్హులైన వారు టీచర్ ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని తహసీల్ధార్ మధురకవి సత్యనారాయణ స్వామి సోమవారం ప్రకటనలో తెలిపారు.సెప్టెంబర్ 30 నుండి నవంబర్ 6 వరకు గడువున్నట్లు అర్హులైన టీచర్లు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు.

మొగుళ్ళపల్లి : ఉపాధ్యాయ ఓటర్ నమోదుకు అర్హులైన ఉపాధ్యాయులు ఓటు నమోదు చేసుకోవాలని తహశీల్దార్ సునీత తెలిపారు. వరంగల్, నల్గొండ, ఖమ్మం, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి మార్చి 29తో కాలపరిమితి ముగుస్తున్నందున ఈ నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మండలంలోని ఉపాధ్యాయులు తమ ఓటరు న మోదు ప్రక్రియను 06.11.2024 వరకు నమోదు చేసుకోవాలని తహసీల్ధార్ పేర్కొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
మంగళవారం | అక్టోబర్ 01, 2024 | www.navatelangana.com

కలెక్టరేట్‌లో లిఫ్ట్ పనిచేయక దివ్యాంగుల అవస్థలు





నవతెలంగాణ-బచ్చన్నపేట/జనగామ కలెక్టరేట్

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన ప్రజావాణిలో దరఖాస్తులు అందించేందుకు వచ్చిన దివ్యాంగులు లిఫ్ట్ పనిచేయక పోవడంతో తీవ్ర అవస్థలు పడ్డారు. అధునాతనమైన లిఫ్టులు పనిచేయక పోవడంతో ఇటు ఉద్యోగస్తులు, అటు వినతులు అందించడానికి వస్తున్న వికలాంగులు తీవ్రఇబ్బం దులకు గురవుతున్నారు. గత నాలుగు రోజుల నుండి లిఫ్టులు పనిచేయకపోవడంతో ఉద్యోగస్తుల తో పాటు, సోమవారం గ్రీవెన్స్ సెల్ కు వచ్చి తన అభ్యర్థనను నివేదించి అనంతరం రెండవ అంతస్తులు ఉన్న సంబంధిత కార్యాలయానికి చేరుకోవడానికి జనగామ మండల కేంద్రానికి చెందిన వీవర్స్ కాలనీ వ్యక్తులు తన ఆర్జిని అందించడానికి రెండవ ఫ్లోర్ వరకు మెట్ల ద్వారా వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇటువంటి తప్పిదాలు జరగకుండా ఆయనకు ఆర్జీ పెట్టుకునే విధంగా వస్తున్న దివ్యాంగులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

గంజాయి పట్టివేత : ఆరుగురిపై కేసు నమోదు

నవతెలంగాణ-శాయంపేట

ప్రభుత్వ నిషేధిత గంజాయిని ఆరుగురు వ్యక్తులు పంచుకుంటుండగా పక్కా సమాచారం మేరకు దాడులు నిర్వహించగా, 2.045 కిలోల గంజాయి లభ్యం కాగా స్వాధీనం చేసుకొని ఆరుగురుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రమోద్‌కుమార్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం మండలంలోని పత్తిపాక గ్రామ శివారులోని పెద్దగుట్ట వద్ద ఆరుగురు వ్యక్తులు 2.045 కిలోల గంజాయిని పంపకాలు చేసుకుంటుండగా, పక్క సమాచారం మేరకు ఎస్సై ప్రమోద్ కుమార్ సిబ్బందితో దాడులు నిర్వహించి గంజాయిని పట్టుకొని రెవెన్యూ సిబ్బంది సమక్షంలో స్వాధీనం చేసుకొని, క్లూస్‌టీంతో పరిశీలించి గంజాయిగా నిర్ధారిం చారు. దానిని స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. గంజాయిని పంపకాలు చేసుకుంటున్నా గోరికొత్తపల్లి మండలంకు చెందిన పల్లె బోయిన రాకేష్, వైనాల తిరుపతి, పరకాల కు చెందిన జన్ను సాయికృష్ణ, రౌతు అన్వేష్ కుమార్, అల్లే రాజేష్, శాయంపేట మండలం సూర్యనాయక్ తండకు చెందిన జర్పుల సురేష్ లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రమోద్ కుమార్ తెలిపారు.

ఐపీసీ చర్చ్ పనులు ప్రారంభం



నవతెలంగాణ-నయీంనగర్

వరంగల్ పశ్చి నియోజకవర్గంలోని 58వ డివిజన్‌లోని వడ్డేపల్లిలో ఐపీసీ నూనచర్చ్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి సోమవారం ప్రారం భించారు. వడ్డేపల్లి ఐపీసీ నూతన చర్చ్ నిర్మాణ పనులకు శంకుస్థాపనకు ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ భారతదేశం సర్వమత సమ్మేళనం, అన్ని మతాలను గౌరవించే గొప్ప సంప్రదాయం కలిగిన దేశం. సర్వమత సామరస్యం అనేది అంతర్గతంగా భారతీయ భావన, భారతీయ సంస్కతి, వైవిధ్యమైనదన్నారు. అనంతరం స్థానిక ఐపీసీ పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేసి ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ చైర్మన్ పెరుమాండ్ల రామకష్ణ, జిల్లానాయకులు డిఆర్ శ్రవణ్, స్థానిక డివిజన్ అధ్యక్షులు తాళ్లపల్లి సుధాకర్,పున్నం, ఎస్సీ సెల్ మహిళా అధ్యక్షులు మేరీ, తాళ్లపల్లి రవీందర్, పాస్టర్‌లు కోర్నేల్, హారోన్ తదితరులు పాల్గొన్నారు.

అత్యధిక జీపిఏ సాధించిన వారికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-ఆత్మకూరు

2023-24 సంవత్సరంలో టెన్త్‌ఫలితాల్లో ప్రతిభ కనబరిచి విద్యార్థులకు 1992-93 టెన్త్‌బ్యాచ్ పూర్వ విద్యార్థులు సోమవారం ఆర్థిక సహాయం చేశారు. మండలంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో 2023-24 సంవత్సరం పదోతరగతి బోర్డుఎగ్జామ్‌లో అత్యధిక జీపిఏ సాదించిన ఎండి.షాబాజ్, టి.మ నోజ్, బి.సాయితేజా, సిహెచ్.లాస్యా, బి.భవానిలకు రూ.2 వేల చొప్పున పూర్వ విద్యార్థులు ఎం.లక్ష్మీరాజు, ఎస్. శ్రీనివాస్, ఆర్.మనోహర్, ఏ.కృష్ణమూర్తిలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యురాలు పి.నిర్మలకుమారి, ఏ.వేమారెడ్డి, సిహెచ్.సమత, శ్రీదేవి, సోమయ్యా, రజిత, దేవి, వసంత, సుజాత, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైన విన్ను



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మండలంలోని చాగల్లు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి షఉటింగ్ బాల్ పోటీల్లో జూనియర్ బాలుర జట్టులో క్రీడలో ప్రతిభ కనబర్చిన జాఫర్ ఘడ్ మండలం ఉప్పుగల్లు గ్రామం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న మేకల విన్ను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు సోమవారం పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ జింక దిలీప్ కుమార్ తెలిపారు. ఈనెల 3నుంచి 5వరకు సంగారెడ్డి జిల్లా నారాయణ ఖేడ్ పట్టణంలో జరుగుతాయని అన్నారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫార్హత్ కౌసర్, ఉపాధ్యాయులు వెంకటపతి, వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర రెడ్డి, రాజేందర్, కిరణ్, సరిత, రాధాలక్ష్మి, ఫిజికల్ డైరెక్టర్ దిలీప్ కుమార్ క్రీడాకారున్ని అభినందించారు. రాష్ట్ర స్థాయిలో కూడా ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు



నవతెలంగాణ-సుబేదారి

రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రియింబర్స్ మెంట్, స్కాలర్ షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని, రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియమించాలని నియమించాలని డిమాండ్ చేస్తూ టిఎస్ఎఫ్, డిఎంఎస్ఏ, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వేలాది మంది విద్యార్థులత, భారీ ర్యాలీ నిర్వహించి హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ముట్టడించారు. అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టిఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కన్నంసునిల్ మాట్లాడుతూ గత మూడేళ్లుగా 6,500 కోట్ల ఫీజు రియింబర్స్ మెంట్, గత ఆరేళ్లుగా సుమారు 8 వేల కోట్ల ఫీజు రియింబర్స్ మెంట్ బకాయిలు పెండింగ్ లో ఉన్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని,గత ప్రభుత్వం,ప్రస్తుత ప్రభుత్వం కూడా విద్యా రంగాన్ని పట్టించుకోకుండా నిర్వీర్యం చేస్తుందన్నారు. రుణ మాఫీ బకాయిలు చెల్లించిన ప్రభుత్వం విద్యార్థుల బకాయిలు ఎందుకు విడుదల చేయడం లేదన్నారు. పది నెలలుగా విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటన్నారు. హైడ్రా కోసం వందల కోట్లు కేటాయించే ప్రభుత్వం విద్యార్థుల కోసం ఎందుకు కేటాయించడం లేదని నిలదీశారు.

డిఎమ్ఎస్ఎ రాష్ట్ర అధ్యక్షులు దూడపాక నరేష్ మాట్లాడుతూ ఫీజు రియింబర్స్ మెంట్ రాకపోవడం వల్ల యాజమాన్యం విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేయాల్సి వస్తుందని,దాని వల్ల పేద విద్యార్థుల చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఫీజు బకాయిలు విడుదల చేసి, విద్యాశాఖ మంత్రిని నియమించకుంటే విద్యార్థి సంఘాల నాయకులం భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వంశీకష్ణ ,మంకాళి మల్లేష్ ఠాగూర్, కలాం, మల్లేష్, జీవన్, దామోదర్ విద్యార్థులు పాల్గొన్నారు.

సంఘ సభ్యులు ఆదర్శంగా ఉండాలి

నవతెలంగాణ-ధర్మసాగర్

పీఆర్టీయూ సభ్యులు ఉన్నత ప్రమాణాలు కలిగి ఉండాలని పీఆర్టీయూ టీఎస్ జిల్లా శాఖ అధ్యక్ష, కార్యదర్శులు తిరుపతి రెడ్డి, ఫలిత శ్రీహరి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో పీఆర్టీయూ టీఎస్ హనుమకొండ జిల్లా శాఖ కార్యవర్గ విస్తరణలో భాగంగా ధర్మసాగర్ మండలం నుండి ప్రమాణ స్వీకారం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పి ఆర్ టి యు సభ్యులందరూ వేరే సంఘాలకు మాతృకగా ఉండేందుకు కషి చేయాలన్నారు. సంఘ సభ్యులు అందరూ ఐక్యంగా సమస్యలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భం గా పిఆర్టియు నూతన కార్యవర్గానికి వారి అభివందనాలు తెలిపారు. అసోసియేట్ అధ్యక్షులు బి సమ్మిరెడ్డి, ఎస్వీఆర్ఎస్ శర్మ ఉపాధ్యక్షులు ఎ అంజయ్య, ఎస్.కుమారస్వామి, డి శ్రీకాంత్ రెడ్డి,చేక్రాటరీలు ఆర్ శ్యామ్ సుందర్,ఎ చంద్రకళ, సిహెచ్.కమల, సిహెచ్.సునీత, ఇ.సువర్ణ, ధర్మసాగర్ మండల ఉపాధ్యాయులకు జిల్లాశాఖలో తగిన ప్రాధాన్యత ఇచ్చిన హనుమకొండ జిల్లా శాఖ అధ్యక్షులు మందల తిరుపతి రెడ్డి ప్రధాన కార్యదర్శి ఫలిత శ్రీహరి మండల శాఖ అధ్యక్షులు అనిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కార్యదర్శి అజ్మీర జాన్ సింగ్ ధర్మసాగర్ మండల శాఖ పక్షాన ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.

గీత కార్మికుల అభివృద్ధికి కృషి

నవతెలంగాణ-హసన్‌పర్తి

గీత కార్మికుల అభివృద్ధికికృషి చేస్తానని హసన్‌పర్తి గ్రామగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు వల్లాల రాజేందర్ అన్నారు. సోమవారం హసన్ పర్తి గ్రామ గీత పారిశ్రామిక సహకార సంఘ సమావేశం లో నూతన కమిటీని ఎన్నుకున్నారు.అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా వల్లాల రజేందర్, గంగాదర్ ఉపాధ్యక్షులుగా వల్లాల అశోక్, కోశాధికారిగ బొనగాని రఘుపతి, డైరక్టర్లుగాఎం కుమారస్వామి, ఎంశ్రీనివాస్, వి రంజిత్ కుమార్, విశ్రీనివాస్, బి.సుమన్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు వారు ప్రకటించారు.

మృతుని కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-లింగాలఘణపురం



మండలంలోని చీటురులో బీఆర్ఎస్ నాయకులు ఎర్ర కుమార్ తండ్రి ఇటీవ ల మరణించారు. సోమవారం దశ దినకర్మలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పాల్గొని కుటుంబ సభ్యులను, పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా దిశ కమిటీ సభ్యులు భాగ్యలక్ష్మి మండల యూత్ అధ్యక్షుడు గట్టగల్ల శ్రీవారి, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రతి నిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

సీఎస్ హెచ్‌ఎం ప్రభాకర్‌రెడ్డికి సన్మానం



నవతెలంగాణ-వేలేరు

ఎంపిపిఎస్ మల్లికుదుర్ల ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం దొండపాటి ప్రభాకర్ రెడ్డి ఉద్యోగవిరమణ కార్యక్రమానికి జెడ్పిహెచెస్ మల్లికుదుర్ల ఎఫ్ఏసి హెచ్ ఎం సీనువిద్యానంద్ అధ్యక్షత వహించగా సోమవారం ఘనంగా నిర్వహించారు. పలువరు పుష్పగుచ్చాలు శాలువాలతో దొండపాటి ప్రభాకర్ రెడ్డి, శోభారాణి దంపతులను సన్మానించారు.

ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కోమి, ఎంఈవో మొగిలిచర్ల చంద్రమౌళి, హెచ్ఎంలు జి.రాజన్న, శ్రీదేవి, ఉపాధ్యా య సంఘాల నాయకులు నాయకులు సరోత్తం రెడ్డి, మందల తిరుప తిరెడ్డి, పలిత శ్రీహరి, రోడ్ల భాను ప్రసాద్ రెడ్డి, పతంగి సమ్మయ్య, గంటే సదయ్య మాజీ ఎంపిపి సమ్మిరెడ్డి, మాజీ సర్పంచ్ గోదెలా రాజిరెడ్డి, సీఆర్పీలు మొగిలిచర్ల శ్రీనివాస్, వెంకటేష్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ బావిలో కొండచిలువ

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామానికి చెందిన రైతు గడ్డం సంజీవ్ పత్తి పంటకు పురుగుల మందును పిచికారి చేయడానికి సోమవారం వ్యవసాయ బావి వద్దకు వెళ్లాడు. బావిలో కొండచిలువ కనిపించడంతో ఈ విషయాన్ని ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ సభ్యుడు మారపల్లి సునీల్ కు సమాచారం అందించడంతో, సునీల్ ఫారెస్ట్ అధికారులకు సమాచారం చేరవేశారు. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రతన్ లాల్ తో పాటు, జూపార్క్ సిబ్బంది అక్కడికి చేరుకొని బావిలో ఉన్న కొండచిలువను సురక్షితంగా వెలికి తీశారు. అనంతరం సురక్షితమైన అడవి ప్రదేశంలో వదిలి వేయడానికి తీసుకెళ్లారు. అడవి జంతువులు ఏవి కనిపించినా చంపవద్దని, తమకు సమాచారం అందిస్తే పట్టుకొని అడవిలో వదిలి వేస్తామని అటవీ అధికారులు భరోసా ఇచ్చారు.